**కడప క్రైం, అక్టోబరు 12, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ బీమా పేరుతో ప్రజలను మోసం చేస్తున్న దేశ వ్యాప్త ముఠాకు చెందిన అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడు పి.వెంకటేష్‌ను కడప వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. గడిచిన 2 నెలల కాలంలో జిల్లాలో ఒక పథకం ప్రకారం కోవిడ్-19 సందర్భంగా మరణించిన వ్యక్తుల ఆధారాలు సేకరించి వారి బంధువులకు ఓటీపీలు పంపి అమాయకుల బ్యాంకు ఖాతాల నుంచి లక్షల రూపాయలు కాజేసిన ముఠా వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. స్థానిక పోలీసు కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఖాజీపేట మండలం మిడుతూరుకు చెందిన వెంకటేష్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి కోవిడ్-19తో మృతి చెందిన వారి వివరాలు సేకరించి వారి బంధువులకు ఫోన్ చేసి తాము కలెక్టర్ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నామని వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా మృతి చెందిన వారికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపి వారిని మభ్యపెట్టి వారి బ్యాంకు ఖాతాల నుంచి లక్షలు కాజేశారన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కడప నగరానికి చెందిన రమణారెడ్డి, నిర్మల, సునీత, ఖాజీపేటకు చెందిన నాగవేణి, పెండ్లిమర్రికి చెందిన విగ్నేశ్వరి, కృష్ణచైతన్య, ప్రొద్దుటూరుకు చెందిన జింక హరిత, బద్వేలుకు చెందిన ఆదిలక్ష్మిలు ఈ ముఠా చేతిలో సుమారు రూ.9లక్షల పైచిలుకు మోసపోయారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై కడప వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సీఐ నాగరాజును ఆదేశించడంతో బాధితుల ఫిర్యాదు మేరకు ఈనెల 6వ తేదీ కేసు నమోదు చేసి విచారణలో భాగంగా ఏఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో కడప డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ నాగరాజు, కడప సైబర్ క్రైం టీంల సహాయంతో ఈ కేసును చేధించి ఈ మోసానికి పాల్పడిన ముద్దాయి కడప-తాడిపత్రి రహదారి ఇర్కాన్ సర్కిల్‌లో అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎపోలీసుల విచారణలో అనేక విస్తుపోయే విషయాలు వెల్లడైనట్లు ఎస్పీ తెలిపారు. ముద్దాయి మరికొందరితో కలిసి ఢిల్లీలో ఓ కాల్ సెంటర్ నడుపుతూ సదరు ముఠాలో ప్రధాన వ్యక్తులకు తన సమాచారం మేరకు వివరాలు సేకరించి మోసగించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును చేదించిన సిబ్బందికి అభినందించి రివార్డులు అందజేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఏఎస్పీ, డీఎస్పీ, సిబ్బంది పాల్గొన్నారు.

వార్త

ప్రకృతి వాక్కులనివ్వదు,
బాధ్యతలను గుర్తు చేస్తుంది.

-స్మిత్

# సమగ్ర చట్టమే పరిష్కారం!

సర్వమానవులు నిత్యం జీవన పోరాటంలో ఏదోరకమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. ఎండకు ఎండని, వానకు తడవని మానవుడు ఎలా ఉండడో కోరికలు లేని మనిషి లేరనే చెప్పొచ్చు. కోరికలు పెరిగే కొద్దీ మనశ్శాంతి కరవు కాకతప్పదు. వారి వారి స్థాయిలకు, అవసరాలను బట్టి ఈ కోరికలు పెరుగుతుంటాయి. రకరకాల సమస్యలతో, కోరికలతో వ్యథలతో మనశ్శాంతి కరవైన పరిస్థితుల్లో ఆధ్యాత్మికం, భక్తి, స్వామిజీల ఉపన్యాసాలు, ప్రవచనాలతో తమతమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, కొంతైనా ప్రశాంతత లభిస్తుందనే ఆశతో స్వామిజీలను, బాబాలను ఆశ్రయిస్తుంటారు. ఎంతోమంది స్వామిజీలు, బాబాలు, గురువులు, తమ ప్రవచనాలతో భక్తిమార్గాల్లో నడిపేందుకు తమవంతు కృషి చేస్తూనే ఉన్నారు. కానీ ఇలాంటి తులసీవనంలో గంజాయి మొక్కలు కూడా మొలకెత్తడం దురదృష్టకరం. తమ సమస్యల పరిష్కారం కోసం తపనపడేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది. అయితే కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి ప్రజలను మోసం చేయడమేకాక, చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. అందరు స్వామిజీలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణశుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీలు కూడా ఉన్నారు. కానీ నకిలీ స్వాములు, బాబాలు రానురాను పెరిగిపోతున్నారు. ఇది కూడా ఒక వ్యాపారంగా మారిపోయింది. పెట్టుబడి లేకుండా కుబేరులుగా మారడానికి దీనిని దగ్గరదారిగా ఎంచుకుంటున్నారు. దీనికి కావాల్సిందల్లా ప్రజల నమ్మకం, విశ్వాసం, బలహీనతలే. అవే పెట్టుబడులు. ప్రజల బలహీనతలను, నాడీని పట్టు కొని విశ్వాసం కలిగించగలిగితే చాలు కనక వర్షం కురిసి నట్లే. దీనికి కనీస అర్హతలు అంటూ ఏమీ ఉండవు. ఇలాంటి వారిలో కొందరు చేసే వికృత చేష్టలు అమాయకుల ప్రాణాలమీదకు తెస్తున్నాయి. క్షుద్ర పూజలు, నరబలులు కూడా చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కేరళలో ఒక కుటుంబం మంచి జరగడం కోసం ఇద్దరు మహిళలను నరబలి ఇచ్చిన దారుణమైన సంఘటన వెలుగుచూసింది. యాభైఏళ్లకుపైబడిన ఇద్దరు మహిళలను ఒక కుటుంబం శ్రేయస్సు కోసం నరబలి ఇచ్చినట్లు నిందితులు అంగీకరించినట్లు కూడా పోలీసులు చెప్తున్నారు. కోచిలోని పొన్నురున్నీ సమీపంలోని పంచవాడి కాలనీకి చెందిన యాభై రెండేళ్ల మహిళను త్రిశూర్ జిల్లాకు చెందిన వడెక్కన్ చెర్రీ ప్రాంతానికి చెందిన మరో యాభైఏళ్ల మహిళను చేతబడి ప్రక్రియలో భాగంగా వారి శరీరాలను ముక్కలు ముక్కలుగా చేసి సమాధి చేసినట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడింది. ఈ నేరానికి సంబంధించి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేతబడి, క్షుద్రవిద్యలు ప్రస్తుత ప్రగతిశీల సమాజానికి శత్రువులే కాకుండా సవాల్‌గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆధునిక మానవుడు ఎంతటి విజ్ఞానాన్ని ఆర్జించినా ఎన్నెన్ని నూతన శిఖరాలను అధిరోహించినా అతనిలో ఇంకా ఆనాటి ఆదిమానవుడి ఆనవాళ్లు, మూఢనమ్మకాలు పోలేదన్న వాస్తవాన్ని ఇలాంటి సంఘటనలు గుర్తుచేస్తూనే ఉన్నాయి. ఆ మధ్య ఉత్తరప్రదేశ్‌లో తమకు సంతానం కలగడం కోసం ఏడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడి ఆ తర్వాత ఆమెను హత్య చేసి అవయవాలను దంపతులు భోంచేసిన అమానీయ సంఘటన చోటు చేసుకున్నది. శరీరంలోని ఒక్కొక్క అవయవాన్ని కత్తితో కోసి బయటకు తీసి అవి తింటే తమకు సంతానం కలుగుతుందన్న మూఢనమ్మకాలతో ఈ దారుణానికి ఒడిగట్టారు. ఇప్పటికే దేశంలో పలు ప్రాంతాల్లో తమకు గిట్టనివాళ్లకు చెడు జరగాలని దారుణ ఆలోచనలతో కొందరు నరబలులతోపాటు బాణామతి, చేతబడి, చిల్లంగి వంటి అనేక పేర్లతో క్షుద్రపూజలు సాగిస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో వారు చేసినా, చేయకపోయినా వాటి వల్లనే తమ కుటుంబీకులు ప్రాణాలు కోల్పోయారనే అనుమానంతో బాధితులు మూకుమ్మడిగా దాడులకు దిగి సజీవ దహనాలు చేస్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. అనుమానమే పెనుభూతమైన దశలో బాధిత కుటుంబాలే కాక చుట్టుపక్కల వ్యక్తులు ఉన్మాదులై మంత్రగాళ్లనే నెపంతో సాటి మానవుల ప్రాణాలు తీస్తున్న సంఘటనలపై కేంద్రప్రభుత్వం గతంలో దృష్టి సారించినా ఆ కోణంలో సమగ్రమైన చట్టం తీసుకువచ్చి నిరోధించేందుకు అడుగులు పడలేదని చెప్పొచ్చు. ఒడిశా, జార్ఖండ్, బీహార్, హర్యానా, మహారాష్ట్ర తదితర పది, పదిహేను రాష్ట్రాల్లో క్షుద్రవిద్యల జాఢ్యం దశాబ్దాల తరబడి పీడిస్తూనే ఉంది. వేలాదిమంది హత్యలకు గురవుతున్నారు. అలాగే భూతవైద్యులు, నకిలీబాబాల మాటలు నమ్మి చేయరాని ఘోరాలకు కూడా కొందరు వెనుకాడడం లేదు. మహారాష్ట్రలోని విదర్భప్రాంతంలో పుత్రసంతానం కోసం పదకొండుమంది చిన్నారులను బలి ఇవ్వాలన్న ఒక నకిలీబాబా సలహా మేరకు ఒకజంట అత్యంత కిరాతకంగా మారింది. ఆ క్రమంలో వాళ్లు అభంశుభం తెలియని ఐదుగురి పిల్లలను పొట్టన పెట్టుకోవడంతో అప్పట్లో కలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరుజిల్లా మదనపల్లిలో విద్యాధికులైన దంపతులు తమ ఇద్దరి కుమార్తెలను హత్యచేశారు. పూజలు, క్షుద్రవిద్యలతో తమ కాపురాలను చక్కబెడతారనే మూఢనమ్మకంతో ఎందరో మహిళలు అన్నివిధాలా నష్టపోతున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కేంద్రం సమగ్రమైన చట్టం తెచ్చి అమలు చేసినప్పుడే ఇలాంటి ఘోరాలు, నేరాలు అదుపు చేసే అవకాశాలు ఉంటాయి.



పొరపాటును సమర్థించుకోవడానికంటే, దానిని సరిదిద్దుకోవడానికే తక్కువ సమయం పడుతుంది.

లాంగ్‌ఫెలో



పదిమందికి మన గురించి మనమే చెప్పుకోవలసిన స్థితిలో ఉన్నామంటే మనం సాధించింది ఏమీ లేదన్నమాట.

గ్రెగరీలెక్

# ప్రజావాక్కు

## పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్రంలో రోజురోజుకు అరాచక శక్తులు పేట్రేగిపోతున్నాయి. శాంతి భద్రతలను కాపాడటం పోలీసులకు చాలా క్లిష్టంగా మారింది. రాజకీయాల్లోనేరగాళ్ల ప్రభావంపెరిగిపోవడం, వారికి నేతల అండదండలుపుష్కలంగా ఉండటంతోపోలీసులు కూడా కొంత ఒత్తిడి, పక్షపాత ధోరణితో విధులు నిర్వహించవలసిన దుస్థితి దాపురించింది. ఈ క్రమంలో ఈ సంఘవ్యతిరేక శక్తుల మధ్య వాటాల్లో తేడాలువచ్చి ఘర్షణలు, హత్యల వరకు వెళ్లిన వార్తలు వింటున్నాం. పోలీసులు ఏదోఒక వర్గంవైపు కొమ్ము కాయడం, ఆపై వారిపైనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్న వార్తలు చూస్తున్నాం. ప్రజల్లో కూడా పోలీసు వ్యవస్థపై నమ్మకంపోయింది. పోలీసులు ఇప్పటికైనా నిష్పక్షపాతంగా, నిజాయితీగా విధులు నిర్వహిస్తే వారికి, సమాజానికి కూడా మేలు జరుగుతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పేదల బియ్యం దళారులపాలు

ప్రజాపంపిణీవ్యవస్థ ద్వారా ఇంటింటికి రేషన్‌పంపిణీ చేస్తున్నా అక్రమదందాకు అడ్డుకట్ట పడడం లేదు. రాష్ట్రప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా కిలోబియ్యం రూ.1కి రాయితీపై అందిస్తుంటే కొంతమంది లబ్ధిదారులు వీటిని తీసుకున్న వెంటనే కిలో రూ.10 నుంచి రూ.12కు విక్రయిస్తున్నారు. దీంతో ప్రతినెలా రూ. కోట్లువిలువ చేసే పేదల బియ్యం పక్కదారి పడుతుంది. పౌరసరఫరాల సంస్థ డిటిల పర్యవేక్షణ కొరవడడంతో ఈ బియ్యం బేరాలన్నీ వీధుల్లోనే సాగుతున్నాయి. ఇలా కొనుగోలు చేసిన బియ్యాన్ని దళారులు, మిల్లులకు తరలిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని అమ్మినా, దళారులు కొనుగోలు చేసినా, అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేయాలి. అటువంటి వారి బియ్యం కార్డులను రద్దుచేయాలి. బియ్యం అక్రమ నిల్వలపై దాడులు చేసి రేషన్ అక్రమాలకు కళ్లెం వేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## డొక్కు బస్సులు

రాష్ట్రంలో బస్సు ప్రయాణం అంటేనే ప్రజలు హడలెత్తుతున్నారు. కాలం చెల్లిన బస్సులు, అధ్వానపు రోడ్లతో గమ్యం చేరతామో లేదో తెలియని పరిస్థితి. గమ్యం చేరే వరకు అసలు ప్రాణాలుంటాయా అన్న భయంతో ప్రయాణాలు సాగించవలసిన దుస్థితి నెలకొంది. ఎప్పుడు దుర్వార్త వినవలసి వస్తుందో అన్న భయంతో ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారనడంలో అతిశయోక్తిలేదు. ఇంతటి అసమర్థ పాలన గతంలో ఎన్నడూ చూడలేదు..

-జి. భారతీదేవి, ఏలూరుజిల్లా

## నగరాల పేర్లని మార్చండి

నిజాం పాలనకి పూర్వంనుండే తెలంగాణలోని ప్రతి నగరానికి, గ్రామానికి ఒక చారిత్రక నేపథ్యం ఉంది. మనదేశానికి స్వాతంత్ర్యంలభించిన అనంతరం దేశంలోని రాజధానుల పేర్లతోపాటు చారిత్రాత్మక ప్రాంతాల పేర్లని కూడా మార్చాలన్న డిమాండ్ వచ్చింది. టిఆర్ఎస్ పేరును ఇటీవల బిఆర్ఎస్‌గా మార్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలోని జిల్లాల, నగరాలపేర్లను మాత్రం మార్చలేకపోతున్నాడు. చరిత్ర, సాంస్కృతిక ఉద్యమంతోనే తెలంగాణ సాకారం అయిందన్న విషయాన్ని నేడు ముఖ్యమంత్రి మర్చిపోవడం శోచనీయం. ఇటీవల తెలంగాణ విమోచన దినోత్సవాన్ని, స్వాతంత్ర్య వజ్రోత్సవాల్ని అధికారికంగా నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వంనిజాం పాలన నాటి నగరాల పేర్లని కూడా మార్చడంపై ఆలోచిస్తే బాగుంటుంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## అణుముప్పు తప్పదేమో?

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఉప్పుమీద నిప్పులా రగులుతూనే ఉంది. పంతాలకు పట్టింపులకుపోయి మనవత్వాన్ని మరచినట్టున్నారు. ఆయాప్రాంతాల ప్రజలు ఆదుప్రభావానికి గురవుతూనే ఉన్నారు. అమెరికా ఆధిపత్యధోరణితో తనదికాని ప్రాంతాలలో వేలు పెడుతూ తన వ్యాపారాభివృద్ధి దుగ్ధతో ఉక్రెయిన్‌కు మారణాయుధాలను సరఫరా చేస్తూ ఆ పిల్ల దేశాన్ని పిడుగులా తయారు చేస్తూ యుద్ధానికి ఆజ్యం పోస్తూ నంగనాచి మాటలతో ప్రపంచాన్నే తప్పుదోవ పట్టించడానికి చూస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకొని తన ఉనికిని కాపాడుకోవడానికి వ్యూహాత్మక అణు యుద్ధం చేయడానికి సిద్ధమవుతున్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించాడు. దీనిమూలంగా అణు యుద్ధం తప్పదేమోననిపిస్తుంది. మేలుకొని రాజీపడకపోతే రానున్నకాలంలో ఆహారోత్పత్తి పూర్తిగా పడిపోవచ్చు.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

## అగ్ర రాజ్యంగా ఎదగాలి

అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అభివృద్ధి చెంది అమెరికా లాంటిఅభివృద్ధి చెందిన అగ్రరాజ్యంగా ఎదగాలి. భారతదేశం అవినీతి, ఆధిపత్యం, అక్రమాలను విడనాడి, ప్రజాప్రతినిధులు స్వార్థ ప్రయోజనాలను మానుకుంటే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో సమస్యలను అధిగమించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. అప్పుడే దేశం అభివృద్ధి చెంది అగ్రరాజ్యంగా ఎదుగుతుంది..

-డి.చాంద్‌బాషా, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పతనం అంచున స్థానిక సంస్థలు

**ఇటీవల ఎపిలో అన్ని గ్రామపంచాయతీలకు చెందిన 14,15 ఆర్థిక సంఘ నిధులను సర్పంచ్ ప్రమేయం లేకుండానే వారి ఖాతాల నుంచి ప్రభుత్వం తన ఖాతాకు మళ్లించుకున్న తీరు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. తెలంగాణలో అధికారులది స్థానిక సంస్థలకు సమాంతర పాలన ఉంటే, ఎపిలో గతంలో జన్మభూమి కమిటీలు, నేడు సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, వలంటీర్ వ్యవస్థలు సమాంతర పాలనను కొనసాగిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం దశ నుంచి నిర్జీవంగా మారుస్తున్నాయి. వికేంద్రీకరణ ద్వారానే నిజమైన అభివృద్ధి అని మాట్లాడుతున్న ప్రభుత్వాలు అందకు భిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటు.**

**డా.ముచ్చుకోట సురేష్‌బాబు**

గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం రూపుదిద్దుకోవాలన్నా, ప్రజాస్వామ్యం విజయవంతం కావాలన్నా 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలు స్వయంపాలన దిశగా ముందుకుసాగాలి. ఆంధ్రప్రదేశ్‌లో 1983లో పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణక్రమం, రెవెన్యూ పాలనలో కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టారు. 1959లో తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి, జిల్లా పరిషత్‌ల చట్టాన్ని తొలగించి ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రణాళిక అభివృద్ధి సమీక్ష మండళ్ల చట్టం 1986ను ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడంచెల పంచాయతీరాజ్ నిర్మాణక్రమంలోని బ్లాకు పంచాయతీల స్థానంలో మండల ప్రజాపరిషత్‌లు, జిల్లాపరిషత్‌ల స్థానంలో జిల్లా ప్రజాపరిషత్‌లు ఏర్పాటు చేశారు. రుసుములు, జరిమానాల ద్వారా లభించే వనరులు, స్టాంప్ డ్యూటీపై సర్‌ఛార్జీలో వాటా, భూములపై గ్రామపంచాయతీ విధించే సెస్సుపై లెవీ వసూళ్లు, కొన్ని ప్రత్యేక పథకాల అమలుకు బ్లాక్ బడ్జెట్ నుంచి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే కొన్ని సహాయక నిధులు మండలపరిషత్‌కు ఆదాయం. గత మూడు సంవత్సరాలుగా నిధులు లేక, వచ్చిన నిధులు పక్కదారి పట్టినా అడిగే నాథుడే కరువయ్యాడు. అభివృద్ధి ప్రణాళికల తయారీ, గ్రామ పంచాయతీల పర్యవేక్షణ ఎక్కడా కనిపించడం లేదు. దేశంలో మూడంచెల ప్రభుత్వ వ్యవస్థలో కిందిస్థాయిలో కీలకంగా పాలన సాగించే పంచాయతీరాజ్ స్థానిక సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. స్థానిక పాలనను వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఆర్థిక స్థితిపై, లావాదేవీలపై లేనిపెత్తనం చెలాయిస్తున్నాయి. ఈ చర్యల కారణంగా స్థానిక సంస్థలు, ఆర్థిక, పాలన స్వేచ్ఛను కోల్పోతున్నాయి. వ్యవసాయరంగం అభివృద్ధి, గ్రామీణ అడవుల పెంపకం, ప్రాథమిక విద్య, ఆరోగ్య, పారిశుద్ధ్యం, సమాచారం మొదలైన విషయాలు సంబంధించి ప్రత్యేక పాలన బాధ్యత పూర్తిగా విస్మరించారు. 1992లో 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా కేంద్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకుంది. వాటిలో ప్రతి ఐదేళ్లకు స్థానిక సంస్థలకు ఎన్నికలు తప్పనిసరిగా నిర్వహించాలని, రాష్ట్రస్థాయి ఎన్నికల సంఘం ఏర్పాటు చేయాలని, విద్యవైద్యం, సాగునీరు, తాగునీరు, రోడ్లు లాంటి 29 అంశాల్లో గ్రామస్థాయిలో పంచాయతీలకు, మండలస్థాయిలోమండల పరిషత్‌లకు, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్‌లకు, మున్సిపల్, నగర పాలక సంస్థలకు బాధ్యతలువచ్చాయి. కానీ ఆ సవరణలు తాలూకు ఫలితాలు ఆచరణలో నేటికీ అమలు కావడం లేదు. రాష్ట్రాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. 1994లో ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టం ద్వారా 2014లో రాష్ట్రవిభజన వరకు పంచాయతీరాజ్ పాలన కొనసాగింది. ఎంపిటీసీలు, జడ్పీ టీసీలు కొంత కాలంగా అధికారాలు, నిధులులేక ఉత్సవ విగ్రహాలుగా మిగిలారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో నూతన పంచాయతీరాజ్ చట్టం 2018 ఏర్పాటు అత్యంత నాటకీయంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 2020లోఆర్డినెన్స్ ద్వారా తమకు అనుకూలంగా ప్రభుత్వం చట్టసవరణ చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలను వారి కనుసన్నల్లో, చెప్పుచేతల్లో ఉంచుకునేందుకు అతిగా చేస్తున్న ప్రయత్నాలుగా ఈ చట్టసవరణలు కనిపిస్తున్నాయి. స్థానికసంస్థల ఆర్థికస్థితిపై, లావాదేవీలపైప్రభుత్వం తనకులేని పెత్తనంచేస్తోంది. ఈ చర్యల కారణంగా స్థానికసంస్థలు ఆర్థిక స్వేచ్ఛతోపాటు, పాలనా సౌలభ్యాన్ని కోల్పోతున్నాయి. ప్రజాస్వామ్యంలో పరిపాలనా వికేంద్రీకరణకు నమూనాలుగా, ప్రజలకు చేరువగా ఉండే, ప్రజాప్రతినిధుల వ్యవస్థకు జీవంపోసే స్థానిక సంస్థలను రాజ్యాంగంలో చెప్పినట్లుగా స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాలి. కేంద్రప్రభుత్వం ద్వారా రాష్ట్రప్రభుత్వాలు పొందుతున్న అన్ని ప్రాధాన్యతలు, నిధులవాటాలాగే, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తన బడ్జెట్‌లో స్థానికసంస్థలకు వాటానిధులు కేటాయించాలన్న స్థానిక సంస్థల డిమాండ్ దశాబ్దాలు గడిచినా నెరవేరడం లేదు. ప్రస్తుతం స్థానిక సంస్థలు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేల పెత్తనంలో నలిగిపోతున్నాయి. దీన్ని ప్రభుత్వం, అధికారులు



నిరంతరం ప్రోత్సహిస్తు న్నారు. 73,74 రాజ్యాంగ సవరణలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తప్పనిసరిగా అమలు జరగాలన్న విధి విధానాలు రావాలి. ఇందుకోసం అవసరమైతే మరో రాజ్యాంగ సవరణ జరగాల్సిన అవసరంఉంది. తద్వారా జాతీయ పంచాయతీరాజ్ చట్టం ఏర్పాటు జరిగి దేశవ్యాప్తంగా ఒకే పంచాయతీరాజ్ చట్టం అమలుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. అప్పుడే రాష్ట్రాల స్వార్థపూరిత నిర్ణయాల ద్వారా స్థానిక సంస్థల సాధికారతకు జరుగుతున్న నష్టం పూడుతుంది. అప్పుడే గ్రామాల పురోభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. రాజ్యాంగ సవరణలు అమలుకు నోచుకోకపోయినా కేంద్రప్రభుత్వం చర్యలకు పూనుకోకపోవడం దురదృష్టకరం. స్థానికసంస్థలకు కనీసం ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించడానికి, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టపడడం లేదు. గత్యంతరం లేక న్యాయస్థానాల్లో కేసులువేసి ఎన్నికలు జరుపుకోవాల్సినదుస్థితి కొనసాగుతోంది. రాష్ట్రప్రభుత్వాల దయాదాక్షిణ్యాలతో మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. కేంద్రప్రభుత్వం విడుదల చేస్తున్న ఆర్థిక సంఘ నిధులను నిలువునా దోపిడీ చేస్తూ పక్కదారి పట్టించినా అడిగే నాధుడే లేదు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ఆయా ప్రజాప్రతినిధులు పూర్తిగా కలెక్టర్ ఆధీనంలోకి వెళ్లారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కలెక్టర్ తన కిందిఉద్యోగులుగా పరిగణించే పరిస్థితి నెలకొంది. వారిని సస్పెండ్ ,రిమూవ్ చేసే అధికారాన్ని ఈ చట్టం కలెక్టర్లకు కట్టబెట్టింది. అంతేకాకుండా నిరంతర రాజకీయాలతో, సతమతమయ్యే గ్రామాల్లో నేరుగా ప్రజల ద్వారా ఎన్నికైన సర్పంచ్ అధికారాలకు కత్తెరవేస్తూ, ఉపసర్పంచ్‌కు చెక్ పవర్‌లో జాయింట్ సంతకం కల్పించి, రాజకీయవివాదాలను సృష్టించి ప్రభుత్వం వినోదం చూస్తోంది. పారదర్శకత పేరుతో ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నం ప్రజామోదంతో నేరుగా గెలిచిన సర్పంచ్ వ్యవస్థను అనుమానిస్తూ, అవమానిస్తూ, కించపరుస్తున్న తీరు అత్యంత దుర్మార్గకరం. సకాలంలో పనులు నిర్వహించాలని అధికారుల ఒత్తిడి, గ్రామంలో మొక్క చనిపోయినా సర్పంచ్‌దే బాధ్యత అని ప్రభుత్వం ఇలా ప్రజాప్రతినిధులపై వేధింపులు కొనసాగిస్తోంది. దీనికి రాజకీయం తోడై అనేక మంది సర్పంచులు నేడు తెలంగాణ రాష్ట్రంలో సస్పెన్షన్‌కు గురై మానసిక వేదన అనుభవిస్తున్నారు. పనులు చేసిన సర్పంచులకు నిధులు సకాలంలో చెల్లింపులు జరగడం లేదు. అధికారులు బిల్లులు చేయక, చేసినా అప్పులు తలకు మోపెడై రాష్ట్రంలో కొందరు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సొంత ఆస్తులను అమ్మి, అభివృద్ధి పనులు నిర్వహించి, పరువు కోసం వాటి అప్పులను తీర్చేందుకు నేడు సర్పంచులు ప్రయత్నం చేస్తున్నతీరును ప్రభుత్వాలు ఇకనైనాగుర్తించాలి. నూతన చట్టం అమలులో, ఆచరణలో ఉన్న లోపాలను సవరించడానికి సర్పంచ్ సంఘాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ప్రభుత్వాలకు చేరడం లేదు. నిధుల నిర్వహణలో పంచాయతీలకు చెందిన సాధారణ నిధులను కూడా ప్రభుత్వాలు సిఎఫ్ఎమ్ఎస్ పేరుతో తన చేతుల్లోనే ఉంచుకుంటోంది. గ్రామాల్లో అనేక అత్యవసర పనులు చేయడానికి కూడా నేడు సర్పంచులు, పాలకవర్గం అధికారులపై ఆధారపడాల్సి వస్తోంది. స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక వాటా నిధులు ఆగిపోయాయి. గతంలో ఉన్నరాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు నేడు కనుమరుగైపోయాయి. ఇలా స్థానిక సంస్థల ద్వారా గ్రామాలకు జరగాల్సిన అభివృద్ధిని ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయి. అనేక రాజకీయ, ఆర్థిక ఒడిదుడుకులతో ప్రజాసేవ చేద్దామన్న కాంక్షతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్హత కలిగిన అనేక మంది యువత నేడు నిరుత్సాహంగా, నిస్తేజంగా మారడానికి ప్రభుత్వం నియంతృత్వ, అధికార వికేంద్రీకరణ చర్యలే కారణమవుతున్నాయి. దీన్ని వ్యతిరేకిస్తూ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విడివిడిగా, సంఘాలుగా ఏర్పడి ఎన్నిరకాల ఉద్యమాలు చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదు. ఇటీవల ఎపిలో అన్ని గ్రామపంచాయతీలకు చెందిన 14,15 ఆర్థిక సంఘ నిధులను సర్పంచ్ ప్రమేయం లేకుండానే వారి ఖాతాల నుంచి ప్రభుత్వం తన ఖాతాకు మళ్లించుకున్న తీరు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉంది. తెలంగాణలో అధికారులది స్థానిక సంస్థలకు సమాంతర పాలన ఉంటే, ఎపిలో గతంలో జన్మభూమి కమిటీలు, నేడు సచివాలయ, రైతుభరోసా కేంద్రాలు, వలంటీర్ వ్యవస్థలు సమాంతర పాలనను కొనసాగిస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం దశ నుంచి నిర్జీవంగా మారుస్తున్నాయి. వికేంద్రీకరణ ద్వారానే నిజమైన అభివృద్ధి అని మాట్లాడుతున్న ప్రభుత్వాలు అందకు భిన్నంగా వ్యవహరించడం సిగ్గుచేటు. ●

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం

**రామ కిష్టయ్య సంగనభట్ల**

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నాయి. మూడు దశాబ్దాలుగా ఐక్యరాజ్యసమితి అక్టోబరు 13నాడు ప్రకృతి విపత్తుల నివారణ దినోత్సవాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విపత్తుల ద్వారా కలిగే ఆర్థిక నష్టాలను తగ్గించుకునే అంశాన్ని నినాదంగా ఐరాస స్వీకరించింది. ఈ సందర్భంగాప్రకృతివైపరీత్యాల గురించి అవగాహన కలిగిఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతి వనరులను ధ్వంసం చేసి ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లీష్‌లో డిజాస్టర్ అంటారు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి, పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జలవైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌరజ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణుబాంబులు లాంటివి మానవ కారక విపత్తులు విపత్తుల కిందకి వస్తాయి. విపత్తుల వల్ల వరదలు 30శాతం, తుఫానులు 21శాతం కరవులు 19 శాతం, మహమ్మారి వ్యాధులు 15 శాతం, భూకంపాలు, సునామీలు 8శాతం, భూతాపాలు 4శాతం, హిమపాతాలు 11శాతం, అగ్నిపర్వతాలు 1శాతం, కీటకదాడులు 1 శాతం, నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం భారతదేశంలో సంభవించే విపత్తులవల్ల జాతీయ ఆదాయంలో యేటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్ రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటివరకు భారతదేశంలో ప్రపంచంలోనూ ఎక్కువసార్లు, సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదికపేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక కుండబద్దలు కొట్టింది. 20ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7950 కోట్ల డాలర్లు నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ దేశాలు నష్టపోయిన మొత్తంవిలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు20ఏళ్ల వ్యవధినష్టాలకంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తులవల్ల నష్టపోతున్న వారిసంఖ్య 211 మిలియన్లు. విపత్తుల భారత్‌లోఏటా 10బిలియన్ల డాలర్ల నష్టంజరుగుతోంది. మనదేశంలో భూమివరదలకు 12శాతం గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ రిపోర్టులప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలుఏడు కేంద్రపాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏదోఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపరచాల్సిన అవసరంఉంది. నష్టం అంచనాలో పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హాని కలగకుండా గొలుసుకట్టు హరితవనాల పెంపకానికి, మడఅడువలపునరుద్ధరణకు ప్రత్యామ్నాయ నవీకరణ నిధులను సమకూర్చాలి. ●

# సమాంతర అధికారులు అవసరమా?

**బి.లలితానంద ప్రసాద్**

సమాజ సమగ్ర ప్రగతికి విద్య పునాది. దానిపైనే వర్తమానం, భవిష్యత్తు ఆధారపడేది. అలాంటి విద్యకు సంబంధించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, వారి స్థాయిలో మౌలిక మార్పులు తెస్తున్నాయి. వీటిలో చట్రం (స్ట్రక్చర్) దగ్గర నుండి బోధనా మాధ్యమం, పాఠ్యాంశాల వరకు ఉన్నాయి. మంచి కొరకు మార్పు ఎప్పుడైనా అవసరమే. తప్పనిసరి. అయితే అంతిమంగా అవి ఎలాంటి పరిణామాలకు, పర్యవసానాలకు దారితీస్తుందన్న విచక్షణ, వివేకాలతో జరగాలి. వీరు తెచ్చిన, చేస్తున్న ఈ మార్పులు ఇవన్నీ ఎంతవరకు వాస్తవ దృక్పథంతో, బహుముఖ సత్ఫలితాలను అందించేవిగా ఉన్నవి అన్నది సందేహాస్పదం. ఇందుకు వీటిపై జరిగిన, జరుగుతున్న వివాదాలు ప్రత్యక్ష నిదర్శనం. ఏ స్థాయిలో ఏ అంశంపై ఎవరు నిర్ణయాలైనా వారికి గల భిన్న ప్రత్యామ్నాయాలపై వాటినాణ్యతపై ఆధారపడి ఉంటుంది. ప్రత్యామ్నాయాలలో అన్ని విధాల ఉత్తమమైనది ఎంచుకోవడమే సరైన నిర్ణయం కాగలదు. ప్రత్యామ్నాయాలు వాటిలో ఉత్తమమైన వాటి ఎంపిక ప్రక్రియలో భాగస్వాములైన వారి ప్రజ్ఞపైన, ప్రజల పట్ల వారి చిత్తశుద్ధి, వృత్తిపట్ల నిబద్ధత ఉంటేనే అది సాధ్యం. వాటికి అనుగుణంగానే తదుపరి అన్ని పర్యవసానాలు, పరిణామాలు ఉంటాయి. ఇలాంటి వాటి అంచనాల్లో ఆలోచనాపరులు, పరిశీలకులు కూడా రాగద్వేషాలకు అతీతంగా ఉండి స్పందించాలి. అన్నింటా విషయం ప్రాధాన్యత ముఖ్యం. ఏకైక ప్రాధాన్యంకావాలి. సమాజ వికాసం, పురోగతిలో ప్రాథమిక విద్య కీలకం. దీని వేళ్ల పటిష్టతపైనే జాతీయ వృక్షం వికసించి పదికాలాలపాటు వర్ధిల్లుతుంది. దీనికి సంబంధించి నిరంతరం వస్తున్న మార్పులు, సామాజిక స్పృహగల వారికి భవిష్యత్‌పట్ల భయాందోళన కలిగిస్తున్నాయి. వీటిలో అనేకం తరగతుల విభజన, విలీనం, సిలబస్‌లో మార్పు, బోధనా మాధ్యమం లాంటి వాటిపై ఇప్పటికే సుదీర్ఘ వాదోపవాదనలు జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. ఈ పరంపరలో ఇటీవలరాష్ట్రంలో మండలస్థాయిలో విద్యాధికారులను రెట్టింపు చేసి బాధ్యతలు పంచాలని సరికొత్త నిర్ణయం తెరపైకి వచ్చింది. దీనికి ప్రేరేపించిన కారణాలు ఏమైనా, నేపథ్యం ఎలా ఉన్నా దీనివలన అన్ని విధాల మేలు కన్నా హానీ ఎక్కువ అనేది సర్వత్ర వినిపిస్తున్నది. వీటిపై తప్పక సంబంధిత బాధ్యులంతా దృష్టి పెట్టాలి. ఈ మండల విద్యాధికారుల రెట్టింపు కారణంగా దాదాపు 679 మంది ఎంఈఓలు అదనంగా గెజిటెడ్ అధికారులుగా నియమితులవుతారు. వీరికొరకు అదనంగా అయ్యే భారమంతా సామాన్య ప్రజలు మోయాల్సి ఉంది కదా? వీరివలన ఎలాంటి అదనపు ఉపయోగం ఉండటానికి అవకాశం లేనప్పుడు ప్రజలపై ఈ అదనపు భారం మోపడం భావ్యమేనా? ఇప్పటికే భారీ ప్రభుత్వాలని, వారి యంత్రాంగాన్ని, వాళ్ల అధికారి అనుబడే ప్రతి ఒక్కరిని అన్ని విధాలా మోసేటువంటి సామాన్యుని ఎముకలలోని మూలుగు అరిగిపోయింది. ఇక అదనంగా వీరిని కూడా భరించు శక్తి వారికి ఎక్కడిది? ఒకే ఒరలో ఇరువురు ఎలా ఇముడుతారు? ఇది కొండ నాలుక సామెత కాదా? ఈఎంఇఓల పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత లాంటి విద్యాసంస్థలు ఉంటాయి. వారి బాధ్యత ప్రాంత పరిధిలోనే పరిమితమై ఉంటుంది. అంచెలంచెల పాలన పర్యవేక్షణలో వారి అంకితభావం, సాధికారత, కార్యాచరణలో, కర్తవ్య నిర్వహణ నైపుణ్యంలో ప్రతిఫలిస్తూనే ఉంటుంది. ప్రస్తుతం వారి పనితీరును పటిష్టత కొరకు మెరుగుపరచి మంచి ప్రమాణాలు తీసుకురావడానికి అన్ని విధాలా ప్రయత్నించాలి. అందుకై తగు రీతిలో మార్పులు తీసుకురావచ్చు. ఇటీవల ప్రభుత్వ పరీక్షల ఫలితాలు, నానాటికీ సిలబస్ పెరిగి ప్రమాణాలు తగ్గటం, ప్రభుత్వ పాఠశాలల నుండి తిరిగి ప్రైవేట్ స్కూళ్లకి పిల్లలు మళ్లడం వాటి అవశ్యకతను సుస్పష్టంగా తెలుపుతున్నాయి. ఇందుకు ప్రతిగా వారికి సమాంతరంగా మరొకరిని బాధ్యతల పంపిణీ పేరుతో తీసుకురావడంలో ఏమాత్రం ఔచిత్యం కనిపించదు. ఇంతేకాక ఈ కారణంగా ఒకే వ్యవస్థలో, ఒకే రంగానికి సంబంధించి, ఒకే విద్యారంగంలో పని చేయాల్సిన వారిని సమాంతరంగా నియమించిన కారణంగా రాబోవు పరిణామాలకు ఎవరు బాధ్యులు? పలురూపాల్లో దైనందిన కార్యాచరణలో పరస్పర ఘర్షణలకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ ఈ కారణంగా అవకాశం కల్పించినట్లు కాదా? ఒకసారి ఏర్పడినఈ ఘర్షణ వాతావరణాన్ని ఎవరు ఎంత కాలం సరిదిద్దగలరు? అవకాశవాదులు, స్వార్థపరులు వీటిని స్వప్రయోజనాలకు వృత్తి ఔన్నత్యాన్ని బలిపెట్టి వినియోగించుకోకుండా ఉంటారా? అందువలన వాటిల్లు అరిష్టాలకు ముగింపు ఎప్పుడు? మరోవంక రెండు అధికార కేంద్రాల కారణంగా ఇప్పుడు ఏం జరుగుతున్నదో అన్నింటా నిత్యం చూస్తూనే ఉన్నాం. వాటి దుష్ఫలితాలు వివిధ రూపాల్లో ప్రతి ఒక్కరం అనుభవిస్తూనే ఉన్నాం. ఇవి, ఇలాంటివి ఇక్కడ కూడా పునరావృతం కావనే పూచీ లేదు. వాటి విపరిణామాల దుష్ప్రభావం విద్యావ్యవస్థపై అందునా భవిష్యత్తు పౌరులైన బాలబాలికలపై బహురూపాల్లో పడుతుంది. వీటిని ఆ పసిహృదయాలు ఏవిధంగా ఎదుర్కోగలవు? అది వారిదైనందిన విద్యాభ్యాసాన్ని ఆటంకపరచకుండా ఉంటుందా? ఇలాంటి అనేక బాలల శ్రేయస్సు కోరే మౌలికప్రశ్నలకు బదులేది? రాష్ట్రంలోని నాడు-నేడు పేరుతో మెరుగుపరచిన పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు నిష్పాక్షిక ఆలోచనాపరుల అందరి మన్ననలు పొందాయి. అందుకు ఇలాంటి అనుచిత నిర్ణయాలు ప్రతి బంధకం అవుతాయి. కాబట్టి తప్పక పునరాలోచించాలి. లేకప్రస్తుతం ఉన్నవారికి సహాయకులుగా నియమించి అవసరమైతే ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలి. ఇప్పటికే ఈ నిర్ణయంపట్ల ఎంఈఓలు అందరూ కక్కలేకమింగలేక ఎంతో మదనపడుతున్నారు. వారిని నిస్సహాయ అసంతృప్తి, అసహనం అంతరంగంలో నివురుగప్పి నిప్పులా రగులుతూనేఉంటుంది. అది తప్పక వారి దైనందిన కర్తవ్య నిర్వహణలో ఏదోరీతిలో ప్రతిఫలిస్తుంది. అంతిమంగా ఆక్రీనీడలు అధ్యాపక వర్గంపైన పలువిధాలా ప్రసరింపక మానవు. ఇప్పటికే రాష్ట్రంలో అధ్యాపకులు ప్రభుత్వం పరస్పరం కక్షదారులుగా పలుసందర్భాల్లో వ్యవహరించడం సర్వసాధారణం అవ్వటం విచారకరం. మండల పరిధిలోని మిగతా ఏవిభాగం రెవెన్యూ, డెవలప్‌మెంట్, వ్యవసాయ, ఇంజినీరింగ్ విభాగాల్లోలేని ఈ సమాంతర అధికారులు అవసరంఎంతో కీలకమైన ఈ విద్యాధికారుల విషయంలో ఎందుకు అవసరమైంది? ఈ నిర్ణయానికి నేపథ్యం ఏదైనా ఇవన్నీతప్పక గమనంలోకి తీసుకోవాలి. ఈరంగంలో ఉద్యోగులకు చెందినహక్కులకు సంబంధించి ఏకీకృత సర్వీసు నిబంధనల సమస్యను సహృదయంతో సానుకూలంగా పరిష్కరించాలి. తద్వారా ప్రస్తుత విద్యాప్రమాణాలు, భవిష్యత్తు విద్యావ్యవస్థ పటిష్టత, ప్రమాణాలు, బాలల భవిష్యత్తు మెరుగుపడగల అవకాశంఉంది. ప్రజ్ఞతో కూడిన సరైన ప్రత్యామ్నాయాలలో ఉత్తమమైనవి ఎంచుకొని నిర్ణయాలు తీసుకోవాలి. ●

# నష్టాల భర్తీకి ఆయిల్ కంపెనీలకు భారీ ప్యాకేజి

**రూ.22 వేల కోట్ల గ్రాంటుకు కేబినెట్ ఆమోదం**

**రైల్వే ఉద్యోగుల బోనస్ చెల్లింపునకు కేబినెట్ ఓకే**

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వరంగ చమురు సంస్థలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఆర్థిక సాయం ప్రకటించింది. గత రెండేళ్లలో వంటగ్యాస్ విక్రయాల్లో వచ్చిన నష్టాన్ని భర్తీ చేసేందుకు వీలుగా ఆయా సంస్థలకు పరిహారం ఇవ్వాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా చమురు మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థలకు వన్‌టైం గ్రాంట్ కింద రూ.22 వేల కోట్లు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. గత రెండేళ్ల కాలంలో అంతర్జాతీయంగా వంటగ్యాస్ ధరలు దాదాపు 300 శాతం పెరిగినప్పటికీ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఈ మూడు సంస్థలు వినియోగదారులకు వంటగ్యాస్ సరఫరా చేసినట్లు తెలిపింది. అలాగే రైల్వే ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ఉత్పత్తి ఆధారిత బోనస్‌ని ప్రకటించింది. 78 రోజుల వేతనాన్ని బోనస్‌ను ఇస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం ఇందుకోసం రూ.1832.09 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపింది. పిఎల్‌బి చెల్లింపులకు గాను నెలకు రూ.7 వేల చొప్పున లెక్కించి అర్హులైన 11.27 లక్షల మంది ఉద్యోగులకు బోనస్‌గా ఇవ్వనున్నారు. దీంతో ఉద్యోగులకు గరిష్టంగా రూ.17,951 చొప్పున బోనస్‌గా వచ్చే అవకాశం ఉంది. ప్రయాణికులు, వస్తు రవాణా సేవలందించడంలో రైల్వే ఉద్యోగులు కీలక పాత్ర పోషించి ఆర్థిక వ్యవస్థకు ఉత్ప్రేరకంగా పనిచేశారని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకుర్ ప్రశంసించారు. లాక్‌డౌన్ సమయంలోనూ ఆహారం, ఎరువులు, బొగ్గు, ఇతర నిత్యావసర వస్తువులను నిరంతరాయంగా తరలించేందుకు సహకరించారన్నారు. మల్టీస్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ సవరణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. 15వ ఆర్థిక సంఘం నాలుగేళ్ల కాలానికి ప్రత్యేక అభివృద్ధి పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.



# లక్ష్మణరేఖ ఎక్కడ ఉందో మాకు తెలుసు

## నోట్ల రద్దు కేసులో కేంద్రానికి సుప్రీం చురకలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** ప్రభుత్వ విధాన నిర్ణయాల సమీక్షపై లక్ష్మణరేఖగురించి తమకు తెలుసునని అయితే ఈసమస్య కేవలం విద్యాపరమైన కసరత్తుగా మారిందా లేదా అనే నిర్ధారణకు రావాలంటే 2016 నోట్లరద్దునిర్ణయాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. రాజ్యాంగ ధర్మాసనం ముందు ఏదైనా సమస్య తలెత్తినపుడు సమాధానం చెప్పడం తన విధి అని గమనించిన జస్టిస్ ఎస్ఎ నజీర్‌నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులధర్మాసనం కేంద్రాన్ని భారతీయ రిజర్వుబ్యాంకులను తమ వివరణ ఇవ్వాలని ఆదేశించింది. 500 నోట్లరద్దును సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్లపై సమగ్ర అఫిడవిట్లు ఇవ్వాలని సుప్రీం ఆదేశించింది. వెయ్యినోట్ల రద్దుపై చట్టాన్ని సరైన కోణంలో సవాలుచేయనిపక్షంలో సమస్య తప్పనిసరిగా విద్యాపరంగానే ఉంటుందని అటార్నీజనరల్ ఆర్ వెంకటరమణి పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థకు హానికలిగించే అక్రమ నగదు బదిలీని అరికట్టేందుకు అధిక విలువకలిగిన బ్యాంకునోట్లను ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధిక విలువకలిగిన బ్యాంకునోట్లచట్టం 1978లో ఆమోదించామని అడ్వకేట్‌జనరల్ తెలిపారు. ఈ కసరత్తు విద్యాపరంగా ఉందా లేక అసంబంధంగా మారిందా అన్నది ప్రకటించాలంటే ఇరుపక్షాలు అంగీకరించనందున సమగ్రపరిశీలన అవసరమని పేర్కొన్నారు. లక్ష్మణరేఖ ఎక్కడ ఉందో మాకు ఎల్లప్పుడూ తెలుసని కానీ అదిచేసిన విధానాన్నే పరిశీలించాలని జస్టిస్‌లు బిఆర్ గవాయి, ఎఎస్‌బోపన్న, వి. రామ సుబ్రహ్మణియన్, బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా విద్యారంగ సమస్యలపై కోర్టుసమయాన్ని వృధా చేయకూడదని అన్నారు. పిటిషనర్ వివేక్ నారాయణ శర్మ తరపున సీనియర్ న్యాయవాది శ్యామ్‌దివాన్ మాట్లాడుతూ ఈకేసులను రాజ్యాంగ ధర్మాసనం ముందు ఉంచాలని మునుపటి బెంచ్ చెప్పినందున రాజ్యాంగ ధర్మాసనం సమయం వృధా అనే పదాలు తనను ఆశ్చర్యపరి చాయన్నారు. సీనియర్ న్యాయవాది చిదంబరం తన వాదనలు వినిపిస్తూ ఈసమస్య అకడమిక్‌గా మారలేదని, అత్యున్నత న్యాయస్థానం నిర్ణయించాల్సి ఉందన్నారు. ఈ తరహా నోట్లరద్దుకు పార్లమెంటుప్రత్యేక చట్టం అవసరయిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇపుడు ఈకేసును నవంబరు తొమ్మిదవ తేదీకి విచారణ చేస్తామని వాయిదావేసింది. 2016 డిసెంబరు 16న అప్పటి చీఫ్‌జస్టిస్ టిఎస్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం నిర్ణయం చెల్లుబాటు ఇతర సంబంధిత అంశాలను అధికారిక ప్రకటనకోసం ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనానికి సూచించింది. బ్యాంకు ఖాతాలలో జమచేసిన నిధులనుంచి నగదు ఉపసంహరణపై పరిమితి చట్టంలో ఎటువంటి ఆధారంలేదని, మరియు ఆర్టికల్ 14,19, 21ని ఉల్లంఘించినట్లుందా అన్నది ధర్మాసనం పరిశీలనలో ఉండాలన్నారు. 14వ అధికరణం చట్టంముందు సమానత్వాన్ని అందిస్తుందని, 19వ అధికరణం వాక్, భావప్రకటనాస్వేచ్ఛకు సంబంధించినదని, 21వ అధికరణం జీవితం వ్యక్తిగత స్వేచ్ఛను రక్షించే ప్రాథమిక హక్కుతో వ్యవహరిస్తుందని అన్నారు. ధర్మాసనం విచారణకోసం అనేక ప్రశ్నలను కూడా రూపొందించింది.

## బస్టాండ్‌లోనే విద్యార్థుల పెళ్లి చివరకు అరెస్టు చేసిన పోలీసులు

**చెన్నై, అక్టోబరు 12:** పెళ్లంటే ఆటలాడినంత ఈజీ అనుకున్నాడు ఒక యువకుడు. తనకు నచ్చిన అమ్మాయికి బస్టాండ్‌లోనే తాళి కట్టేశాడు. ఇక పెళ్లిచేసుకున్నాను కదా అని సంబరపడిపోయాడు. ఆ విద్యార్థిని కూడా ముసిముసి నవ్వులతోమురిసిపోయింది. కానీ చివరకు ఆ యువకుడు కటకటాల పాలయ్యాడు. తమిళనాడు లోని కడలూరుజిల్లాకు చెందిన 17 ఏళ్లయువకుడు పాలిటెక్నిక్ చదువుతున్నాడు. తనకు తెలిసిన 16 ఏళ్ల అమ్మాయి ఇంటర్ చదువుతోంది. వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అయితే బస్టాండ్‌లోనే ఆ విద్యార్థినికి యువకుడు తాళికట్టేశాడు. ఫ్రెండ్స్ కూడా పూలు చల్లి ఆశీర్వదించారు. పెళ్లిచేసుకున్నామని ఎంతో సంతోషపడిన వారికి ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్‌కావడంతో పోలీసులు స్పందించారు. చైల్డ్ మ్యారేజ్ చట్టం కింద వారిపై పోలీసులు కేసులునమోదుచేసారు. పాలిటెక్నిక్ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ అమ్మాయికి వారి తల్లి తండ్రులకు పోలీసులు కౌన్సె లింగ్‌నిర్వహించారు. బాలల సంక్షేమ అధికారి రమ్య నేతృత్వంలో ఈఘటనపై అధికారుల బృందం విచారణ జరుపుతోంది. విద్యార్థుల పెళ్లి విడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన బాలాజీ గణేశ్‌ను కూడా అరెస్టుచేసారు.



## మీ పిల్లల్ని స్కూలుకు పంపిస్తున్నారా?

## త్రిపుర పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశ్నలు

**అగర్తలా, అక్టోబరు 12:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈశాన్య రాష్ట్రం త్రిపురలో పర్యటించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం అగర్తలా విమానాశ్రయానికి చేరు కున్న ఆమెకు గవర్నర్ సత్యనారా యణ్ ఆర్య, సిఎం మాణిక్ సాహా, కేంద్ర సహాయ మంత్రి ప్రతిమ భౌమిక్ తది తరులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా నర్సింగర్ చేరుకున్న రాష్ట్రపతి ముర్ము హైకోర్టు సిజె జస్టిస్ ఇంద్రజిత్ మహంతితో కలిసి జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె దుర్గాబారి తేయాకు ఎస్టేట్‌ను సందర్శించారు. అక్కడి తేయాకు కార్మికులతో కాసేపు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిని రాష్ట్రపతి పలు ప్రశ్నలు అడిగారు. మీ పిల్లల్ని పాఠశాలలకు పంపిస్తున్నారా? మీకు ఉచిత బియ్యం, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? అని అష్టమి ముండా అనే మహిళను రాష్ట్రపతి అడిగారు. ఈ పర్యటనలో తన వెంట ఉన్న సిఎం మాణిక్ సాహా, స్థానిక ఎమ్మెల్యే కృష్ణధాన్ దాస్‌లను గుర్తుపట్టగలరా? అని కార్మికుల్ని అడగ్గా వారంతా తెలుసు అన్నట్లుగా స్పందించారు. వీళ్ల ఇక్కడివారే మీకు ఏ సమస్య ఉన్నా వారిని సంప్రదించండి అని తేయాకు కార్మికులకు రాష్ట్రపతి సూచించారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతి త్రిపుర స్టేట్ రైఫిల్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తేయాకు కార్మికులతో రాష్ట్రపతి మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే దాస్ మీడియాతో మాట్లాడారు. తొలిసారి ఒక రాష్ట్రపతి తమ తేయాకు ఎస్టేట్‌ను సందర్శించారని ఎంతో గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి రాక సందర్భంగా తేయాకు గార్డెన్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2135, మృతులు 9

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,18,533

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2135 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,18,533కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,63,406 మంది కోలుకోగా 26,292మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# రిటైల్ ద్రవ్యోల్బణం 7.41%

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** భారత్‌లో రిటైల్‌ద్రవ్యోల్బణం సెప్టెంబరులో 7.41శాతానికిపెరిగింది. గడచిన ఏప్రిల్‌నుంచి చూస్తే అత్యంత గరిష్టానికి చేరింది. ఆహారం, విద్యుత్ వ్యయాలుపెరగడంతో ఏప్రిల్‌నుంచి గరిష్టస్థాయిలోపెరిగినట్లు తెలుస్తోంది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన గణాంకాలనుచూస్తుంటే సిపిఐ ద్రవ్యోల్బణం ఏడాది క్రితం ధరలతరహాలోనే నమోదయింది. గత ఏడాది ఇదేనెలలో కూడా 7.41శాతంగా నమోదయింది. అదే అంతకుముందు ఆగస్టునెలలో ఏడుశాతంగా ఉంది. ధరలపెరుగుదలకారణంగా ఆర్‌బిఐ తన మానిటరీ పాలసీ కమిటీలో ద్రవ్యోల్బణం ప్రామాణికంగా వడ్డీరేట్లను మరోసారి సరవించే అవకాశాలున్నాయని నిపుణులుచెపుతున్నారు. కీలక రెపోరేట్లను మూడేళ్ల గరిష్టానికి అంటే 5.9శాతానికి పెంచింది. నాలుగుసార్లు రెపోరేట్లను పెంచింది. కేంద్ర బ్యాంకు మరింతగా పాలసీ సిరవణలకు వచ్చే అవకాశాలను ఈ ద్రవ్యోల్బణ పెరుగుదల స్పష్టంచేస్తోంది. ఆర్‌బిఐ గవర్నర్‌శక్తికాంతదాస్ గతంలోనే ద్రవ్యోల్బణం కట్టడికిచర్యలుచేపట్టాల్సి ఉందని, ఆర్థికవృద్ధిపై ఈ ప్రభావం పడకుండాచూడాలని తెలిపిన సంగతి తెలిసిందే. రిటైల్‌ద్రవ్యోల్బణంలో ఎక్కువగా ఆహార విభాగంలోనే ధరలుపెరిగాయి. నిత్యావసర పంటలు గోధుమలు, బియ్యం, పప్పుదినుసులు వంటివి గృహావసరాల బడ్జెట్‌ను పెంచుతూ పోయాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఫలితంగాకూడా కొన్ని పరిణామాలు ధరలపై ప్రభావంచూపించాయి. నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు ఇప్పటికే కోవిడ్ సంబంధిత ఆర్థిక షాకులు ఎదుర్కొంటున్నది. ఆహారం, ఇంధన ధరలుపెరగడంతో సామాన్యమధ్యతరగతి ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 79 నుంచి 82 రూపాయలకు చేరింది. ఇప్పటివరకూ డాలరుతో చెలామణిచూస్తే పదిశాతం వరకూ తగ్గింది. దీనితో రిజర్వుబ్యాంకు డాలర్లకొనుగోలుపై దృష్టిపెట్టింది. 100 బిలియన్ డాలర్లుతో డాలర్లకొనుగోలుకు మార్కెట్ జోక్యంతో కొంతమేర కట్టడి అయింది. డాలర్‌చెలామణి పెరగడంవల్లనే భారత్ విదేశీ మారకద్రవ్యనిల్వలు అడుగంటిపోతున్నాయి.





## శాశ్వత అధ్యక్ష పదవి కోసం

# జిన్‌పింగ్ కలలు

## కమ్యూనిస్టు సమావేశాలే ఇందుకు వేదిక

**బీజింగ్, అక్టోబరు12:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం అయిన చైనా అధ్యక్షుడిగా జీజిన్‌పింగ్ మూడోసారి ఆదేశ అధ్యక్షుడగా వచ్చేందుకు తన శక్తియుక్తులన్నీ ప్రయోగిస్తున్నారు. ఈనెల 16వ తేదీ జరిగే 20వ చైనా కమ్యూనిస్టుపార్టీ మావేశాల్లో మరోసారి అధ్యక్షుడిగా కొనసాగేందుకు అవసరమైన కసరత్తులు వేగవంతంచేసారు. మావో జెడాంగ్ తర్వాత జిన్‌పింగ్ అత్యంత శక్తివంతమైన సమర్థనేతగా చైనాలోకనిపిస్తున్నట్లు రాజకీయ నిపుణుల విశ్లేషణ. ఎనిమిదవ కమ్యూనిస్టు కాంగ్రెస్‌లో కమ్యూనిస్టు ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్ కాలక్రమేణా పార్టీపై పట్టు బిగించారు. చైనాను సమిష్టి నాయకత్వ సాంప్రదాయ నుంచి బైటికి తెచ్చేందుకు కృషిచేసాడు. కొన్నిసార్లు నిస్పందేహంగా, కొన్నిసార్లు సంయమనం పాటించి అన్ని వ్యూహాలద్వారా తన ప్లాన్ చాపకిందనీరులా అమలుచేసాడు. అయితే వాటిని అమలుచేడం అంత తేలికకాదని తేలిపోయింది. 2013లో చైనా అధ్యక్ష బాద్యతలు తర్వాత జిన్‌పింగ్ ద్రోహులు, అవినీతిపరులు, అసమర్థులని భావించే అధికారులను తొలగించాలనే నిర్ణయించారు. ఆ ఖాళీ స్థానాలను తనమిత్రపక్షాలతో భర్తీచేయడంతో జిన్‌పింగ్ అధికారాలు పటిష్టంచేసుకున్నారు. జిన్‌పింగ్ తన పదవీకాలంలో ఇప్పటివరకూ 47 లక్షలమంది అధికారులపై విచారణలు జరిపించారని అంచనా. 2013లో పదవికి వచ్చినా 2015 తర్వాత చైనా ఆర్మీపై తన పట్టును బలోపేతం చేసేందుకు కృషిచేసారు. చనిపోయేంతవరకూ చైనాకు శాశ్వత అధ్యక్షుడుగా కొనసాగాలనికలలు కంటున్న జిన్‌పింగ్ కలలకు ఆదేశ సైన్యం ప్రతిబంధకం కావచ్చు.
ముందే పసిగట్టిన జిన్‌పింగ్ అన్ని తిరుగుబాట్లను అరికట్టేందుకు 2015నుంచి సైన్యంలో విస్తృత సంస్కరణలు తొలగింపులను షురూ చేసారు. తనకు నమ్మకస్తులైన వారిని ఉన్నతస్థానాల్లో నియ మించుకున్నాడు.

# సైనిక శక్తితో సెమీకండక్టర్ సంస్థలను స్వాధీనం చేసుకోలేరు

## స్పష్టం చేసిన తైవాన్ ఆర్థిక మంత్రి వాంగ్ మెయి హువా

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** తమ దేశం క్షేమంగా ఉంటేనే ప్రపంచానికి సెమీకండక్టర్ల సరఫరాలు సురక్షితంగా ఉంటాయని తైవాన్ ఆర్థిక మంత్రి వాంగ్ మెయి హువా పేర్కొన్నారు. ఆమె అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా చిప్స్ సరఫరాపై కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా ఏ మాత్రం దుందుడుకుగా వ్యవహరించినా దానికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సైనిక శక్తితో తమ సెమీకండక్టర్ సంస్థలను స్వాధీనం చేసుకోలేరన్నారు. వాంగ్ తన పర్యటనలో భాగంగా సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో మాట్లాడారు. తైవాన్ విషయంలో జోక్యం చేసుకొంటే చైనాపై ఆ ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమె పరోక్షంగా హెచ్చరించారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన చిప్స్ తయారీ కాంట్రాక్టర్ అయిన తైవాన్ సెమీకండక్టర్ మానిఫ్యాక్చరింగ్ కంపెనీని సైనిక శక్తితో స్వాధీనం చేసుకుంటే అది కార్యకలాపాలను నిలిపివేస్తుందని పేర్కొన్నారు.
తైవాన్‌కు ఏమి జరిగినా దాని ప్రతికూల ప్రభావం ప్రపంచంపై పడుతుంది అని గతంలో ఆమెరికా మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చేసిన వ్యాఖ్యలను వాంగ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇదే విషయాన్ని తాను మరోరకంగా చెప్పాలనుకుంటున్నట్లు వెల్లడించారు. తైవాన్ క్షేమంగా ఉంటే ప్రపంచ సెమీకండక్టర్ల సరఫరా వ్యవస్థ సురక్షితంగా ఉంటుంది. అమెరికా దాని మిత్రదేశాలతో కలిసి అత్యంత సమర్థంగా చిప్స్ ఉత్పత్తి చేయడానికి తైవాన్ అత్యంత ఆసక్తిగా ఉంది అని పేర్కొన్నారు. అమెరికా, తైవాన్ సంబంధాలు బలోపేతం చేయడంపై అమెరికా కాంగ్రెస్‌లోని రెండు వర్గాలు మద్దతునివ్వడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. అమెరికా దేశీయంగా చిప్స్ తయారీ పరిశ్రమను ప్రోత్సహించడంపై తాము ఆందోళన చెందడం లేదని వాంగ్ పేర్కొన్నారు. తైవాన్‌లో దాదాపు 40 ఏళ్లుగా నిర్మించుకొంటూ వచ్చిన సెమీకండక్టర్ పరిశ్రమ చాలా బలంగా ఉందని పేర్కొన్నారు. తైవాన్ వంటి మరో సరఫరా వ్యవస్థను సృష్టించడంగానీ, భర్తీ చేయడంకానీ చాలా కష్టమని వాంగ్ పేర్కొన్నారు.



## నరబలి కేసులో నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ

కోచి, అక్టోబరు 12: కేరళలోని పతనంతిట్టలో నరబలికి పాల్పడ్డారని అరెస్టుచేసిన నిందితులు ముగ్గురికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. కడవంత్ర పోలీసులు బుధవారం ఉదయం ఎర్నాకుళంలోని జ్యుడీషియల్‌ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో మహ్మద్‌షఫీ, భగవత్‌సింగ్, ఆతనిభార్య లైలాలను హాజరుపరిచారు. మృతురాలు పద్మసోదరి పళని అమ్మ ఫిర్యాదు మేరకు కేరళపోలీసులు దర్యాప్తు చేపట్టారు. లాటరీ టికెట్లు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్న పద్మ ఈ ఏడాది సెప్టెంబరు 26 నుంచి కనిపించకుండాపోయిందని ఎమ్మెల్యే పళని అమ్మ ఫిర్యాదుచేసారు. గతనెల 26న షఫీ ఆమెను వాహనంలో తీసుకెళ్లినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడు బాధితురాలిని వాహనంలో తీసుకెళుతున్న దృశ్యాలు సిసిటివి విజువల్స్ నుంచి లభించాయనిపోలీసులు అందచేసిన రిమాండ్‌రిపోర్టులో వెల్లడించారు. నిందితుడిని పోలీసు శైలిలో విచారించగా ఆరోజు పతనంతిట్ట జిల్లా ఎలంతూరులోని ఓ ఇంట్లో ఆమెను ముగ్గురుకలిసి హత్యచేసినట్లు తేలింది. ఒక అడల్ట్‌మూవీలో నటించేందుకు డబ్బులు ఇస్తానని నిందితులు ఆమెకు ఎరవేసినట్లు నివేదికలో వెల్లడించారు. రిమాండ్‌రిపోర్టుప్రకారం ఈ ఏడాదిజూన్‌లో రోస్లిన్ అనే మరో మహిళను నిందితులు హత్యచేసినట్లు దర్యాప్తులో తేలింది. హత్యకు గురైన ఇద్దరు మహిళల మృతదేహాలను ఇంటి ఆవరణలో వెలికితీసారు. ముగ్గురునిందితుల్లో సింగ్ ఆతనిభార్య లైలాలు భౌతిక శ్రేయస్సుకోసం నరబడికి కుట్రపన్నారు.



నిందితులు బాధితురాలి శరీరాన్ని 56 ముక్కలుచేసి నరబలి ఇచ్చినట్లు తేలింది. ఇందుకోసం తవ్విన గుంతల్లోనే శరీరభాగాలను పూడ్చిపెట్టినట్లు రిమాండ్‌రిపోర్టులోపేర్కొన్నారు. బాధితురాలిని తీసుకెళ్లేందుకు ఉపయోగించిన వాహనం నిందితులు ఉపయోగించిన మొబైల్ ఫోన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును మరింతగా
విచారించేందుకు బాధితులకు సంబంధించిన మొత్తం వస్తువులను స్వాధీనం చేసుకునేందుకు నిందితుల కస్టడీ అవసరమని పోలీసులు కోర్టుకు నివేదించారు.



## విఐటి,ఎపి, ఐబిఎస్ గ్లోబల్ మధ్య అవగాహనా ఒప్పందం

**చెన్నై, అక్టోబరు 12 ప్రభాతవార్త :** విఐటి-ఎపి విశ్వవిద్యాలయం మరియు ఐబిఎస్ గ్లోబల్ మధ్య అవగాహనా ఒప్పందం జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో అవగాహనా ఒప్పందాని ్న ఇరు సంస్థల ప్రతినిధులు కుదుర్చుకున్నారు. ఐబిఎస్ గ్లోబల్ ఒక పోలండ్ ఆధారిత సంస్థ. సాంకేతిక ఉత్పత్తి అభివృద్ధికి సహకరించడానికి మరియు ప్రపంచ స్థాయిలో విఐటి-ఎపి విశ్వవిద్యాలయం ఆవిష ్కరణలను ప్రోత్సహించడానికి, వివిధ కార్యక్రమాలు మరియు ఈవెంట్‌లను అమలు చేయడానికి ఐబిఎస్ గ్లోబల్ తన మద్దతును అందిస్తుంది. ఇన్నోవేటర్లు మరియు స్టార్టప్‌లకు నిధులు మంజూరు అవకాశాలను అన్వేషించడానికి అవాహనా ఒప్పందం ఉపయోగపడుతుందని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి తెలిపారు. ఐబిఎస్ గ్లోబల్‌తో అవగాహనా ఒప్పందం ద్వారా విఐటి-ఎపి విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఆచార్యులు అంకుర సంస్థల ఏర్పాటు మరియు నూతన ఆవిష్కరణలకు అవసరమైన గ్రాంట్ పొందేందుకు ఐబిఎస్ గ్లోబల్ సహాయపడుతుందని ఆ సంస్థ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రామన్ తేజ వెనిగళ్ల తెలియజేశారు.

## మనీలాండరింగ్‌కేసుల్లో పాక్‌ప్రధానికి ఊరట ఆధారాలు లేవని కొట్టివేసిన ఫెడరల్‌కోర్టు

**ఇస్లామాబాద్, అక్టోబరు 12:** మనీలాండరింగ్‌కేసులో పాకిస్తాన్‌ప్రధానితోపాటు ఆయన కుమారుడిని నిర్దోషిగా తేలుస్తూ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి చెందిన ప్రత్యేక న్యాయస్థానం బుధవారం తీర్పుచెప్పింది. ఈకేసులోప్రధాన మంత్రి షెహబాజ్ ఆయన కుమారుడు పంజాబ్ మాజీ సిఎం హంజా షెహబాజ్‌లకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లభించలేదని పేర్కొంటూ న్యాయమూర్తి ఇజాజ్ హసన్ తీర్పు వెల్లడించారు. అయితే ఈకేసులో ప్రధానమంత్రి చిన్నకుమారుడు సులేమాన్‌ను మాత్రం కోర్టు ఇప్పటికే నేరస్థుడిగాప్రకటించింది. 2019నుంచి పరారీలో ఉన్న ఆతడు యుకెలో ఉన్నట్లు సమాచారం. రూ.1600 కోట్ల పాకిస్థాన్ కరెన్సీకి సంబంధించి షెహబాజ్‌తోపాటు ఆయన కుమారులపై అవినీతినిరోధక చట్టం, యాంటి మనీలాండరింగ్‌చట్టంలోని పలుసెక్షన్లకింద 2020 నవంబరులో కేసులునమోదయ్యాయి.
వీటిలో ఇప్పటికే షెహబాజ్ చిన్నకుమారుడు నేరస్థుడిగా నిర్ధారణకాగా ప్రధానిపై విచారణకొనసాగింది. ఇందులోభాగంగా తుదివాదనలు అక్టోబరు రెండోవారంలో మొదలయ్యాయి. ప్రధాని తరపున వాదనలు వినిపించిన న్యాయవాది అమ్జద్ పర్వేజ్ ఎఫ్ఐఎ చేసిన ఆరోపణలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని తెలిపింది.

## 62.78 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్‌కేసులు 65.64 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఎక్కడా తగ్గుతున్న దాఖలాలులేవు. కొత్తకేసులు స్వల్పస్థాయిలోనే ఉన్నా నమోదవుతూనే ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 62.78 కోట్లమందికికరోనాసోకి 65.64 లక్షలమంది చనిపోయారు. మరో 38,677 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.73కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.03 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,023 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 22.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 54.35 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.44 లక్షలమంది చనిపోయారు.

# వర్కింగ్ కమిటీకి ఎన్నికలు నిర్వహిస్తా పార్లమెంటరీబోర్డు పునరుద్ధరిస్తా

## కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైతే తాను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి కూడా ఎన్నికలు నిర్వహిస్తానని అధ్యక రేసులో ఉన్న అభ్యర్థి శశిథరూర్ పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అమలుచేసిన డిక్లరేషన్‌నుపూర్తిగా అమలుచేస్తానని మేధోమధనం కీలకనిర్ణయాలన్నింటినీ అమలుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తిరువనంతపురం ఎంపి పేర్కొన్నారు. అలాగే పార్లమెంటరీ బోర్డు పునరుద్ధరణ అవసరమయితే ప్రస్తుత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీపరంగా అధికారాలను వికేంద్రీ కరించాలని, పార్టీలోని అట్టుడుగుస్థాయి ఆఫీస్‌బేరర్లకు నిజంగా అధికారాలు అవసరమేనన్నారు. కాంగ్రెస్ అధ్యక్షపదవిలో తాను ఎన్నికైతే పార్టీకోసం తన ప్రణాళికలు పూర్తిస్థాయిలో అమలు చేస్తానన్నారు. మా అంతర్గతంగా పార్టీని శక్తి వంతం చేసేందుకు వర్కింగ్‌కమిటీకి ఎన్నికలను పిలవడం ఒక ముఖ్యమైన కీలక అడుగు అని అన్నారు. అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పెంచుతామన్నారు. సిడబ్ల్యుసి ఎన్నికలు 25 ఏళ్లకాలంగా నిద్రాణంగా ఉన్న పార్లమెంటరీబోర్డు పునరుద్ధరణ ఏకగ్రీవంగా ఆమోదించిన ఉదయ్‌పూర్ డిక్లరేసన్‌కు అవసరమైన ప్రస్తుత సంస్థాగత రాజ్యాంగ క్రమాన్ని పూర్తిగా అమలుచేస్తానని శశిథరూర్ అన్నారు. 2020 డిసెంబరులో సంస్థాగత సంస్కరణలు రావాలని సోనియా గాంధీకి లేఖరాసిన 23 మందినేతల్లో శశిథరూర్‌కూడా ఉన్నారు. 50 సంవత్సరాలకంటే తక్కువ వయసు ఉన్నవారికి విస్తృత ప్రాతినిధ్యం కల్పించాలని అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకోసం పార్టీని సమాయత్తంచేయడానికి విస్తృత స్థాయి సంస్థాగత సంస్కరణలున్నాయని ఒకే వ్యక్తికి ఒకే పదవి ఒకే కుటుంబం ఒక టికెట్ వంటి నియమాలు అమలుకావాల్సిందేనన్నారు. పిసిసిలు, బ్లాక్‌కాంగ్రెస్ నేతలకు అధికారాలిచ్చి రాష్ట్రాల్లో పార్టీని బలపరచాలని తాను భావిస్తున్నట్లు తెలిపారు. మనందరం అన్న నినాదాన్ని ఇష్టపడతానని క్షేత్రస్థాయి నాయకులకు అధికారాలను అప్పగించడం, కార్య కర్తలను భాగస్వాములను చేయడం కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడమే పరిపాలన కీలకాంశాలన్నారు.



13-10Pg6exHMNWJQE:Layout 1 10/13/22 12:22 AM Page 1



# వడ్డీలతో పెరుగుతున్న బకాయిలు
## ఆటుపోటుల మధ్య శ్రీకాళహస్తి మున్సిపాలిటి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పురపాలకసంఘానికి కొందరు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించకపోవటంతో అప్పులపై వడ్డీలకు వడ్డీలతో రానిబకాయిలు తడిసి మోపెడు లెక్కల్లో చూపుతుంది. అసలు కంటే వడ్డీల లెక్క నాలుగైదురెట్లు పెరిగింది. రాని బకాయిలు కోట్లలో చూపుతుంది. ఇక శ్రీకాళహస్తికి రావాల్సిన దేవస్థానం నుంచి మొత్తాలు వసూలు కావటం లేదు. అయితే చెల్లింపుల్లో దేవస్థానం నిర్లక్ష్యం వహించటంతో మున్సిపాలిటి అభివృద్ధిలో వెనుకబడుతుంది. అయితే అభివృద్ధి పనులు చేపట్టాలంటే పన్నులు వసూలు చేయాల్సిందే. 2016లో ఇక్కడ పని చేసిన ప్రస్తుత విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో పని చేస్తున్న ఇఓ మున్సిపాలిటికి 2004 నుంచి ఇస్తున్న పార్కింగ్ ఫీజులు రూ.30లక్షలకు ఎగనామం పెడుతూ తీర్మానం రాసారు.దాంతో మున్సిపాలిటికి ప్రతి ఏడాది వచ్చే రూ.30లక్షలు అదాయం తగ్గింది. ఈ బకాయిలు వస్తాయా? శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో 18,414 అసెస్‌మెంట్లు ఉన్నాయి. వాటి నుంచి ప్రతి ఏటా పన్నుల డిమాండ్ రూ.8కోట్ల డిమాండ్ ఉంది. అయితే ప్రతి ఏడాది సిబ్బంది పరుగులు తీసి వసూళ్లు చేస్తే 90శాతం వసూలు అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం పరిస్థితి పరిశీలిస్తే ఇప్పటి వరకు రూ.3.60కోట్లు మాత్రమే వసూలు చేశారు. కమిషనర్ బి.బాలాజినాయక్ రోజూ కలెక్షన్ల జాబితా ముందుపెట్టుకొని తల పట్టుకుంటున్నారు. ఇక ప్రభుత్వ కార్యాలయాల నుంచి సుమారు రూ.2.5కోట్లు బకాయిలు వసూలు కావాల్సి ఉంది.అయితే ఈ మొత్తం వస్తుందా? లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇందులో ఉదాహరణకు శ్రీకాళహస్తి ఎంపిడిఓ కార్యాలయాన్ని పరిశీలిస్తే పన్ను వసూళ్ళు రూ.4లక్షలు కాగా దీనిపై వడ్డీ రూ.8లక్షలు వారు అసలు చెల్లిస్తామని చెల్లించారు. కానీ వడ్డీలపై వడ్డీలతో నడ్డి విరుస్తున్నారు. ఇదే పరిస్థితి దేవస్థానంకు అనుబంధంగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలిస్తే ఇక్కడ నుంచి కూడా సుమారు రూ.10లక్షలకు పైగా పన్నులు వసూలు కావస్తుందని తెలిసింది.ఈ కళాశాలను మూసివేసారు. దాంతో ఇక్కడ వసూళ్ళ కోసం కోర్టును ఆశ్రయించారు.ఇలా ప్రభుత్వ కార్యాలయాలకు సంబందించిన బకాయిలు వసూలు అవుతాయా? అని చర్చించుకుంటున్నారు.

దేవస్థానం పేచీతో నష్టం: 2004కు పూర్వం దేవస్థానం కార్‌పార్కింగ్‌తో పాటు మున్సిపల్ పార్కింగ్ ఫీజులను వసూలు చేసే వారు. అయితే పుణ్యక్షేత్రంలో రెండు పార్కింగ్ ఫీజులు కట్టడానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారని భావించి ఒకే ఫీజు వసూలు చేయాలని అప్పటి నాయకులు తీర్మానించారు. అంతేకాకుండా ఇటు మున్సిపాలిటి, అటు దేవస్థానం టెండర్లు నిర్వహించటం కాంట్రాక్టర్లు మున్సిపాలిటికి సక్రమంగా చెల్లించక ఎగ్గొటడంతో ఒకే టెండర్ నిర్వహించాలనీ తీర్మానించారు. అయితే నిర్వహణను దేవస్థానంకు అప్పగిస్తూ ప్రతి ఏటా మున్సిపాలిటికి దేవస్థానం రూ.30లక్షలు చెల్లించాలనే ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు దేవస్థానమే ఏటా రూ.1.2కోట్లకు టటెండర్లు నిర్వహించి వారు వసూలు చేసుకుంటూ మున్సిపాలిటికి రూ.30లక్షలు చెల్లిస్తూ వచ్చారు. 2014లో మున్సిపాలిటి తమకు ఇవ్వాల్సిన వాటాను పెంచాలని వచ్చిన మొత్తంలో 40శాతం ఇవ్వాలని లేదంటే మున్సిపల్ నిర్వహణ కష్టంగా మారిందని మొరబెట్టుకున్నారు. 2016లో ఇక్కడ ఇఓగా పని చేసిన భ్రమరాంబ మున్సిపాలిటికి మేవమెందుకు ఇవ్వాలని పేచీ పెట్టారు.కాంట్రాక్టర్లు గిట్టుబాటు కాదని కోర్టుల్లో వ్యాజ్యాలు వేసారని పెండింగ్ పెట్టారు. అప్పటి నుంచి మున్సిపాలిటి దేవస్థానంతో పోరాడుతూనే ఉంది. సంవత్సరాలు గడిచి పోతున్నాయి. కానీ ఒప్పందం మాత్రం దేవస్థానం అమలు చేయటం లేదు. ప్రస్తుతం వచ్చిన కమిషనర్ బాలాజి నాయక్ ఈ అంశాన్ని స్థానిక శాసనసభ్యుని దృష్టికి కూడా తెచ్చారు. శాసనసభ్యుడు కూడా మున్సిపాలిటికి ఇవ్వాల్సిన మొత్తంను చెల్లించాలని సూచించారు.కానీ అమలు జరగలేదు. ప్రతి వారం మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలయ ఇఓ వద్దకు వెళ్ళి బాబ్బాబు అంటూ బతిమలాడుతున్నారరు.కానీ ప్రయోజనం లేదు. దాంతో కమిషనర్ మీరెందుకు ఇవ్వలేకపోతున్నారో రాతమూలకంగా ఇవ్వమంటూ కోరుతున్నారు. రాతమూలక ఒప్పందాన్ని ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నిస్తున్నారు.ఇలా ఆదాయ వనరుల్లేక మున్సిపాలిటి ప్రగతి పడకేస్తుంది. కాలనీలు పెరుగుతున్నా అసెస్‌మెంట్లు ఎందుకు పెరగవు? శ్రీకాళహస్తి మున్సిపాలిటి గతంలో 24 చదరపు కిలో మీటర్లు ఉండేది. ప్రస్తుతం పట్టణం నాలుగువైపులా 20కిలోమీటర్లు పెరిగింది.కానీ అసెస్‌మెంట్‌లు ఎందుకు పెరగటం లేదనేది శేష ప్రశ్న.రాజీవ్‌నగర్ కాలనీలో సుమారు 10వేల ఇళ్ళు నిర్మించారు.జగనన్న కాలనీల్లో ఇళ్లు వెలుస్తున్నాయి. కానీ పన్ను విధించాలంటే సవాలక్షనిబంధనలతో పెండింగ్ పడుతుంది. అలాగే ఎస్‌డికె నగర్‌లో వేల ఇళ్లు వెలుస్తున్నాయి. మరి అసెస్ మెంట్లు ఎందుకు పెరగటం లేదు? ఇందులో లోపం ఏమిటి? అనేది అధికారులు పరిశీలించుకోవాలి.



# జల దిగ్బంధంలో గ్రామాలు

**అనంతపురం రూరల్,అక్టోబర్12ప్రభాతవార్త:** అనంతలో గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఓ వైపు అనంత నగరంతో పాటు,రూరల్ మండలంలోని గ్రామాలల్లో జలకళ సంతరించుకుని వాగులు,వంకలు,చెరువులు నిండి పొంగి పోర్లడంతో మరో వైపు నగరంలోని లోతట్టు ప్రాంతాలు సోమనాథ్‌నగర్, రజక్‌నగర్,విశ్వశాంతినగర్,అనేక డివిజన్‌లు, రూరల్ మండలంలోని కాటీగానికాల్వ, కక్కలపల్లి, ఆలమూరు, కట్టకిందపల్లి, కక్కలపల్లికాలనీ, రుద్రంపేట, కురుకుంట, వైఎస్‌ఆర్‌కాలనీ, కామారుపల్లి, చిన్నంపల్లి, అక్కంపల్లి, కొడిమి, రాచానపల్లి, సదాశివనగర్ గ్రామాలు జల దిగ్బందం కావడంతో అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత,రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప,మేయర్ వశీం,డిప్యూటీ మేయర్లు,ఎంపిలు తలారి రంగయ్య,గోరంట్ల మాధవ్,జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, డిఎస్పీ శ్రీనివాసులు,సిఐలు, అగ్నిమాపక సిబ్బంది,మండల అధికారులు వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సర్పంచులు, ఎంపిపిలు,డ్పటిసిలు, ఎంపిటీసిలు, నాయకులు, సచివాలయా ఉద్యోగులు,వలంర్లీ,కార్మికులను సమన్యాం చేసుకుని జలదిగ్బందంలో ఉన్న ప్రజలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి కావాలసిన సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది.అదే విధంగా జలదిగ్బందంలో చిక్కుకున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# సిఎం సహకారంతో గ్రంథాలయానికి సొంత భవనాలు: ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం 30 సంవత్సరాల ఏక కుటుంబపాలతో అభివృద్ధికి అమడ దూరం నిలిచిందని ఎక్కడి సమస్యలు అక్కడ తిష్టవేసి జనం సతమత మౌతున్నారని మూడేళ్ళ జగనన్న పాలనలో శ్రీకాళహస్తి అభివృద్ధికి ఏమి కోరినా లేదనకుండా, కాదనకుండా నిధులు అందిస్తున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని స్వర్ణముఃఖ తీరాన పంచాయతీరాజ్ అతిధి గృహం పక్కనే శ్రీ సరస్వతి నిలయం గ్రంథాలయం సొంత భవనాల నిర్మాణానికి'శంకుస్థాపనకార్యక్రమానికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి ముఖ్యఅతిధిగా వచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గానికి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని వివరించారు. ఆ సంప్రదాయాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆచరిస్తున్నారని వివరించారు. నాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రైతుల్ని ఆదుకొనుటకు ఎస్ ఎస్ కెనాల్‌ను మంజూరు చేసారన్నారు.అలాగే తెలుగుగంగ ద్వారా శ్రీకాళహస్తి పట్టణానికి మంచినీరు అందించారని తెలిపారు.అంతేకాక రాష్ట్రంలో మరే ఇతర ప్రాంతాలకు ఇవ్వని ప్రాధాన్యతను డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అందిస్తూ ఏడువేల ఇళ్ల రాజీవ్ నగర్‌ను మంజూరు చేయటమే కాకుండా ఆయనే స్వతహాగా శంకుస్థాపన చేసారన్నారు. ముఖ్యమంత్రి సేవలు అనిర్వచనీయం: డాక్టర్‌వైయస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గం అంటే కాదనక, లేదనకనిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు.ఈ ప్రాంతంపై ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం ఇక్కడ 25వేల ఇళ్ల నిర్మాణానికి ఆయనే హాజరై శంకుస్థాపన చేసారన్నారు.ఇక ఆలయాలకు సంబంధించి ప్రత్యేక నిధులు కోరినపుడు కాదనకుండా మంజూరు చేస్తున్నారని వివరించారు. ప్రస్తు తం తాము శంకుస్థాపన చేసిన శ్రీ 'గ్రంథాలయానికి' నిధులు కోరిన వెంటనే రూ.1.2కోట్లు మంజూరు చేసారని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో గ్రంధాలయం 30 సంవత్సరాలు పరిపాలించిన కుటుంబం పరిపాలనలో తిరుగులేని నాయకుడుగా వెలుగొందారు. కానీ తాను ప్రాతినిద్యం వహించే శ్రీకాళహస్తిలో గ్రంధాలయం అద్దె భవనాల్లో, ఇరుకు గదుల్లో నిర్వహిస్తుంటే పట్టించుకోలేదని కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఒక్క మాటతో రూ.1.2కోటి ప్రత్యేక నిధులు మంజూరు చేసారంటే ఈ ప్రాంతంపై ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు.దాంతో శాశ్వత భవనాలు నిర్మాణానికి స్థలం వివాదం ఉండేదని అందరికి అందుబాటులో ఉంటుందని విద్యార్థులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని పంచాయతీరాజ్ అతిధి గృహం పక్కనే ఏర్పాటు చేసామన్నారు. భావితరాలకుఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించి ఇక్కడ అన్ని రకాల పీరియాడికల్స్ ఏర్పాటుచేస్తున్నామని వివరించారు.పుణ్యక్షేత్రంలోని గ్రంధాలయంలో శ్రీకాళహస్తి చరిత్ర, ఆలయానికి సంబంధించిన ప్రాధ్యాత కల్గిన గ్రంధాలను అందుబాటులో ఉంచుతామని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరుజిల్లా గ్రంధాలయ చైర్మెన్ మధుబాల పాల్గొన్నారు.కార్యక్రమాల్లో గుమ్మడి బాలకృష్ణ, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, శెట్టిపల్లి సురేష్, తొట్టంబేడు నాయకుడు ఉన్నవాసు దేవనాయుడు, వడ్లతాంగళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చిట్టివేలుజయగోపాల్, గోరా తదితరులు హాజరయ్యారు.



:గ్రంధాలయానికి భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

# పలు రైళ్ల రద్దు మరికొన్ని పాక్షిక రద్దు

గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 12 ప్రభాతవార్త: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం అనుసంధాన, సాంకేతిక పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయగా మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. ఈ మార్గంలోని గజ్జెలకొండ-తర్లుపాడు స్టేషన్ల మధ్య పూర్తైన 25 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గాన్ని భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే సాంకేతిక పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల నిర్వహణకు ఈ నెల 19 వరకు అంతరాయం ఏర్పడింది. గుంటూరు-ద్రోణాచలం మధ్య తిరిగే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 19 వరకు ద్రోణాచలం-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17227ను ఈ నెల 20 వరకు రద్దు చేశారు.

# రాష్ట్ర సరిహద్దు గ్రామం ముక్త్యాలలో పీఠాధిపతులు శ్రీనారాయణతీర్థ స్వాముల పరమ పదోత్సవం

**జగ్గయ్యపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రా-తెలంగాణా రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎన్‌టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామంలో బుధవారం వజినేపల్లి ధవళగిరి శ్రీబదరీనారాయణస్వామి పీఠాధిపతులు శ్రీనారాయనతీర్థ స్వాముల వారి పరమ పదోత్సవాన్ని పండితులు, అర్చకులు, భక్తులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గత నెల 30వ తేదీన శ్రీమన్నారాయణ సాయిధ్యాన్ని పొందిన సందర్భంగా శ్రీబదరినారాయణ స్వామి ఆలయ ప్రతినిధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తుబృందం గత మూడు రోజులుగా ఉత్తర క్రతువుల కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా కొనసాగించారు. తెలంగాణాలోని కోదాడ పట్టణానికి చెందిన చైతన్యస్వామి ఆధ్వర్యంలో 13 మంది పండిత బృంద పంచసూక్తులు, విష్ణు సహ స్రనామ పారాయణచేసి మహదాశీర్వచనం చేశారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు ఆలయం సమీపంలోని వారి బృందావనానికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు.



శ్రీనారాయనతీర్థ స్వాముల వారి పరమ పదోత్సవంలో పండితులు, అర్చకులు

# భావితరాలకు ఆదర్శ ప్రాయుడు కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్

## - గ్రామ స్థాయి నుంచి కమ్యూనిస్టుల బలం పెరగాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్



నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

**అనంతపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త బ్యూరో:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు కమ్యునిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ భావితరాలకు ఆదర్శప్రాయుడని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గం రూరల్ పరిధిలోని సమతాగ్రామం వద్ద కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ 34వ వర్థంతి కార్యక్రమాన్ని స్థానిక నాయకులు నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్‌తోపాటు సీనియర్ నాయకులు ఎమ్.వి.రమణ, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, విశాలాంధ్ర బుక్ హౌస్ మాజీ మేనేజర్ ఈశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కామ్రేడ్ ఐదుకల్లు సదాశివన్ స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ సదాశివన్ 50 ఏళ్ల క్రితం నడిపిన ఉద్యమ ఫలితంగానే అనంతలో పాతూరు రాణి నగర్ ఏర్పాటు జరిగిందని ఏకకాలంలో 500ల మందికి ఇళ్ల నివేధ పట్టాలు పంపిణీ చేయించారని గుర్తు చేశ్వారు. స్వాతంత్ర్య సమరయోధులు జాతిపిత మహాత్మాగాంధీ, పప్పూరు రామాచార్యులు, కల్లూరు సుబ్బారావు ప్రోద్భలంతో కామ్రేడ్ సదాశివన్ జాతీయోద్యమంలో పాల్గొన్నారన్నారు. ఉప్పు సత్యగ్రహం సమయంలో పోలీసుల లాఠీలను సైతం లెక్క చేయకుండా బళ్ళారిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని జైలుకు సైతం వెళ్లారన్నారు. విజయవాడలో జరగనున్న సిపిఐ 24వ జాతీయ మహా సభలకు పార్టీ శ్రేణులు తరలి రావాలన్నారు. 13న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. 10వేల మంది రెడ్ షర్ట్ వాలెంటీర్లు కవాతు నిర్వహిస్తారని బహిరంగ సభకు లక్షలాది మంది హాజరు కానున్నారని తెలిపారు. ఈ నెల 14 నుంచి 18 వరకు జాతీయ మహా సభలు జరుగుతాయని దేశ విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి వందల మంది కమ్యునిస్టు నేతలు హాజరు కాబోతున్నారన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమ్యునిస్టుల బలం పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు వైఎల్ రామాంజినేయులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వన్నారెడ ఇడ, రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎస్.నాగరాజు, శ్రీకాంత్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి, రాప్తాడు మండల కార్యదర్శిలు రమేష్, రవీంద్ర, నియోజకవర్గ నాయకులు చలపతి, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉమా మహేష్, వెంకట్‌నారాయణ, మండల నాయకులు శ్రీజాములు, ఎర్రపోతన్న, జి.పి.ఓబులేస్, అక్కులప్ప, నరసింహులు, నల్లప్ప, ఆదెప్ప, పాండు, విజయ్, మౌలాలి, నారప్ప, రెడ్డప్ప, మహేంద్ర, సురేష్, అప్పిరెడ్డి, రవి, బాషా తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు, పెన్షన్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదు

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఎస్‌కు మెమొరాండం

## రాష్ట్ర జెఏసి అమరావతి నాయకులు బొప్పరాజు, వైవీరావు

**సచివాలయం. అక్టోబర్ 12. ప్రభాతవార్త:** ఉద్యోగులకు కనీసం జీతాలు, పెన్షన్లు కూడా ప్రతి నెల సకాలంలో కాలంలో ఇచ్చే పరిస్థితి లేదని ఏపీ జెఏసీ అమరావతి నాయకులు బొప్పరాజు మరియు వైవీరావు అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మని సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏపీ జెఏసీ నాయకులు మెమోరాండం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు రావలసిన పాత మూడు డిఏలకు ఉత్తర్వులు ఇచ్చినా నేటికి చెల్లించకపోవడం, కొత్తగా 2022 జనవరి మరియు ఏప్రిల్ డిఏలుపై నేటికి ఉత్తర్వులు ఇవ్వకపోవడం, పిఆర్‌సి ఎరియర్స్ ఇప్పటికీ చెల్లించక పోవడంతో పాటు కనీసం జీతాలు, పెన్షన్లు కూడా ప్రతి నెల సకాలంలో కాలంలో ఇచ్చే పరిస్థితి లేనందున ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీ జెఏసీ అమరావతి నాయకులు సీఎస్‌ను కోరారు. డిఏ బకాయిలు ప్రభుత్వం చెల్లించక పోగా, మాకు డిఏ ఎరియర్స్ చెల్లించినట్లే భావించి 2020-21, 2021-22 రెండు సంవత్సరాలలో వరుసగా మా నుండి ఇన్‌కంటాక్స్ వసూలు చేయడం బాధకరం అన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు 01-04-2020 నుండి 31-12-2021 వరకు ఎన్‌క్యాష్‌మెంట్ ఎరన్డ్ లీవ్ (ఈఈఎల్) డిఫరెన్స్ అమౌంట్‌ను వెంటనే చెల్లించాలన్నారు. 11వ పిఆర్‌సి రికమండేషన్ ప్రకారం ఆయా కేడర్‌ల స్కేల్స్‌ను అనవాయితీ ప్రకారం అన్ని శాఖలకు వెంటనే పంపించాలి. ఇదే విషయాన్ని మంత్రుల కమిటీ సమావేశంలో కూడా తెలియ చేసినప్పటికి నేటికి ఏ ఒక్క శాఖకు కొత్త పిఆర్‌సి ప్రకారం వారి స్కేల్ పంపలేదు. కనుక తక్షణమే అన్నీ శాఖలకు పంపాలని కోరారు. అలవెన్స్‌లపై నేటికి ఎలాంటి ఉత్తర్వులు మంజూరు చేయనందున ఉద్యోగులు అవి కోల్పేయే పరిస్థితులు వచ్చాయన్నారు. ఉద్యోగుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ జెఏసీ అమరావతి నాయకులు బొప్పరాజు మరియు వైవీరావు కోరారు. సిఎస్‌ను కలిసిన వారిలో ఏపీ జేఏసి అమరావతి రాష్ట్ర కోశాధికారి వివి మురళీకృష్ణ నాయుడు, గుంటూరు జిల్లా చైర్మన్ కె.సంగీతరావు, లేబర్ ఆఫీసర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కిషోర్ కుమార్, ఏపిఆర్‌ఎస్‌ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార పంపిణీలో ప్రమాణాలు పాటించాలి

## ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందించాలి

### రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి




**ప్రభాతవార్త, విశాఖపట్నం:** జాతీయ ఆహార భద్రత చట్టాన్ని మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కెఎస్ విశ్వనాథన్‌తో కలిసి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల సంబంధిత శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార కమిషనర్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా పోషక విలువలు కలిగిన ఆహారం అందిస్తున్నామన్నారు. పేదలు, విద్యార్థులు, గర్భిణిలకు ఆహార భద్రత కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిర్ధేశించిన ప్రమాణాల మేరకు అందాలని అన్నారు. ఈ విషయమై రెండు రోజులుగా విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ గోదాములు తనిఖీ చేశామన్నారు. పిల్లల జ్ఞాపకశక్తి, ఆరోగ్యాన్ని మరింత పెంపొందించేందుకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఫోర్టిఫైడ్ రైస్ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో ఈ బియ్యాన్ని అందిస్తున్నామని, త్వరలోనే రాష్ట్రమంతా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కును అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. మొబైల్ రేషన్ వాహనాల ద్వారా అందిస్తున్న బియ్యంకు బదులుగా డబ్బు పంపిణీ వంటి అవకతవకలకు పాల్పడినట్టయితే సంబంధిత రేషన్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ అధికారులు అంగవ్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ ఆహారభద్రత చట్టం 2013 అమలుకు అధికారులు కృషి చేయాలని, కమిషన్ చైర్మన్ క్షేత్రస్థాయి తనిఖీలలో గుర్తించిన లోటుపాట్లను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే సరిచేసుకోవాలన్నారు. సమావేశంలో ఆహార కమిషన్ మెంబర్ కాంతారావు, స్టేట్ ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పి. సురేష్, విశాఖపట్నం డిఎస్ఓ సూర్యప్రకాష్‌రావు, అనకాపల్లి జిల్లా డిఎస్ఓ కెవిఎల్ ఎన్ ప్రసాద్, విశాఖ డీఈవో చంద్రకళ, అనకాపల్లి డీఈవో రామలింగేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, పౌరసరఫరాల శాఖ డిఎం., విశాఖపట్నం ఐ. రాజేశ్వరి, డిఎం అనకాపల్లి శ్రీలత, ఈడీ బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, ఎంఈఓ లు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను వీడని పక్షంలో ఉద్యమం ఉధృతం

## - రైల్వే మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** దీర్ఘకాలిక కార్మిక సమస్యల పరిష్కారం విషయంలో రైల్వే యాజమాన్యం అవలంభిస్తున్న నిర్లక్ష్యవ వ్యతిరేక ధోరణిని వీడని పక్షంలో రైల్వే కార్మిక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకలు పేర్కొన్నారు. అఃల భారత రైల్వే కార్మిక సమాఖ్య ఇచ్చినపిలుపు మేరకు బుధవారం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం ఎదుట ఉపవాస దీక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శిలు సుదర్శనరాజు, విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాస్‌శర్మ, సహాయ కార్యదర్శిలు మస్తాన్‌వలీ, గౌస్, బాషా తదితరులు మాట్లాడుతూ.. నూతన పెన్షన్ పథకాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కోవిడ్-19 ని ఆసరా చేసుకుని స్తంభింపజేసిన కరువు భత్యాన్ని చెల్లించాలని, గుర్తింపు కలిగిన కార్మిక సంఘాల సమ్మతితో సెల్యూట్ విధానాన్ని ఖరారు చేయాలని, భద్రతా విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టలను భర్తీ చేయాలని, అలాగే డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై కారుణ్య నియామకాలు భర్తీ, ఇంటర్ రైల్వే రిక్వెస్ట్ బదిలీలు వంటి తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, యూనియన్ మహిళా ప్రతినిధులు అశ్విని, డివిజన్ పరిధిలోని అన్ని బ్రాంచిలో నుంచి అధిక సంఖ్యలో రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సభను ఉద్దేశించి మాట్లాడుతున్న యూనియన్ అధ్యక్ష కార్యదర్శిలు సుదర్శన రాజు, విజయ్‌కుమార్‌లు



ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి బుధవారం సాయంత్రం విశాఖ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు, మహిళా నాయకులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, దేవస్థానాల ఛైర్మన్లు, సభ్యులు తదితరులు ఆయనకు స్వాగతం పలికిన వారిలో వున్నారు.
(ప్రభాతవార్త-విశాఖపట్నం)



# విశాఖపై కాలకూట విషం చిమ్ముతున్నారు

### ఎంపి విజయసాయిరెడ్డి



ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించినప్పటి నుంచి తెలుగుదేశం అధినేత చంద్రబాబు, కులమీడియా కాలకూట విషం చిమ్ముతున్నారని వైఎస్ఆర్‌సిపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మండిపడ్డారు. పలు అంశాలపై ఆయన సోషల్ మీడియా వేదికగా బుధవారం స్పందించారు. తెలుగుదేశం పార్టీ అనుకుల మీడియా విశాఖ నగరం సముద్రపు కోతకు గురై అదృశ్యం అవుతుందని ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసిన విషయాని్న గుర్తుచేశారు. విశాఖ నగరంలో భూ ఆక్రమణలంటూ పెయిడ్ ఆర్టిస్టులతో కొత్త కథలు చెబుతోందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. చంద్రబాబు ఉత్తరాంధ్ర అభివృద్ధి కాకుడదని కేవలం ఆ అమరావతి 24 గ్రామాలే అభివృద్ధి చెందాలని బలంగా కోరుకుంటున్నారని చెప్పారు. ప్రతిపక్ష నేత చం ద్రబాబు నాయుడు ఆయన అనుకూల మీడియా ఒక అబద్దాన్ని వెయిసార్లు చెప్పినా అబద్ధమే కాని, అని నిజం ఎప్పటికీ కాదని మిగతా10లో



న్యాయపరమైన చిక్కులు తొలగిన వెంటనే
విశాఖ నుంచి పాలన
అమరావతి రైతుల అభివృద్ధిని కోరుకుంటున్నాం
విశాఖ గర్జనకు మా పూర్తి మద్దతు
ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ
సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

# వికేంద్రీకరణతోనే ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి

విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

వికేంద్రీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. వికేంద్రీకరణపై న్యాయపరమైన చికుక్కలు తొలగిన తక్షణం విశాఖ నుంచి పరిపాలనను ప్రారంభిస్తామని ఆయన వివరించారు. బుధవారం సాయంత్రం ప్రభుత్వ అతిథి గృహంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. విశాఖపట్నం, కర్నూల్‌తో పాటు అమరావతిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెస్తామని పేర్కొన్నారు. విశాఖ రాజధానిగా ఉండకూడదని, ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందకూడదన్న ఉద్దేశంతో ఈ ప్రాంతానికి దండయాత్రగా వస్తున్న రైతులకు శాంతియుత నిరసన తెలియజేయాలని ఈ ప్రాంత వాసులకు సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. అమరావతి శాసన రాజధానిగా వుంటుందని ఆ ప్రాంతాన్ని కూడా పూర్తిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. వికేంద్రీకరణకు మద్దతుగా నాన్ పొలిటికల్ జేఏసీ చేపడుతున్న కార్యక్రమాలకు తాము మద్దతు తెలియజేస్తున్నామన్నారు. జేఏసీ ఏ కార్యక్రమం చేపట్టినా... తాము భాగస్వామ్యమవుతామని వివరించారు. జేఏసీ ముఖ్యనాయకులతో గురువారం సమావేశమవుతామని ఆయన చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజలు తమను నమ్మారని, అందువలన విశాఖ గర్జన విజయవంతమయ్యే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పారిశ్రామిక అభివృద్ధి చేశాం కబట్టి, ఈ ప్రాంత ప్రజల మద్దతును తాము కోరుకుంటున్నామని పేర్కొన్నారు. అమరావతిపై కొంతమంది ఎందుకు అంత ప్రేమ చూపిస్తున్నారో ప్రజలు ఇప్పటికే గమనించారని వివరించారు. ఐదేళ్ళ పాటు అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడు అమరావతిలో శాశ్వత రాజధానిని నిర్మించలేకపోయారని, ఆర్థిక వనరులను కూడా సక్రమంగా వినియోగించుకోలేకపోయారని మిగతా10లో

# డిసెంబరు 21న 1.50లక్షల టిడ్కో గృహాలు పంపిణీ

### ఎపి టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ వెల్లడి



ప్రభాతవార్త, విశాఖపట్నం

డిసెంబరు 21న లక్షా యాభై వేల టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయనున్నట్టు ఏపి టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ వెల్లడించారు. బుధవారం జీవీఎంసీ పరిధిలోని 13 లే అవుట్‌లో ఈనెల 21,22 తేదీల్లో నగరంలో 11 మురికివాడల్లో నిర్మించిన గృహాలతోపాటు పరవాడ, అగనంపూడిలో లే అవుట్‌లో నిర్మించిన గృహాలకు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడో ్క గృహాలను లబ్ధిదారులకు మంత్రులు ఆదిమూలపు సురేష్, గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో అందిస్తామన్నారు. ఛైర్మన్ పలు ప్రాంతాలు పరిశీలించి రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్‌తోపాటు విషయాలపై చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు లక్ష్యాన్ని నెరవేర్చడానికి అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిసెంబరు నాటికి దబ్బందలో 1920 గృహాలను, అనకాపల్లి సత్యనారా యణ పురంలో 2000 గృహాలను లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. దీనికి సంబంధించి ఆయా కాలనీలో మౌలిక సదుపాయాలను మిగతా10లో

# ఉత్తరాంధ్ర ప్రజలు బాబుకు ఉపయోగపడ్డారు

### -ఈప్రాంతం ప్రజలకు చంద్రబాబు చేసిందేమి లేదు -బాబు మీడియా.. విశాఖ ఉద్యమానికి అడ్డుపడద్దు
### -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం(అల్లిపురం), అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలు బాబుకు ఉపయోగపడ్డారు తప్ప, ఈ ప్రాంత ప్రజలకు చంద్రబాబు నాయుడు చేసిందేమీ లేదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. స్థానిక సర్క్యూట్ హౌస్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయనమాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలు విశాఖను రాజధానిగా కోరుకోవడం లేదని పచ్చపార్టీ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎంత బాధ వచ్చినా బయటకు చెప్పుకోరని తమకు ఫలానాది కావలని కూడా కోరుకోరని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇక్కడ ప్రజల దుస్థితిని గమనించి ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేయడానికి విశాక పరిపాలన రాజధానిగా చేస్తున్నారని ఆయన అన్నారు. 14ఏళ్లపాటు ముఖ ్యమంత్రి గా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర అభివృద్ధి మీద ఎప్పుడైనా దృష్టి సారించరా విద్యార్థులు ఉద్యోగాలు, మహిళలు తదితర వర్గాలు ఉద్యమస్ఫూర్తితో విశాఖ గర్జనకు మద్దతు తెలుపుతూ ఉంటే దాన్ని చూసి భయపడి ఉద్యమాన్ని పక్కదోవ పట్టించేందుకు చంద్రబాబునాయుడు తన అనుకూల మీడియాతో అబద్ధపు వార్తలు వండి వడి ్డస్తున్నారని అమర్నాథ్ వ్యాఖ్యానించారు.ఆయన దిన ప్రతిక ప్రస్థానంవిశాఖ నుంచి ప్రారంభమైందని అదే పత్రిక ఇప్పుడు విశాఖ అభివృద్ధి పై విషం కక్కుతోందని ఆయన అన్నారు. దీనితోపాటు మరికొన్ని పత్రికలు కూడా ఉత్తరాంధ్ర ప్రగతికి మోకాలడ్డు తున్నాయని, దయచేసి ఈ



పత్రికకులు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను దెబ్బ తీయవద్దని అమర్నాథ్ చేతులు జోడించి అభ్యర్థించారు. 14ఏళ ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పట్లేదు కానీ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలో ఏం చేశారని మమ్మల్ని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని అమర్‌నాథ్ అన్నారు. గడిచిన ఎన్నికల్లో విశాఖ ప్రజలు తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపారని, ఆ విశ్వాసం కూడా లేకుండా ఆ ప్రాంత ప్రజల ఆకాంక్షలు దెబ్బతీసే విధంగా చంద్రబాబునాయుడు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. దయచేసి మిగతా10లో

## విశాఖలో ఇమెరిస్ ప్రాంతీయ పరిశోధన అభివృద్ధి కేంద్రం



అల్లిపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లాలో ఒక ప్రాంతీయ పరిశోధన అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఇమెరిస్ ఉందని ఫ్రాన్స్ రాయబారి ఇమ్మాన్యుయేల్ లెనైన్ అన్నారు. పరిశ్రమల కోసం ఖనిజ ఆధారిత సె ్పషాలిటీ సొల్యూషన్లలో అగ్రగామిగా ఉన్న ఎమెరిస్ విశాఖ లో ఏర్పాటు చేసిన తయారీ కర్మాగారం ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రం భారతదేశంలో నిర్ధిష్ట కస్టమర్ మాండేట్ల కోసం స్థానిక ఉత్పత్తుల అభివృద్ధి సృజనాత్మకతలకు మద్దతు ఇస్తుందన్నారు. అతర్జాతీయ సాంకేతిక, ఉత్పాదక ప్రమాణాలకు అనుగుణంగా కంపెనీ ఉత్పత్తుల నాణ్యతను పెంచడానికి కూడా ఈ కేంద్రం ఉపయోపడుతుందని ఇమెరిస్ ఆశిస్తోందన్నారు. ఇక్కడ ఉన్నవారిలో 95శాతం కంటే ఎక్కువ మంది ఉద్యోగాలు ఏపీ స్థానికులేనని వీరిలో 100మంది ఫుల్ టైమ్ ఉద్యోగుల, మరో 100మంది కాంట్రాక్టుర్లు ఉన్నారన్నారు. స్థానిక మార్కెట్ల కోసం ఎక్కువ అవసరమైన ఉత్పత్తులను మిగతా10లో

# సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీచేసిన మేయర్ గొలగాని

విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

సచివాలయ కార్యదర్శులు నిబద్ధతతో పనిచేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం జోన్-8 పరిధి 98వ వార్డులోని సింహాచలం, 530వ సచివాలయాన్ని ఆకస్మికంగా ఆమె తనిఖీచేశారు. ఈ సందర్భంగా కార్యదర్శుల హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీలను మేయర్ పరిశీలించారు. అనంతరం మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకే పాలన అందించాలనే ఉద్దేశంతో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారన్నారు. అటువంటి సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.



ప్రజలు ఎంతో నమ్మకంతో పనులపై సచివాలయాలకు వస్తారని, వారిని చిరునవ్వుతో స్వాగతించాలని సూచించారు. 'డయల్ మిగతా10లో

# ఆహార పంపిణీలో ప్రమాణాలు పాటించాలి

### ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందించాలి
### రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి



ప్రభాతవార్త, విశాఖపట్నం

జాతీయ ఆహార భద్రత చట్టాన్ని మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం కల్టెరేట్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కెెస్ విశ్వనాథన్‌తో కలిసి మిగతా10లో

# రక్తహీనత గల పిల్లలు, గర్భిణులను గుర్తించాలి

### డీవార్మింగ్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులందరికి చేయాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున



ప్రభాతవార్త, విశాఖపట్నం

రక్తహీనత గల పిల్లలు, గర్భిణులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో పిల్లల్లో రక్త మిగతా10లో

## గంగవరం పోర్టులో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



11లో



## జన విశ్వాసం ద్వారా కొలువుదీరిన ప్రభుత్వం మాది

రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

వార్త 11లో



# అవంతి కళాశాలలో జిన్నా సినిమా బృందం హల్‌చల్



11లో

# భవిత కోసం ఉద్యమిద్దాం.. విశాఖ కోసం గర్జిద్దాం



11లో

# వికేంద్రీకరణపై వినూత్న ప్రచారం



నక్కపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఒక రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు అనే నినాదంతో మండలంలోని నక్కపల్లి పట్టణ కేంద్రంగా వ్యాపారులు వినూత్న రీతిలో మిగతా10లో

## జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని విశాఖలో బలోపేతం చేస్తాం

### -జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డబ్బేరు కుమార్‌స్వామి



11లో

## స్పందనలో వచ్చిన ఫిర్యాదుపై విచారణ



పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త

స్పందనలో వచ్చిన పిర్యాదుమేరకు ఇఓపిఆర్డి చంద్రశేఖర్ బుధవారం విచారణ చేపట్టారు. పాయకరావుపేట మండలం పెదరామభద్రపురం గ్రామం ఇరిగేషన్కాలువలో పూడికతీతపనులు చేపట్టాలనిఅలాగే శాంటేషన్ చేయించాలంటూ ఇటీవల స్పందనకార్యక్రమంలో పిర్యాదుచేసారు. పూడికపెరిగిపోవడం వలన పంటపొలాలకు సాగునీరు సక్రమంగా అందడంలేదని పిర్యాదులో పేర్కొన్నారు. ఈవిషయంపై విచారణచేపట్టిన ఇఓపిఆర్డి చంద్రశేఖర్ విచారణాంశాలను ఉన్నతాదికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు. అలాగే గ్రామంలో ఎస్డబ్లపిసి షెడ్ పనితీరును పరిశీలించారు. ఈకార్యక్రమంలో శ్రీరామపురంకార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

## డ్రైనేజీ నిర్మించండి.. ముంపు నుంచి కాపాడండి

**నేషనల్ హైవే అథారిటీ దృష్టికి సమస్యను తీసుకువెళ్ళిన వైసీపీ నాయకులు.. కాలనీవాసులు**



పాయకరావుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త

డ్రేనేజీ నిర్మించి తమకాల నీవాసులను ముంపుబారినుండి కాపాడాలని నేషనల్హైవే ఆధారిటీకి బుధవారం నాలుగుకాలనీలకు చెందిన నాయకులు వైసీపీ నాయకులు గూటూరుశ్రీనివాస్ కునమన్యను విన్నవించారు. సమస్యకు సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాయకరావుపేటలోని జాతీయరహదారికి ఆనుకుని ఇందిరాకాలనీ, అంభేద్కర్కాలనీ, రాజీవ్కాలనీ, దుర్గాకాలనీలు ఉన్నాయి. సుమారు 10ఏళ్ళక్రితం జాతీయరహదారి నాలుగులైన్లరోడ్డుగా విస్తరణ చేసినప్పుడు రోడ్డుప్రక్కనే నివశిస్తున్న వారికి వర్షంనీటివల్లఎటువంటి ఇబ్బంది లేకుండా డ్రేనేజీ నిర్మించారు. అయితే అప్పట్లో ఈనాలుగు కాలనీలకుచెందిన వారికి ఎలాంటి డ్రేనేజీ నిర్మించకుండా హైవే ఆధారిటీవాళ్ళు వదిలేసారు. దీంతోఅప్పటినుండి వర్షంనీరు వచ్చినప్పుడల్లా జాతీయరహదారిమీద ఉన్న నీరంతా ఈకాలనీల్లోనికిచేరడంతో కాలనీలు తరచుగా మునిగిపోతున్నాయి. ఈవిషయాన్ని పలుమార్లు హైవే ఆధారిటీదృష్టికి తీసుకువెళ్ళారు. అయినా హైవే ఆధారిటీవాళ్ళు సమస్యను పరిష్కరించకుండానిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కాగా ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఈనాలుగు కాలనీల్లోనికినీరు విపరీతంగా చేరి కాలనీలు ముంపుకు గురయ్యాయి. ఈవిషయాన్ని కాలనీవాసులు వైసీపీనాయకులు పెదపాటిమేఘరంజన్, వార్డు సభ్యులు తాటిపాకలోవరాజు, అధికారపార్టీకి చెందిన వైసీపీనాయకులు గూటూరుశ్రీనివాస్ తదితరుల దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో వైసీపీనాయకులు గూటూరుశ్రీనివాస్ హైవే ఆధారిటీకి చెందిన కొంత మంది సిబ్బందిని పిలిపించిపంచాయితీ ఇఓ చంద్రశేఖర్ సమక్షంలో కాలనీవాసులతో కలసి సమస్యను వివరించారు. అదేవిధంగా డ్రెనేజీనీరు బైటకు పోవడానికి ఏవిధంగా చేస్తే బాగుంటుందో పరిష్కార మార్గం కూడా చెప్పారు. దీంతో హైవే ఆధారిటీ సిబ్బంది సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి అధికారులను ఇక్కడకు తీసుకువస్తామని హామీఇచ్చి వెళ్ళారు. ఈకార్యక్రమంలో వైసీపీనాయకులు పెదపాటి మేఘరంజన్, కేశనకుర్తిసత్తిబాబు, వేమగిరిలక్ష్మణరావు, వార్డుసభ్యులు తాటిపాకలోవరాజు, గారారమేష్, పెదపాటినూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించాలంటూ మత్స్యకారుల ధర్నా



నక్కపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మత్స్యకారుల సొసైటీ భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ నక్కపల్లి మం డల ంఅమలాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు తహసిల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేసి అనంతరం తహసిల్ధారుకు వినతి పత్రం అందచేసారు. ఈసంధర్భంగా నాయకులు మాట్లాడుతూ 1994లో ప్రభుత్వం అమలాపురం గ్రామానికి చెందిన శ్రీకనకమహాలక్ష్మీ సాగరమత్స్య పారిశ్రామిక సహకారసంఘంకి వేంపాడు రెవెన్యూలో సర్వేనెంబర్లు 410/4, 417, 418లలో ఎకరాలు 43-15సెంట్లు భూములు ఇవ్వడం జరిగిందని ఆనాటినుండి ఆభూములను నమ్ముకుని జీవిస్తున్నామని తెలిపారు. అయితేప్రభుత్వం చెన్నై-కారిడార్ పేరుతో భూములు సేకరిస్తున్నారని ఆభూసేకరణ వలన తామంతాభూములు కోల్పోయి ఉపాధికోల్పోతున్నట్లు తెలిపారు. దీని కారణంగా మాభూములకు ప్రభుత్వంనష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. 2016 మార్చి 31వతేదీన ఆనాటికలెక్టర్ భూసేకరప్రభావిత గ్రామాలు రైతులు మత్స్యకారులతో సమావేశం నిర్వహించి నేవీలో భూములు సేకరించినసంధర్భంగా సొసైటీభూములకు నష్టపరిహారం చెల్లించిన విధంగానే ఇక్కడ కూడా సొసైటీభూములకు నష్టపరిహారం చెల్లిస్థామని తెలిపారు. దానిని పరిగణలోనికి తీసుకుని ఈసొసైటీభూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. దీనిపై స్పందించిన తహసిల్ధార్ కలెక్టర్ దృష్టికితీసుకువెళ్ళి న్యాయం చేస్థామని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం జిల్లాకార్యదర్శి ఎంఅప్పలరాజు, మత్స్యకారుల నాయకులు పారాతాతారావు, ఎరుపల్లి అప్పలరాజు, చిట్టిమాని రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లకెన్నాళ్లకు..'పొద్దు'పొడిచె చాన్నాళ్లకు..!

**రోజుల తరువాత 'ఎండ'కాయడంపై ప్రజల ఆనందం**



కొయ్యూరు, అక్టోబర్12, ప్రభాతవార్త

'ఎన్నాళ్లకెన్నాళ్లకెన్నాళ్లకు..ఎన్నెల్లు తిరిగొచ్చె మాకళ్లకు..దొరవంక తెరి సింది తిరునాళ్లకు..నెలవంక పొడి చింది చాన్నాళ్లకూ..' అని అడవి రాముడు సినిమాలో ఓ సినీగేయరచయిత చెప్పిన చందంగా రోజులతరబడి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాల తరువాత ఎట్టకేలకు బుధవారం మండల కేంద్రంలో పూర్తిస్థాయిలో పొద్దు పొడవడంపై స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు. సుమారు గతనెలపదిహేను రోజులనుండి మండలంలో వర్షాలప్రభావంతో అయితేనేమి? తుఫాన్ప్రభావంతో అయితేనేమి? ప్రతిరోజూ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. దీనితో చాలారోజులుగా ప్రజలు పెద్దగా బయటకురాకపోవడంతో బహిరంగప్రదేశాలన్నీ నిర్మాన్యుషంగా మారి పోయాయి. ఇక భవననిర్మాణ, అలాగే ఉపాధి, తదితర కూలీపనులైన కార్మికులు, వ్యవసాయపనులు ఆగిపోవడంతోపాటు పంటలు దెబ్బతింటాయని రైతులు, వ్యాపారాలుసాగక వ్యాపారులు, విధులు సకాలంలో హాజరుకాలేక ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతూవస్తున్నారు. ఒకానొకదశలో మరోక తుఫాన్ రావడంతో విసుగెత్తిపోయారు. ఎట్టకేలకు బుధవారం ఎండకాయడం తో అందరిముఖాల్లో ఆనందం కనిపించినట్టయింది.

## మహాసభలకు రావాలంటూ సిపిఐ ఆహ్వాన పత్రికలు

**ప్రజలకు స్వయంగా పంచిన సిపిఐ జిల్లా కార్యదర్శి 'పొట్టిక'**

కొయ్యూరు, అక్టోబర్12, ప్రభాతవార్త

ఈనెల14నుండి 18వరకు ఐదురో జులపాటు విజయవాడలో నిర్వహించ తలపెట్టిన సిపిఐ 24వ జాతీయమహా సభలకు రావాలంటూ సిపిఐ విస్తృత ప్రచారానికి తెరతీసారు. గతంలో సభలకు జయప్రదం చేయాలంటూ వాల్ పత్రిక ప్రకటన ఇచ్చేవారు. కానీ తాజాగా నిర్వహించ తలపెట్టిన మహాసభల విజయ వంతానికి మాత్రం ఆపార్టీనేతలు ప్రత్యేకంగా సిపిఐకార్యదర్శి రామకృష్ణ పేరిట ఆహ్వాన పత్రికలు తయారు చేయించి వాటిని ప్రతీఒక్కరికి పంపుతూ సభలను జయ ప్రదంచేయాలని కోరడంతో పాటు యావన్మందికూడానాకే పార్టీని ప్రచారం చేస్తున్నారు. ఇందులోభాగంగా బుధవారం అల్లూరి సీతా రామరాజు జిల్లా సిపిఐ కార్యదర్శి పొట్టికసత్యనారాయణ, మండలకార్యదర్శి ఇరువాడదేముడు తదితర నేతలు మండలంలో పలువురికి ఆహ్వానపత్రికలు అందజేసారు.

## కాఫీ రైతులకు దళారీ వ్యవస్థ నుండి విముక్తి కలిగిస్తా

**కాఫీ బోర్డు కార్యాలయాన్ని సందర్శించిన ఎంపి గొడ్డేటి మాధవి**



కొయ్యూరు, అక్టోబర్12, ప్రభాతవార్త

అల్లూరిజిల్లాలోని మినుములూరు సమీపంలో ఉన్న కేంద్రకాఫీబోర్డు కార్యాలయాన్ని బుధవారం అరకుపార్ల మెం టు సభ్యురాలు, కేంద్రకాఫీబోర్డుసభ్యురాలు గొడ్డేటి మాధవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ-అరకుకాఫీపంటకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు ఉన్నప్పటికీ పండించే రైతులకు మాత్రం గిట్టుబాటుధర లేదన్నారు. కాఫీపంటకు గిట్టుబాటుధర వచ్చేలా తనవంతు కృషిచేస్తానన్నారు. మన్యంకాఫీకి మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించి దళారీవ్యవస్థ నుండి రైతులకు విముక్తి కలిగించడమే లక్ష్యంగా పాటుపడతానన్నారు. రైతులు సంతలో దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆమె సూచించారు. అటుపై రైతులతో ఎంపి ముఖాముఖిగా మాట్లాడి, మొక్కలునాటారు. కార్యక్రమంలో కాఫీ బోర్డు డిడి గోష్, ఎడి అశోక్, ఎస్ఎల్ఓ విష్ణు, పలువురు కాఫీరైతులు పాల్గొని ఎంపి, కాఫీబోర్డు సభ్యురాలు మాధవికి తొలుత ఘనస్వాగతం పలికారు.

## గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం



గోపాలపట్నం, అక్టోబరు 12, ప్రభాతవార్తః

ఈ నెల 5 న మేహాద్రిగడ్డ రిజర్వాయర్ కాలువలో గల్లంతయిన యువకుని మృతదేహం బుధవారం లభ్యమయ్యింది. స్థానిక ఆదర్శనగర్కు చెందిన అశోక్(22) స్నానానికి వెళ్ళి గల్లంతయ్యాడు. కార్పెంటర్గా విధులు నిర్వహిస్తున్న అశోక్ తల్లి ఈ మేరకు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసారు. కాగా బుధవారం కాలువ వెలుపలికి తేలిన మృతదేహాన్ని స్థానికులు గమనించి సమాచారమివ్వడంతో పెందుర్తి పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్మార్టమ్ నిమిత్తం కెజిహెచ్కు తరలించారు.

## వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.83 వేల కోట్లు కేటాయింపు**

**రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి -రూ.25వేల కోట్లు రైతు భరోసా చెల్లింపులు -సిఎం ఆదేశాలు మేరకు జిల్లాల పర్యటన**

**రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.నాగిరెడ్డి**

పాడేరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త



రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని రైతుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయానుబంధాలకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవినాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో వ్యవసాయానుబంధ రంగాల అధికారులు, గిరిజన రైతులతో వ్యవసాయాభివృద్ధిపై ముఖాముఖి చర్చా కార్యక్రమం నిర్వహించి రైతుల అభిప్రాయాలను సేకరణ చేసారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ వ్యావసాయానుబంధ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం 83 వేల కోట్ల రూపాయాలను కేటాయించిదన్నారు. రైతు భరోసా కింద రైతులకు 25వేల కోట్ల రూపాయలు చెల్లించందన్నారు. రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయం వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని వైస్ చైర్మన్ నాగిరెడ్డి తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటింటికీ ప్రభుత్వం పథకాలు చేరుతున్నాయన్నారు. విదేశాల్లో సైతం ఈ క్రాప్ బుకింగ్పై చర్చ జరుగుతుందన్నారు. వైఎస్ సర్కార్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 96 శాతం పూర్తి చేసిందన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలు, పాలసీలపైఅవగాహన ఉండాలని అన్నారు. కాఫీని ఉపాధి పథకంలో అనుసంధాలనం చేయడానికి ముఖ్యమంత్రి దృష్టికితీసుకువెళతానని ఆయన అన్నారు. రాష్ట్రంలో పసుపు కొనుగోలుచేస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రాధాన్యతారంగాలకు బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేయడానికి కృషి చేస్తామన్నారు. గిరిజనరైతులకు పంట రుణాలు అందించడానికి బ్యాంకర్లతో చర్చించాలని డిపిఎంను ఆదేశించారు. ప్రభుత్వ పాలసీలు, రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయం, ఉద్యానవనపద్దతులు ఈక్రాప్ పంటల బీమాపై చర్చించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి మాట్లాడుతూ లెమెన్ గ్రాస్ సాగును ఏజెన్సీలో ప్రోత్సాయించాలని, అధిక దిగుబడులు సాధించడానికి గిరిజన రైతులకు ఉత్తమ సేవలు అందించాలని వ్యవసాయ అధికారులను ఎంపి మాధవి సూచించారు. రైతు సంక్షేమానికి రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపి మాధవి పిలుపు నిచ్చారు. రైతు భరోసా ప్రోత్సాహకాలను వ్యవసాయ పనులకు వినియోగించాలన్నారు. నూతన పంటల సాగును వ్యవసాయ శాఖప్రోత్సాయించాలన్నారు. శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ రైతులకు రాయితీలపై వ్యవసాయ రుణాలు అందించాలన్నారు. రాజ్మా విత్తనాలు, యిక్కుళ్లు, సోయా విత్తనాలు పూర్తి స్థాయిలో సరఫరా చేయాలన్నారు. సబ్సీడీపై గిరిజనులకు పాడిపశువులకు పంపిణీ చేయాలని చైర్పర్సన్ సుభద్ర సూచించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీలో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత భవన నిర్మాణాలమాధిరిగా చెక్ డ్యామ్ నిర్మాణాలు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలనిఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచించారు. మిరియాలు సాగు రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. మిరియాలు నూనె తీత మిల్లులు ఏర్పాటు చేస్తే రైతులకు మంచి లాభాలు వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో ఈ ఏడాది 4300 క్వింటాళ్లరాజ్మావిత్తనాలు రైతులకు పంపిణీచేసారని ఎమ్మెల్యే తెలిపారు. గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన వనతోటలుపెంచాలని భ్యాగలక్ష్మి అన్నారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ వ్యవసాయ అధారిత పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. పాడేరు, అరకువ్యాలీలో శీతల గిడ్డంగులు నెలకొల్పితే గిరిజన రైతులకు మంచి గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఏజెన్సీలో అపారమైన జలసంపద ఉన్నాయని చెక్ డ్యామ్ల నిర్మాణాలు చేపడితే రైతులకు సాగునీరు అందించాలన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలుఅందించడానికి బ్యాంకులు ముందుకురావడంలేదని ఎమ్మెల్యే పాల్గుణ అన్నారు. జిసిసి చైర్పర్సన్ శోభా స్వాతిరాణి మాట్లాడుతూ 2010లో 30 క్వింటాళ్ల పసుపు జిసిసి ద్వారా కొనుగోలు చేసామన్నారు. మూడు సంవత్సరాలకు సరిపడే పసుపు నిల్వలు ఉన్నాయని ఆమె తెలిపారు. కాఫీ రైతులకు గత ఏడాది63 లక్షల రుణాలు అందించామని చైర్పర్సన్ శోభా స్వాతిరాణి తెలిపారు. ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు మాట్లాడుతూ 36 కోట్ల రూపాయల వ్యవయంతో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసామని చైర్మన్ బుల్లిబాబు తెలిపారు. వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించడానికి రైతులకు సస్యరక్షణ పద్దతులపై అవగాహన కల్పించాలని చైర్మన్ బుల్లిబాబు సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి, సబ్కలెక్టర్ వి.అబిషేక్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్బిఎస్నంద్, వ్యవసాయ మిషన్ సభ్యులు జె.రామారావు, జిల్లా వ్యవసాయ సలహాబోర్డు చైర్పర్సన్ సరస్వతి, డిసిఎంఎస్ చైర్పర్సన్ పి.చిన్నతల్లి, డిసిసిబి చైర్పర్సన్ సిహెచ్ అనిత, 11 మండలాల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, కాఫీ అధికారులు రైతులు పాల్గొన్నారు. సమావేశంలో గిరిజనరైతుల అభిప్రాయాలను సేకరించారు. 13 మంది రైతులు వారి అభిప్రాయాలను తెలియజేసారు. అలాగే గిరిజన రైతులు ఎదుర్కోంటున్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువెళ్లారు. రాగులు, సామలు, కొర్రలు, జొన్నలు వంటి చిరుధాన్యాలసాగులను ప్రోత్సాయించాలని వ్యవసాయ రంగానికి ఉపాధి హామీ పథకం అనుసందానం చేయాలని రైతు సీదరి మంగ్లన్నదొర అభిప్రాయం వ్యక్తం చేసారు. కాల్వల్లో పూడిక తీతపనులు చేపట్టాలని, చెక్డ్యాంలు నిర్మించి రైతులకు సాగు నీరు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, జాతీయ రహదారి నిర్మాణం వలన రైతులు పంట భూములను నష్టపోతున్నారని ప్రత్యామ్నాయ ఆలోచనచేయాలని, జిల్లా కలెక్టర్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని గిరిజన సమస్యలపై స్పంది స్తున్నారని జిల్లా కలెక్టర్ను మరో రెండేళ్లు ఇక్కడే ఉండాలని రైతులు మజ్జి రామలింగం, సర్పంచ్ సీదరి రాంబాబు విజ్ఞప్తి చేసారు.



## రక్తదారం మహాభాగ్యం..ప్రాణాలకు రక్ష

**ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి, సబ్‌కలెక్టర్ వి.అభిషేక్**

పాడేరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త:



అపత్ సమయంలో అండగా నిలిచి ప్రాణాల రక్షణకు ఉపయోగపడే రక్తదానం చేయడం మహాభాగ్యమని పాడేరు సబ్కలెక్టర్, ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కాఫీ హౌస్లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినరక్తదాన శిబిరాన్ని ఇన్చార్జి పిఒ, సబ్కలెక్టర్ అభిషేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ 17 సంవత్సరాలు నిండిన ఆరోగ్య వంతులైన ప్రతీ ఒక్కరూ రక్తం దానం చేయవచ్చని దానం చేసిన రక్తం కొద్దిరోజుల్లోనే తిరిగిచేరుతుందని ఇన్చార్జి పిఒ అభిషేక్ తెలిపారు. దానం చేఇసనరకత దానం చేసిన రక్తం అత్యవసర సమయాల్లో వేరోకరికి ఉపయోగపడి ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తదానంతో ప్రాణదానం చేయడం అదృష్టంగా బావించాలన్నారు. అదేవిధంగా రక్త దానం చేయడం వలన హానీకరమైన ఇనుము నిల్వలను తగ్గించుకోవచ్చని గు ండెపోటు వచ్చే ప్రమాదం, క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందన్నారు. కాలేయం ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు మూడు నుండి 6 నెలలు దాటిన తర్వాతతిరిగి రక్తదానం చేయవచ్చన్నారు. సేకరించిన రక్తం విశాఖ కెజిహెచ్లో స్క్రీనింగ్ చేయించి పాడేరులో నిల్వఉంచడం జరుగుతుందని అవసరమైనవారికి అందించడం జరుగుతుందని ఇన్చార్జి పిఒ అభిషేక్ స్పష్టం చేసారు. ఈ రక్తదాన శిబిరంలో రెడ్క్రాస్ వైస్ చైర్మన్ ఎస్.గంగ రాజు, కార్యదర్శి ఈశ్వరరావు, రోశాధికారి టి.అప్పారావు, కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, సభ్యులు సూర్యా రావు, లోహితాస్, జిల్లా ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ కె.కృష్ణారావు, పాడేరు మండల తాహాశీల్దార్ వంజంగి త్రినాధ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.




## దొంగతనాలకు పాల్పడిన కాకర రవికుమార్ అరెస్టు

**రూ.52వేలు నగదు, మూడున్నర తులాలు బంగారు అభరణాలు స్వాధీనం**

**-పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్**

పాడేరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త:



ఆరు చోట్ల దొంగతనాలకు పాల్పడిన పాడేరు మండలం చింతలవీధి గ్రామానికి చెందిన కాకర రవికుమార్(24) అరెస్టు చేసి రూ.52 వేల రూపాయలు నగదును, మూడున్నర తులాలు బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నామని పాడేరు పోలీస్ సర్కిల్ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో సిఐ సుధాకర్ దొంగతనానికి సంబందించిన వివరాలను తెలియజేసారు. పాడేరు మండలం చింతలవీధి గ్రామానికి చెందిన కాకర రవికుమార్ (24) అనే యువకుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి కోడిపందాలు, చిత్తులాటకు బానిసై పాడేరు, హుకుంపేట మండలాల్లో పలు దొంగతనాలకు పాల్పడ్డాడని సిఐ తెలిపారు. ఇళ్లల్లో ఉదయాన్నే విధులు నిర్వాహాణకోసమే వివిద పనులు నిమిత్తం ఇంటికి తాళాలు వేసి ఆ తాళం చెవులను ఇంటి ప్రదేశాల్లో ఉంచే ఇళ్లను లక్ష్యంగా పెట్టుకుని వారు లేని సమయంలో ఇంట్లో చొరబడి నగదు, బంగారం అభరణాలను చింతలవీధికి చెందిన కాకర రవికుమార్ చోరీలకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు. పాడేరు, హుకుంపేట మండలాల్లో ఆరు చోట్ల దొంగతనాలకు పాల్పడినట్టు సిఐ తెలిపారు. 2021 సంవత్సరం సెప్టెంబర్ మొదటి వారంలో ఆర్టీసి కాంప్లెక్సు వద్ద ఒక మహిళా వద్ద పర్సులో 23 వేల రూపాయలు నగదును రవికుమార్ దొంగిలించాడని అలాగే 2022 సంవత్సరం మార్చి నెల మూడో వారంలో పాడేరు పట్టణం గుడివాడ ప్రాంతం మషీదు వెనుక ఉన్న ఒక ఇంట్లో 1లక్షా 50 వేల రూపాయలు, బంగారం చైన్, ఉంగరం, లాకెట్ను దొంగిలించాడని సిఐ తెలిపారు. అలాగే 2022 మార్చి నెల నాలుగో వారంలో మధ్యాహ్నం చింతలవీది గ్రామం భీమసింగిలో ఒక ఇంట్లో రెండు జతల చెవి దిద్దులు, మూడు చిన్నఉంగరాలు దొంగిలించాడన్నారు. 2022 ఆగస్టు నెల మూడె వారంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో సుంద్రుపుట్టు లో ఒక ఇంట్లో 10 వేల రూపాయలు, రెండు పాస్ పుస్తకాలు దొంగిలించాడన్నారు. 2022 సంవత్సరం సెప్టెంబర్ 24వ తేదీన మధ్యాహ్నం హుకుంపేట గ్రామంలో ఒక ఇంట్లో ఒక జత చెవి దిద్దులు, 10 వేల రూపాయలు నగదును, అలాగే లోచలిపట్టు గ్రామంలో ఒక ఇంట్లో రెండు చైన్లు మరియు మట్టి డిబ్బీలను దొంగతనానికి కాకర రవికుమార్ పాల్పడ్డాడని సిఐ సుధాకర్ వివరించారు. అయితే కాకర రవికుమార్ దొంగిలించిన బంగారు ఆభరణాలు విక్రయించడానికి పాడేరు వస్తున్నట్టు ముందస్తు సమాచారం అందట ంతో పాడేరు పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, క్రైం సిబ్బంది వెళ్లి నిందితుడ్ని అరెస్టు చేసి యువకుడు వద్ద ఉన్న52 వేలరూపాయలు నగదు, బంగారు అభరణాలు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్టు సిఐ సుధాకర్ తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన యువకుడ్ని పట్టుకుని అరెస్టు చేసిన పాడేరు ఎస్ఐ లక్ష్మణరావుకు, క్రైం హెడ్కానిస్టేబుల్స్ నాగేశ్వరరావు, కనకరాజు, కానిస్టేబుల్ వరప్రసాద్లకు సిఐ సుధాకర్ నగదు బహుమతిని అందజేసారు.

## విశాఖ గర్జన నేపథ్యంలో పోలీసుల సమావేశం

**ర్యాలీ జరిగే రూట్ మ్యాప్ పరిశీలించిన సీపీ శ్రీకాంత్**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మందస్తు చర్యలపై చర్చ**




(విశాఖ ప్రైమ్ ప్రభాత వార్త)

విశాఖనగరంలో ఈ నెల 15 న జరగనున్న విశాఖ గర్జనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకొనే మందస్తు చర్యలపై పోలీష్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు బుధవారం సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో శాంతి భద్రతలు, ట్రాఫిక్, క్రైమ్, ఎస్.బి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ర్యాలీ జరిగే రూట్ మ్యాప్ను పూర్తిగా పరిశీలించారు. నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను సూచించారు. సభ జరిగే ప్రదేశం వి.ఐ.పిల రాక, వాహనాల పార్కింగ్ , ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణ అవసరమయ్యే సిబ్బంది, సభ ప్రశాంతముగా జరిగడానికి అవసరమైన పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో శాంతి భద్రతలు డిసిపి సునీల్ సుమిత్ గరుడ్, క్రైమ్స్ డి.సి.పి జి నాగన్న, అడ్మిన్ ఎ.డి.సిపి. ఎం ఆర్ కే. రాజు ఎస్.బి ఎ.డిసి.పి కే ఆనంద రెడ్డి, క్రైమ్ ఎ.డి.సి.పి.డి గంగాధర్, ఎఆర్ ఎ.డి.సి.పి కే సుబ్రహ్మణ్యం, ఏ.సి.పి.లు, సి.ఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న 72 గంటల భాషా వాలంటీర్ల నిరాహార దీక్షలు

**గిరిజన సంఘం దీక్షకు మద్దతు**

పాడేరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త



ఆదివాసీ మాతృభాషా వాలంటీర్లను రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట చేపట్టిన 72 గంటల నిరాహారదీక్ష బుధవారం కూడా కోనసాగింది. ఈ దీక్షా శిబిరానికి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలిక లక్కు హాజరై దీక్షలకు గిరిజన సంఘం పూర్తి మద్దతు తెలియజేస్తుందని లక్కు ప్రకటించారు. మన భాష మన సాంస్కృతిని కాపాడుకోవలసిన బాధ్యతెంతో ఉందన్నారు. భాషతో బోధించే వాలంటీర్ల విద్యాభివృద్ధికి ఎంతో ముఖ్యమన్నారు. మాతృభాషా వాలంటీర్లు వలన పాఠశాలల్లో డ్రాపౌట్స్ లేకుండా ఉందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి వారిని రెన్యూవల్ చేయాలని అలాగే పెండింగ్ ఉన్న బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని జిల్లా అధ్యక్షులు పాలిక లక్కు డిమాండ్ చేసారు.

## టాటా టెక్నాలజీ సంస్థలో 61 మందికి టెక్నికల్ అసిస్టెంట్లుగా ఉద్యోగాలు

పాడేరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త:




గిరిపజన ప్రాంతంలోని యువత పై చదువులు చదువుకున్నప్పటికీ సరైన మార్గ దర్శకం, నైపుణ్యత లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారని వీరందరికీ కూడా స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రేరణ అనే కార్యక్రమం ద్వారా వివిద రకాలు శిక్షణలు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్కుమార్ పేర్కొన్నారు. బుధవారం అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ప్రాంగణంలో గిరిజన యువతులకు టాటా టెక్నాలజీస్ సంస్థ నందు టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగాల నియామకం కొరకు ఎంపిక ప్రకృయ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రశాంత్ ఎడ్యూకేషన్ సొసైటీ వారి సహకారంతో ప్రేరణ కార్యక్రమం ద్వారా అల్లూరి జిల్లాలోగల అన్ని మండలాల్లో అర్హులైన గిరిజనయువతుల కోసం విస్తృతంగా ఉద్యోగ అవకాశాలను వివరిస్తూ పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లు ద్వారా అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఉద్యోగాలు నిమిత్తం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఉద్యోగ నియామక ప్రకృయకు జి.మాడుగుల, పాడేరు, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు, డుంబ్రిగుడ, అరకు, అనంతగిరి మండలాల నుంచి 185 మంది హాజరుకాగా ఇందులో 61 మందిని టాటా టెక్నాలజీసంస్థటెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగాల్లో ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన వీరందరికీ కూడా ప్రశాంతి విద్యాసంస్థలు అచ్యుతాపురం లో 7 రోజులు శిక్షణ కల్పించి అనంతరం ఉద్యోగాలకు పంపనున్నామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హాజరై ప్రేరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాడేరు సర్కిల్ఇన్స్పెక్టర్ బి.సుధాకర్, టాటా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## భాషా వాలంటీర్లు సమస్యలు పరిష్కారానికి కృషి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ**

పాడేరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త:



భాషా వాలంటీర్ల సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ ఇచ్చారు. పాడేరు ఐటిడిఎ ముందు భాషా వాలంటీర్లు చేస్తున్న నిరాహారదీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ , ఐటిడిఎ పిఒప్రభుత్వానికి లేఖ రాసారని లేఖ ప్రతిని భాషా వాలంటీర్లకు చూపించారు. నిధులు విడుదలైన వెంటనే భాషా వాలంటీర్ల ఖాతాలకు జమ చేస్తామని కలెక్టర్ సుమిత్కుమార్ హామీ ఇచ్చారు.

**దీక్షలకు ఎఐఎస్ఎఫ్ మద్దతు:**-భాషా వాలంటీర్లను రెన్యూవల్ చేయాలని అలాగే బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఐటిడిఎ ఎదుట భాషా వాలంటీర్లు చేపట్టిన 72 గంటల నిరాహారదీక్ష శిబిరాన్ని ఎఐఎస్ఎఫ్జిల్లా కన్వీనర్ రాజశేఖర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా వాలంటీర్ల ను రెన్యూవల్ చేసి వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. భాషా వాలంటీర్లు వలన విద్యాభివృద్ధి చెందనుందన్నారు.

## నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్‌ని పరామర్శించిన ఆడారి ఆనంద్‌కుమార్



అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఇటీవల మూడు రాజధానులు వికేంద్రీకరణకు మద్దతుగా చేపట్టిన బైక్ ర్యాలీలో దురదృష్టవశాస్తు గాయపడి చికిత్స పొందుతున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌ని విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ బుధవారం కలిసి పరామర్శించారు. అనంతరం యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## ఇఆర్‌పి, స్పందన ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించండి

### జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు



విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఇఆర్‌పి, స్పందన, ఏపీ సేవల్లోని ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు, ఇతర అధికార్లతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇఆర్‌పి, స్పందన లోని ఫిర్యాదులతో పాటు ఆయా శాఖలకు సంబంధించి సచివాలయ కార్యదర్శులకు, వారి విధుల పట్ల అవగాహన కలిగి వుండాలని పేర్కొన్నారు. ప్రతి విభాగాధిపతులు ఆయా జోన్లకు సంబంధించి ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, కొన్ని సందర్భాల్లో ఎండార్స్‌మెంట్‌లు పెడుతున్నారు కానీ ఫోటోలు అప్లోడ్ చేయడంలేదని, ఇకపై ఎండార్స్‌మెంట్‌తో పాటు ఫోటోలు కూడా అప్లోడ్ చేయాలన్నారు. జీవీఎంసీ పరిధిలో వున్న 184 ఖాళీగా వున్న వాలంటీర్ల పోస్టులకు సంబంధించి ఆయా నియోజకవర్గం ఎమ్మెల్యేలతో మాట్లాడి వాలంటీర్లను నియమించాలన్నారు. పారిశుధ్య, ట్రేడ్ లైసెన్స్‌లు, పన్నుల వసూలు, యూజర్ ఛార్జీలు, పట్టణ ప్రనాళిక విభాగానికి సంబంధించి పెండింగ్ పనులు, ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తిచేయాలన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శుల్లో ఆయా శాఖకు సంబంధించి జోన్‌కు ఒక్కొక్క కార్యదర్శిని నియమించి, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, మిగిలిన కార్యదర్శులకు అవగాహనా కల్పించే విధంగా పర్యవేక్షించాలన్నారు. ప్రతి కార్యదర్శి మూడు గంటల పాటు తప్పనిసరిగా ఫీల్డ్‌లో వుండాలని కమిషనర్ రాజాబాబు టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు వివరించారు.

## నగరంలో 337 పందుల కాల్చివేత



విశాఖపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

నగరంలో వివిధ ప్రాంతాల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న 337 పందులను బుధవారం కాల్చి వేసినట్టు జీవీఎంసీ సిటీ వెటర్నరీ డాక్టర్ కిషోర్ పేర్కొన్నారు. కమిషనర్ రాజాబాబు ఆదేశాల మేరకు పందుల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టి నట్టు వెల్లడించారు. పర్యావరణానికి, నగర పరిశుభ్రతకు, ప్రజారోగ్యానికి పందులతో తీవ్ర విఘాతం కలుగుతుందని, తిండి కోసం రోడ్లపై వున్న డస్ట్‌బిన్ల లో వున్న వ్యర్థాలను చిందరవందరగా పడివేస్తున్నాయని ఆయన వివరించారు. చిన్న పిల్లలు, ముసలివాళ్ళు వున్న ఇళ్లలో ఆహారం కొరకు జొరబడి వారిని గాయపరుస్తున్నాయన్నారు. పందుల పెంపకం దారులకు ఎన్ని పర్యాయాలు హెచ్చరించినా, నగరానికి దూరంగా తరలించడం లేదని, ఈ కారణంగా ప్రతి జోన్‌లో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి పందులను కాల్చామని డాక్టర్ కిషోర్ పేర్కొన్నారు. జీవీఎంసీ బృందం పందులను నిర్మూలిస్తున్న సమయంలో విధులకు ఆటంకం కలిగించే పందుల పెంపకందారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రాజాబాబు హెచ్చరించారు.

## పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ ఛాప్టర్

### -ప్రజా సంబంధాల బలోపేతానికి 5జి పరిజ్ఞానం -పిఆర్ఎస్ఐ చైర్మన్ డాక్టర్ పిఎల్‌కె మూర్తి




అల్లిపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ప్రజాసంబంధాలను బలోపేతం చేయడంలో సామాజిక మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొత్తగా అందుబాటులోకి రానున్న 5జి పరిజ్ఞానం సోషల్ మీడియాలో విప్లవాత్మక మార్పులకు దారితీయనుందని పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పిఆర్ఎస్ఐ) విశాఖ శాఖ చైర్మన్ డాక్టర్ పిఎల్‌కె మూర్తి పేర్కొన్నారు, స్థానిక దసపల్లా హోటల్‌లో బుధవారం సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్స్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను 98.5శాతం మంది మొబైల్ ద్వారా వినియోగిస్తున్నారని 5జి టెక్నాలజీ రాకతో 2026సంవత్సరం నాటికి భారతదేశంలో స్మార్ట్ ఫోన్‌ల వాడకం 1బిలియన్‌కు చేరనున్నదని ఆయన వెల్లడించారు. ప్రజలకు సత్వర సమాచారాన్ని అధికారి కంగా చేరవేయడంలో సామాజిక మాధ్యమాలుపయోగం ప్రజా సంబంధాల అధికారులకు తప్పనిసరి అవుతోం దన్నారు. పిఆర్ఎస్ఐ దక్షిణ భారత ఉపాధ్యక్షుడు యుఎస్ శర్మ మాట్లాడుతూ ట్విట్టర్ వాడకంలో అమెరికా తరువాతి స్థానంలో భారత్ ఉందన్నారు. ఇన్స్‌స్టాగ్రామ్ వినియోగం ప్రపంచంలో భారత్‌లోనే అధికమని తెలిపారు. సమాజిక మాధ్యమాలను పెద్ద ఎత్తున వినియోగించడం వల్ల సైబర్ నేరాల సంఖ్యదేశంలో పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా సోషల్ మీడియా మార్కెటింగ్ నిపుణుడు డి.ఘనశ్యామ్ సామాజిక మాధ్యమాలను ప్రభావ వంతంగా ప్రజా సంబంధాలకు ఏ విధంగా ఉపయోగించు కోవాలి, ఫేస్ బుక్ వంటివి వినియోగించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈకార్య క్రమంలో పిఆర్ఎస్ఐ కార్యదర్శి ఎమ్‌కెవిఎల్ నరసింహం కోశాధికారి ఎన్ వి నరసింహం వివిధ ప్రభుత్వ రంగ సంస్థల పిఆర్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ పట్టభద్రుల అభ్యర్థిని గాడు చిన్నికుమారి లక్ష్మి గెలిపించండి : మాజీ మంత్రి చినరాజప్ప

అనకాపల్లి, ప్రభాతవార్త




తెలుగుదేశం పార్టీ జిల్లా సమావేశం మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు రింగు రోడ్డులో గల అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ లాలం కాశీనాయుడు, అధ్యక్షతన జరిగి సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా ఇన్చార్జి నిమ్మకాయల చినరాజప్ప పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, చోడవవరం మాడుగుల ఎలమంచిలి నియోజకవర్గాల ఇన్చార్జిలు బత్తుల తాతయ్య బాబు, పివిజి కుమార్, ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామనాయుడుటీడీపీ నాయకుడు లాలం భాస్కరరావు, పైలా ప్రసాదరావు, పాల్గొని ఎమ్మెల్సీ అభ్యర్థిని చిన్ని కుమారిలక్ష్మీ ని పరిచడం చేసి పార్టీ గెలుపుకు అందరూ కృషి చేయాలని ఓటు నమోదు కార్యక్రమం చురుకుగా చేయించాలని ఈ పట్టభద్రులు ఎలక్షన్లో మన పార్టీ అభ్యర్థిని గెలిపించి జగన్మోహన్‌రెడ్డి చెంప చెల్లుమనిపించాలని చదువుకున్న మేధావులందరూ ఆచి చూచి ఈసారి తప్పుచేయకుండా ఈ పట్టభద్రుల ఎలక్షన్ జగన్‌కు గుణపాఠం కావాలని ముఖ్య నాయకులందరూ అన్నారు. తెలుగుదేశం పార్టీ టౌన్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జడీపటీసీలు ఎంపీటీసీలు అనుబంధ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# వికేంద్రీకరణకు మద్దతు ఇవ్వకుంటే చరిత్రహీనులవుతారు

### విశాఖ గర్జన గోడపత్రిక ఆవిష్కరణ -మంత్రి అమర్నాథ్ స్పష్టీకరణ

అల్లిపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన వికేంద్రీకరణకు ఉత్తరాంధ్ర ప్రాంతం నాయకులు జండా అజెండాలను పక్కన పెట్టి మద్దతివ్వాలని ఇందుకు భిన్నంగా వ్యవహరించేవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. నాన్ పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో మూడు రాజధానులకు మద్దతుగా ఈనెల 15వ తేదీన చేపట్టిన విశాఖ గర్జన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికనలు బుధవారం ఆవిష్కరించారు ఈకార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేయానలి 2019 డిసెంబర్ లోనే జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, ఈ విధానాన్ని ముందుకుతీసుకువెళ్లనాయకుండా ప్రతిపక్ష పార్టీలు ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ రాజధానిగా వద్దంటూ అమరావతి రైతులు దండయాత్రగా మనమీదికి రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. భావితరాల భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అమర్నాథ్ పిలుపునిచ్చారు. ఈ ఉద్యమం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు అన్ని ప్రాంతాలకు తెలియజేయాలని ఆయన విజ్ఞాప్తి చేశారు. ఇప్పటికే యువకులు విద్యార్థులు, లాయర్లు, డాక్టర్లు, పారిశ్రామికవేత్తలు రైతులు ఈ ఉద్యమానికి మద్దతుగా వస్తున్నారని అమర్నాథ్ తెలియజేశారు ఈ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని ఆ ఉచ్చులో చిక్కుకోబోమని అమర్నాథ్ చెప్పారు. మాజీ మంత్రి పార్టీ అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ 15న జరిగే విశాఖ గర్జన ఏ వ్యక్తికో ఏ కులానికో సంబంధించినది కాదని,ఇది ఉత్తరాంధ్ర ప్రజల ఆత్మగౌరవ పోరాటమాని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం తాము ఈ పోరాటం చేస్తున్నామని వివిధ పార్టీల నాయకులు ప్రచారం చేస్తున్నారని వారే వచ్చి ఈ ఉద్యమాన్ని భుజాన వేసుకుని లబ్ది అంతా వారే పొందినా మాకు అభ్యంతరం లేదని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగంగా విశాఖ పరిపాలన రాజధాని చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నం చేస్తూ ఉంటే ఎందుకు అడ్డకుంటున్నారని టీడీపీ నేతలు చంద్రబాబు నాయుడిని నిలదీయాల్సిన తీయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునేందుకు విషం చిమ్ముతున్నారని ఆయన ప్రతిపక్ష పార్టీలను విమర్శించారు. జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ లజపతిరాయ్ మాట్లాడుతూ విశాఖ గర్జన ఉద్యమానికి ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని దీనికి మద్దతుగా గ్రామ మండల స్థాయిలో రిలే నిరాహార దీక్షలు కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు. నాన్ పొలిటికల్ జేఏసీ నేతృత్వంలో జరుగుతున్న ఈ ఉద్యమంలో అన్ని పార్టీలు ఆత్మ ప్రబోధం చేసుకొని పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. జేఏసీ వైస్ చైర్మన్ దేవుడు మాస్టార్ మాట్లాడుతూ అన్ని పార్టీలు జెండాలు, అజెండాలు పక్కన పెట్టి వెనకబాటు తనం నుంచి ఉత్తరాంధ్ర బయటపడే విధంగా పోరాటం చేయాని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమానికి మీడియ రంగం వెన్నుదన్నుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. మన ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నింస్తుంటే న్యాయపరంగా రాజకీయంగా అడ్డుకుంటూన్నారని దాన్ని తిప్పికొట్టే విధంగా ఉత్తరాంధ్ర ప్రజలు జగన్మోహన్‌రెడ్డి కి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.



# ఐక్య బీసీ సంఘాల నాయకులు, వివిధ వర్గాలతో సంఘీభావ సమావేశం

### -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్





అల్లిపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

వికేంద్రీకరణ తోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి మూడు రాజధానులకు మద్దతుగా మన విశాఖ మన రాజధాని అనే నినాదంతో ఐక్య బీసీ సంఘాల నాయకులు, వివిధ వర్గాలతో సంఘీభావ సమావేశం ఘనం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ నిర్వహించారు. బుధవారం 58వ వార్డు బీసీ సంఘ నాయకులు గులిగిండల కృష్ణ ఆధ్వర్యంలో 58వ వార్డు పరిధిలో ములగాడ గ్రామంలో వికేంద్రీకరణకు మూడు రాజధానులకు మద్దతుగా వివిధ సంఘాలకు మద్దతు పిలుపుమేరకు వికేంద్రీకరణ కు అనుకూలంగా మన విశాఖ ను పరిపాలన రాజధాని చేయాలనే దృఢ సంకల్పంనకు మద్దతు ప్రకటించిన వివిధ బీసీ సంఘాల నాయకులు సమావేశం లో ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌పాల్గొని అన్ని వర్గాలు సంఘటితమై, అన్ని అర్హతలు కలిగిన మన విశాఖను పరిపాలనా రాజధానిగా కాకుండా దష్ట చతుష్టియం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నకిలీ రైతులు ముసుగులో జరుగుతున్న ఉద్యమాన్నికి వనువిప్పుకలిగించి మన విశాఖ పరిపాలనా రాజధానిగా అన్ని వర్గాలు మద్దతు ప్రకటించి సాగ ఘోష లా విశాఖ గర్జన కార్యక్రమాన్ని ఒక ఉప్పెనల మన విశాఖ మన రాజధాని పాదయాత్ర కార్యక్రమాన్ని ఐక్యమత్యంగా స్వచ్ఛందంగా దిగ్విజయంగా జయప్రదం చేయాలని కోరుతూ వారికి మద్దతుగా సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈకార్యక్రమానికి ఐక్య బీసీ సమైఖ్యనాయకులు గులిగిండల కృష్ణ కార్పొరేటర్ గులిగిండల లావణ్య మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారయణ, పుర్రె సురేష్, పిల్ల కన్నబాబు, ఉద్దా భాస్కరరావు గాలి సన్యాసిరావు, ఏదూరి అప్పలస్వామి రేవళ్ల సత్యనారాయణ, పొట్టి మూర్తి కృష్ణ అప్పారావు, సూర్యారావు, కారాడ రాము, పెద్దడా వెంకటరమణ, చంద్రరావు,అప్పలకొండ, భూపతి మహిళా నాయకులు తోనంగి వెంకటరమణ, సుబ్బలక్ష్మి, మసేనమ్మ చుక్క వరలక్ష్మి, పెద్ద ఎత్తున బడుగు లహీన వర్గాల ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని కి సంఘీభావం ప్రకటించడం జరిగింది.

## ఉన్నత శిఖరాలు చేరాలంటే విద్య అవసరం : శ్రీకాంత్

మాడుగుల, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఉన్నత శిఖరాలు చేరాలంటే విద్య చాలా అవసరమని స్వచ్ఛంద సంస్థ స్కాలర్‌షిప్ ప్రతినిధి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. చాలా మంది విద్యార్థులు ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడి ఉండడం చేత తక్కువ చదువులకే పరిమితమైపోతున్నారు. తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందుల మూలంగా పిల్లలను ఆపై చదువులు చదివించలేకపోతున్నారని ఒక కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చదువు ఒక్కటే మార్గమని గుర్తించి సృజన వాణి స్వచ్ఛంద సంస్థ చదువుపై ఆసక్తి ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి సృజనవాణి స్కాలర్‌షిప్ కార్యక్రమం ద్వారా విశాఖపట్నం ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, డిప్లొమా, నర్సింగ్ సోషల్ వెల్ఫేర్ బిఇడి, డిఇడి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలను గత కొన్ని సంవత్సరాలుగా అందించడం జరుగుతుంది. ప్రతీ సం. 280 మందికి పైగా విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందిస్తున్నారు. దీనిలో భాగంగా గత మూడు సం. నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతవిద్యార్థులను ఉపకార వేతనాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, డిప్లొమా, నర్సింగ్, సోషల్ వెల్ఫేర్ కోర్సులలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ నెల 20వ తేదీ లోగా సంస్థ వెబ్‌సైట్ స్కాలర్ షిప్ సృజనవాణి ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులను ప్రతిభ, ఆర్థిక ఇబ్బందుల ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని చెగ్ ఇండియా సీఎస్ఆర్ పథకం ద్వారా ఈ ఆర్థిక సాయం అందజేసినట్టు చెప్పారు. చదువుపై ఆసక్తి కలిగిన ప్రతీ విద్యార్థి వారి వివరాలను తెలియపరచాలని మరిన్ని వివరాలకు సృజన స్వచ్ఛంద సంస్థను సంప్రదించవలసిందిగా ప్రతినిధి శ్రీకాంత్ కోరారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్,
విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 94925 08516, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వి5 ఆగ్రో ఫుడ్స్ (అకౌంట్ నెం.10564015010096 & 10567015010089 & 10567011000490 & 10567121000212 & 10567201000293) (ప్రొప్రయిటర్:శ్రీమతి సిహెచ్.లక్ష్మి, భర్త: సిహెచ్.ఎస్.ఆర్.సి.మూర్తి)** ఫ్లాట్ నెం.503, డి.నెం.14-37-18/4, ఎంపైర్ ఎస్టేట్స్, గోఖలే రోడ్డు, మహారాణిపేట, విశాఖపట్నం-530002, **హామీదారు: శ్రీ బి.సూరిబాబు,** తండ్రి: బి.అప్పారావు, డి.నెం.54-11-23/1, భాను నగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం. **డిమాండ్ నోటీసు తేది.12-04-2021, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.2,81,84,619.38 పై.** (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఒక లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయల ముప్ఫై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).

| బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 28-10-2022, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/- |
|---|---|

**ఇ -వేలం తేది మరియు సమయం : 29-10-2022 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| **ఆస్తి నెం.1: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 27-08-2021 : శ్రీ భజన సూరిబాబు, తండ్రి: బి.అప్పారావు గారి పేరున గల ఆస్తి: 1)** విశాఖపట్నం, మద్దిలపాలెం, భాను నగర్, ఫ్లాటు నెం.23, పాత వార్డు నెం.25ఎ, కొత్త వార్డు నెం.10, పట్టా నెం.30 & 35, సర్వే నెం.44/5లోని 44.44 చ॥గ॥లు లేదా 37.157 చ॥మీ॥ల స్థలం అందు మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.44500/132, డోర్ నెం.54-11-23/1తో గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు. **సేల్ డీడ్ నెం.499/2014 ప్రకారం. హద్దులు: తూర్పు:** సూరిబాబు గారి భూమి, **పడమర:** డోర్ నెం.54-11-23/1తో గల ఇల్లు, **ఉత్తరం:** బి.సూరిబాబు గారి స్థలం తదుపరి జి.దేముడు గారికి చెందిన భవనం, **దక్షిణం:** 30 అ॥ల వెడల్పు రోడ్డు. **2)** విశాఖపట్నం, మద్దిలపాలెం, భాను నగర్, ఫ్లాటు నెం.23, పాత వార్డు నెం.25ఎ, కొత్త వార్డు నెం.10, పట్టా నెం.30 & 35, సర్వే నెం.44/5లోని 28.66 చ॥గ॥లు లేదా 23.96 చ॥మీ॥ల స్థలం అందు మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.44500/132, డోర్ నెం.54-11-23/1తో గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు. **సేల్ డీడ్ నెం.500/2014 (ఐటమ్ నెం.1) ప్రకారం. హద్దులు: తూర్పు:** డా॥అలీ గారి ఉమ్మడి గోడ, **పడమర:** డోర్ నెం.54-11-23/1తో గల ఇల్లు, **ఉత్తరం:** జి.దేముడు గారికి చెందిన భవనం, **దక్షిణం:** 30 అ॥ల వెడల్పు రోడ్డు. **3)** విశాఖపట్నం, మద్దిలపాలెం, భాను నగర్, ఫ్లాటు నెం.23, పాత వార్డు నెం.25ఎ, కొత్త వార్డు నెం.10, పట్టా నెం.30 & 35, సర్వే నెం.44/5లోని 3.33 చ॥గ॥లు లేదా 2.78 చ॥మీ॥ల స్థలం అందు మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.44500/132, డోర్ నెం.54-11-23/1తో గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు. **సేల్ డీడ్ నెం.500/2014 (ఐటమ్ నెం.2) ప్రకారం. హద్దులు: తూర్పు:** ఐటమ్ ఆస్తి మరియు డా॥అలీ గారి ఉమ్మడి గోడ, **పడమర:** డోర్ నెం.54-11-23/1తో గల ఇల్లు, **ఉత్తరం:** జి.దేముడు గారికి చెందిన భవనం, **దక్షిణం:** డోర్ నెం.54-11-23/1తో గల మిగిలిన ఆస్తి. | రూ. 52.10 లక్షలు | రూ. 5.21 లక్షలు |
| **ఆస్తి నెం.2: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి:** విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి ఎల్.పి.నెం.26/2006/విశాఖపట్నం ప్రకారం భీమిలి ప్యారడైజ్ 1 లోని ఫ్లాటు నెం.12తో గల 200 చ॥గ॥లు లేదా 168 చ॥మీ॥ల స్థలం. **సేల్ డీడ్ నెం.9497/2007 ప్రకారం. హద్దులు: తూర్పు:** ఫ్లాటు నెం.13, **పడమర:** ఫ్లాటు నెం.11, **ఉత్తరం:** ఫ్లాటు నెం.3, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 9.75 లక్షలు | రూ. 1.00 లక్షలు |
| **ఆస్తి నెం.3: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి : 1)** విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి యల్‌పి నెం.26/2006/ విశాఖపట్నం ప్రకారం భీమిలి పారడైజ్-1 లోని ఫ్లాట్ నెం.7తోగల 228 చ॥గ॥లు లేదా 191.52 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.9501/2007 ప్రకారం). హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.6, **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఫ్లాట్ నెం.8. | రూ. 11.10 లక్షలు | రూ. 1.11 లక్షలు |
| **2)** విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి యల్‌పి నెం.26/2006/ విశాఖపట్నం ప్రకారం భీమిలి పారడైజ్-1 లోని ఫ్లాట్ నెం.8తోగల 224 చ॥గ॥లు లేదా 188.16 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.9500/2007 ప్రకారం). హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.9, **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.7, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 10.90 లక్షలు | రూ. 1.09 లక్షలు |
| **ఆస్తి నెం.4: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వర రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు ఫ్లాట్ నెం.6తోగల 267 చ॥గ॥లు లేదా 223.24 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.2627/2008 ప్రకారం). హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ఫ్లాట్ నెం.5, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.7, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 11.90 లక్షలు | రూ. 1.19 లక్షలు |
| **ఆస్తి నెం.5: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు ఫ్లాట్ నెం.5తోగల 358 చ॥గ॥లు లేదా 299.32 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.2626/2008 ప్రకారం). హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.6, **పడమర:** పరవాడ-నునపర్తి రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.4, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 16.00 లక్షలు | రూ. 1.60 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**నియమ నిబంధనలు:**

1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.29-10-2022 ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 12-10-2022
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్


# విశాఖ భూములను అమ్ముకోవడానికి వైసీపీ తహతహాలు ఆడుతుంది

### టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు



అనకాపల్లి, ప్రభాతవార్త

విశాఖ భూములను భూములను అమ్ముకోవడానికి వైసీపీ తమతలాడుతుంది అని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్‌రావు మాట్లాడుతూ విశాఖ ఆస్తులు కబ్జా కోసం వైసీపీ రాబందులు విశాఖ పై వాళ్ల కట్టడి చేసి ఉత్తరాంధ్ర అభివృద్ధి ని చేసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నది రాష్ట్రంలోనే రాజకీయ పార్టీలన్నీ మూడు ముక్కలను వ్యతిరేకిస్తున్నాయి ఊరంతా ఒకదారి అన్నట్లుగా జగన్‌మోహన్‌రెడ్డిప్రభుత్వం తయారయింది అన్నారు. వికేంద్రీకరణపై చిత్తశుద్ధి ఉంటే పంచాయితీలు పురపాల సంస్థలకు కేంద్రం ఇచ్చిన 12వందల కోట్లు ఎందుకు దారి మళ్లించారు. అని అధ్యక్షులు ప్రశ్నించారు. విశాఖలో కలెక్టర్ ఆఫీసు, ఎమ్మార్వో కార్యాలయం ఐటిఐ కాలేజ్ సహా 12 ప్రభుత్వాస్తులు కొదవ పెట్టి 25వేల కోట్లు అప్పుతెచ్చారు. మాడుగుల నియోజకవర్గం ఇంచార్జి పివిజికుమార్ ప్రశ్నించారు. జగన్‌రెడ్డికి చోటిస్తే ఉత్తరాంధ్ర ప్రైవేట్ ఆస్తులు కూడా ప్రమాదం తెచ్చి పెట్టుకున్నట్లే వాల్తేరు క్లబ్ వృద్ధాశ్రమం వంటి వాటికి ప్రమాదం తెచ్చుకున్నట్లే శ్రీకాకుళం సాగునీటి కష్టాలు శ్వాశతంగా పరిష్కరించే ఉద్దేశంతో చేపట్టిన వంశధార బహుద అనుసంధానం ప్రాజెక్టును ఎలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగాడ నాగేశ్వర ప్రశ్నించారు. ఏయూ ప్రతిష్టను దిగజార్చారు అని చోడవరం ఇంచార్జి భక్తులు తాతాయ్య బాబు ప్రశ్నించారు. ఋషికొండను బోడి గుండ్ల చేశారు. ఏయూ ప్రతిష్టను దిగజార్చారు. గీతం యూనివర్సిటీ పై దాడులు చేశారు. ఉత్తరాంధ్ర సదరు స్రవంతి పెండింగ్ నిధులు ఇవ్వలేరు రైల్వే జోన్ మెట్రో రైలు ప్రాజెక్టు గాలికి వదిలేసారిని అధ్యక్షులు ప్రశ్నించారు.

# విర్కో డ్రగ్స్‌లో కార్మికుడు అనుమానాస్పద మృతి

**- పరిశ్రమ వద్ద కార్మిక సంఘాల ఆందోళన**




పరవాడ, అక్టోబర్12, ప్రభాతవార్త

ఫార్మాసిటీలో కార్మికుడి అనుమానాస్పద మృతి వివాదాస్పదంగా మారింది. విధి నిర్వాహణలో ఉన్న కార్మికుడు హటాత్తుగా క్రిందపడిపోతే ఆసుపత్రికి తీసుకువెళ్లామని పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు చెప్పిన విషయంపై కార్మిక సంఘాల నాయకులు మృతుని కుటుంభానికి తగిన నష్టపరిహారం చెల్లించాలంటు అందోళనకు దిగిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ఘనటకు సంభందించి పరిశ్రమలో కార్మికులు, పరిశ్రమ గేటు వద్ద ఆందోళన చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు చెప్పిన వివరాలు మేరకు ఫార్మాసిటిలో విర్కో డ్రగ్స్ యూనిట్2 పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న సత్యనారాయణ అనే కార్మికుడు మధ్యాహ్నాం పరిశ్రమలో విధినిర్వాహణలో ఉండగా ఒక్క సారిగా క్రింద పడిపోయాడని తెలిపారు. ఆపస్మారక పరిస్థితికి వెళ్లడంతో తోటి కార్మికులు సత్యనారాయణను వెంటనే అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారని అక్కడకు వెళ్లిన తరువాత సత్యనారాయణ అప్పటికే మృతిచెందాడని డాక్టర్లు తెలిపారని అన్నారు. పరిశ్రమలో కారి ్మకుడు ఆనుమానాస్పదంగా పడిపోవడానికి అక్కడ విషరశాయన వాయువులు విడుదల అయ్యి ఉండవచ్చని వీటి కారణంగానే అతను అక్కడ అపస్మారక స్థితికి చేరుకున్నాడా లేక అక్కడే మృతిచెందితే గుట్టుగా అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారనడం హాస్యస్పదంగా ఉందని అంటున్నారు. సత్యనారాయణ మృతిచెందిన వార్తను అతని కుటుంభ సభ్యులుకు తెలిపి మృతదేహాన్ని లంకెలపాలెంలో ఉంటున్న అతని ఇంటికి తరలించే ఏర్పాట్లు చేసారని అన్నారు. పరిశ్రమలో విధి నిర్వాహణలో ఉన్న కార్మికుడు మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని అంటు తోటి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆందోళన చేస్తె తిరిగి సత్యనారాయణ మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీకి తరలించారని చెప్పారు. ఈ విషయమై పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు మాత్రం కార్మికుడు సత్యనారాయణ గుండెపోటుతో మృతిచెందాడని అంటున్నారు. ఈ ఘనటపై సరైన వివరాలు కూడా బయటివారికి వారు అందించలేకపోయారు. విర్కో పరిశ్రమలో జరిగిన ఈ సంఘటనపై వెంటనే ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్, కాలుష్య నియంత్రణా మండలి, పోలీసు అధికారులు తగిన ధర్యాప్తు జరిపి పరిశ్రమలో విషవాయువులు లీకు అయ్యాయని అంటున్నారని వీటివలనే కార్మికుడు మృతిచెందాడని అంటున్నారని వాస్తవాలు వెలుగులోనికి తీసుకురావాలని సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ అందోళన వ్యక్తం చేసారు. వెంటనే కార్మికుని కుటుంభానికి 50లక్షల నష్టపరిహారం చెల్లించి అతని కుటుంభ సభ్యుల్లో ఒకరికి పరిశ్రమలో శాస్విత ఉపాది కల్పించాలని తాము సిఐటియు తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# వికేంద్రీకరణ కావాలంటూ పరవాడలో ర్యాలీ

పరవాడ, అక్టోబర్12, ప్రభాతవార్త




రాష్ట్రంలో మూడు రాజధానులకు మద్దతుగా వైసిపి ఇచ్చిన పిలుపుతో స్థానిక మండల వైసిపి నాయకులు పరిపాలన వికేంద్రీకరణ కావాలంటు పరవాడలో ర్యాలీ, మానవహారంగా ఏర్పడి మూడు రాజధానులకు అనుకూలంగా నినాదాలు చేసారు. స్థానిక మండల పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల నాయకుల, కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, జెడ్పిటిసి పైల సన్యాసిరాజులు మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి మూడు రాజధానుల అలోచన చాలా మంచిదని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన ఒక ప్రాంతానికి పరిమితం కారాదని అంటు మూడు రాజధానులు ఏర్పడడంతో మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో మండలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మాదక ద్రవ్యాల ముఠా గుట్టు రట్టు

**ఛేదించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు -ముగ్గురు యువకులు అరెస్ట్**

గోపాలపట్నం, అక్టోబరు 12, ప్రభాతవార్త



డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. గోపాలపట్నం పోలీసుల సాయంతో ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఎసిపి ఎ.త్రానాథరావు అందించిన వివరాల మేరకు... పోలీస్ కమీషనరు సిహెచ్.శ్రీకాంత్ ప్రత్యేక ఆదేశాల మేరకు విశాఖలో డ్రగ్స్ కార్యకలాపాలపై నిశితమైన పర్యవేక్షణ చేపడుతున్న టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్స్ పోలీసు సిబ్బంది అందిన సమాచారం మేరకు స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు వద్ద ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. కొత్తపాలెం దరి చంద్ర నగర్‌కు చెందిన మహేష్(23) తనకు గోవాల పరిచయమున్న వ్యక్తి వద్ద నుంచి డిటిసి కొరియర్ ద్వారా సింథటిక్ డ్రగ్‌కు చెందిన 10 ఎల్ఎస్‌డి బ్లాట్స్‌ను రప్పించాడు. వీటిలో అయిదింటిని అమ్మమని తన స్నేహితుడు సాయి కుమార్ రాజు(22)కు అప్పగించాడు. గంజాయి, మత్తు మందులకు అలవాటు పడ్డ వీరిద్దరిపై గతంలో గంజాయి కేసులు వున్నాయి. కాగా సాయికుమార్ ఎంవిపి కాలనీకి చెందిన ప్రణయ్(22)కు విక్రయించాడు. అయితే అంతర్గత సమాచారం ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు పకడ్బంధీ ప్రణాళిక రచించి చాకచక్యంగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుంచి మిగిలి వున్న 3.5 ఎల్ఎస్‌డి బ్లాట్లను, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణ చేపట్టి రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకోవడంలో ఎసిపి త్రినాధరావుతో పాటు నార్కోటిక్స్ ఎస్సై శంకర్రావు, చొరవ చూపించారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోండి : మేడపాటి రవీంద్ర

గాజువాక, అక్టోబర్12, ప్రభాతవార్త



గాజువాక చినగంట్యాడలో అయోధ్య సమావేశ మందిరంలో బీజెపి వివిధ క్షేత్రాల విస్తృత సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదును ప్రతి కార్యకర్త సమయం కేటాయించి విస్తృతంగా నమోదు చేయాలన్నారు. పార్టీ తరుపున ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌ను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. రాష్ట్రంలో బీజేపికి గతంలో కంటే ప్రస్తుతం ఆదరణ ఎక్కువ ఉందన్నారు. టీడీపీ, వైసీపీ, సీపీఐ, సీపీఎం ప్రజలు నమ్మడం లేదన్నారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్, విశాఖ విమానాశ్రయం అడ్వైజర్ కమిటీ మెంబర్ కరణంరెడ్డి నర్సింగరావు, నాయకులు సిరసపల్లి నూకరాజు, దీసకొండ కృష్ణంరాజు, పాలిమేర శ్రీను, డా.శేషుప్రసాద్, రోహిణి, పావని, గీతాసింగ్, పుష్పలత, భువనేశ్వరి, నాగేశ్వరరావు, అప్పలరాజు, తాతారావు, అప్పారావు, సోంబాబు, లాయర్ ఈశ్వరరావు, సత్తిబాబు, శ్రీరామ్మూర్తి, కృష్ణ, వాసు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# డాక్‌యార్డ్ అధికారులకు గీతం ఎండిపి

రుషికొండ అక్టోబర్ 12, ప్రభాతవార్త

నేవల్ డాక్‌యార్డ్ అధికారులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌పై నాలుగు రోజుల మేనేజ్‌మెంట్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎమ్‌డిపి) బుధవారం ప్రారంభం అయింది విశాఖలోని నేవల్ డాక్‌యార్డ్ అధికారులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ సీనియర్ ప్రొఫెసర్ వి ఆదినారాయణరావు మాట్లాడుతూ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌కు పారిశ్రామిక రంగంలో గల ప్రాధాన్యత ను వివరించారు. నిర్దిష్ట సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే అందుకు తగ్గ సమగ్ర అవగాహన సమయ పాలన అవసరమన్నారు. కార్యక్రమం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎమ్ఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా కార్పొరేట్ రంగంలోని వారికి వివిధ పరిశ్రమల నిపుణులను పంపడం పైగా మేనేజ్‌మెంట్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నేవల్ డాక్‌యార్డ్ లోని వివిధ విభాగాలలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా విధులు నిర్వహిస్తున్నా వారి అవసరాలకు తగిన విధంగా ఎం డి పి శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు.



# వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి

**మన విశాఖ మన రాజధాని అనేనినాదంతో ఐక్య కాపునాడు నాయకుల సంఘీభావ సమావేశం**

గాజువాక, అక్టోబర్12, ప్రభాతవార్త



జీవీఎంసీ 59వ వార్డు ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలో విశాఖ పశ్చిమనియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాలు మేరకు వికేంద్రీకరణకు, మూడు రాజధానులకు మద్దతుగా 59వ వార్డు కాపునాడు ఐక్యవేదిక పిలుపు మేరకు వికేంద్రీకరణకు అనుకూలంగా మన విశాఖను పరిపాలన రాజధాని చేయాలనే దృఢసంకల్పంనకు మద్దతు ప్రకటించిన వివిధ పార్టీ నాయకులు సమావేశంలో ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ, వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్ పాల్గొని అన్ని వర్గాలు సంఘటితమై, అన్ని అర్హతలు కలిగిన మన విశాఖను పరిపాలనా రాజధానిగా కాకుండా దుష్టపన్నాగం ఆధ్వర్యంలో జరుగుతున్న నకిలీ రైతుల ముసుగులో జరుగుతున్న ఉద్యమానికి కనువిప్పు కలిగించి విశాఖ పరిపాలనా రాజధానిగా అన్ని వర్గాలు మద్దతు ప్రకటించి సాగర ఘోషలా విశాఖ గర్జన కార్యక్రమాన్ని ఒక ఉప్పెనలా మన విశాఖ మన రాజధాని పాదయాత్ర కార్యక్రమాన్ని ఐక్యమత్యంగా స్వచ్ఛందంగా దిగ్విజయంగా జయప్రదం చేయాలని కోరుతూ వారికి మద్దతుగా పార్టీలకు అతీతంగా సంఘీభావం ప్రకటించడం జరిగింది. కార్యక్రమంలో కాపు సమైక్య నాయకులు బలరాం, రేవళ్ల సత్యనారాయణ, గణపతి, మదన్ మోహన్, రామనాయుడు, రాజు, అప్పలరాజు, గిరి, కోరాడ శ్రీను, సత్యనారాయణ, అర్జున్, కావళ్ల అప్పారావు, అమరావతి, గునపర్తు తదితరులు పాల్గొని కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించారు.

# విశాఖ గర్జనను విజయవంతం చేయండి : గుడివాడ అనూష లతీష్

గాజువాక, అక్టోబర్12, ప్రభాతవార్త



మూడు రాజధానుల వికేంద్రీకరణకు మద్దతుగా జేఏసీ 15వ తేదీన చేపడుతున్న విశాఖ గర్జన జయప్రదం చేయడానికి 68వ వార్డు నాయకులు, కార్యకర్తలతో గుడివాడ అప్పన్న కళ్యాణమండపంలో బుధవారం సమావేశమయ్యారు. ముఖ్య అతిథిగా హాజరయిన వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్, వార్డు ఇంచార్జి గుడివాడ లతీష్‌లు మాట్లాడుతూ విశాఖ గర్జనకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

# మూడు రాజధానులకు మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం

గాజువాక, అక్టోబర్12, ప్రభాతవార్త



బీసీ రోడ్డు టీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద మూడు రాజధానులు మద్దతుగా అలాగే విశాఖపట్నం క్యాపిటల్ రాజధానిగా మద్దతుగా జేఏసీ కన్వీనర్ కొత్తపల్లి వర్మరాజు, అలాగే రఘు రాం, జేఏసీ ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం జేఏసీ ఆధ్వర్యంలో రాజధాని మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం మేధావులు, డాక్టర్లు, న్యాయవాదులు, క్రైస్తవమతపెద్దలు, ముస్లీం మత పెద్దలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, ఇండస్ట్రీస్‌లో పనిచేస్తున్న కార్మికులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విశాఖపట్నం క్యాపిటల్ రాజధాని కావాలి ఉత్తరాంధ్ర అభివృద్ధి జరగాలని ప్రతీ ఒక్కరు కూడా తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక మంచి ఆలోచనతో ఉత్తరంధ్ర శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం అభివృద్ధి చెందాలని ఈ యొక్క విశాఖపట్నం క్యాపిటల్ రాజధాని వల్ల అన్ని సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అలాగే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ముందు చూపుతో ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందని అన్నారు. దానిని దండయాత్ర పేరుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి అడ్డుకోవడానికి ప్రతిపక్ష పార్టీలు లేనిపోని రాద్ధాంతం చేయడం కుళ్ళు కుతంత్రం వ్యవహరిస్తున్నారని దాన్ని విశాఖ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు పంచకర్ల రమేష్‌బాబు, తిప్పల గురుమూర్తిరెడ్డి, జేఏసీ నాయకులు కొత్తపల్లివర్మరాజు, రఘురామ్, తిప్పల దేవన్‌రెడ్డి, తిప్పల వంశీరెడ్డి, మంత్రి రాజశేఖర్, ఉరుకూటి అప్పారావు, మార్టుపూడి పరదేశి తదితరులు పాల్గొన్నారు.



# సర్వేను అడ్డుకున్న రైతులు

**భూముల జోలికి వస్తే ఊరుకోం -న్యాయం చేయండి - తహాశీల్దార్‌కు వినతి**

నక్కపల్లి, అక్టోబర్12, ప్రభాతవార్త




మండలంలోని చర్చనీయాంశమైన పెద దొడ్డిగల్లు సర్వేనెంబర్ 1 విషయంలో మళ్ళీ ఆందోళనకు దిగే పరిస్థితి చోటుచేసుకుంది. సర్వే నెంబర్ 1లో ఉన్న భూమి విషయం తెలిసినదే. ఈమేరకు ఈ సర్వేనెంబర్ 1విషయమై బుధవారం సర్వేచేసేందుకు మండల సర్వేయర్, వారి బృందం రావడంతో మళ్ళీ సంబంధిత రైతులు ఆందోళనకు దిగారు. ఈ భూములో సర్వే చేయడానికి వీల్లేదంటూ సాగులో ఉన్న రైతులకు నోటీసులు ఇవ్వకుండా ఎందుకు సర్వేకు వచ్చారని అని అంటూ అడ్డుకున్నారు. ఈవిషయమై తహాశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి ఈ సర్వే నెంబర్ 1కు సంబంధించిన కొంతమంది సాగులో ఉన్న రైతులు తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పెదదొడ్డిగల్లు శివారు గ్రామమైన సీతంపాలెం, పెదదొడ్డిగల్లు గ్రామాలకు చెందిన కొంతమంది సర్పంచ్ గొర్ల విజయలక్ష్మి, భర్త నాగఅప్పలరాజులు, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈభూములను సాగుచేస్తున్న సాగుదారుల అనుమతి లేకుండా గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి అండదండలతో అక్రమంగా జిపి చేసుకున్న వ్యక్తికి అండగా ఉంటూ, సర్వేకు సిద్ధపడ్డారని తహాశీల్దార్‌కు వివరించారు. సర్వేనెంబర్ 1 విషయంలో జిపిని రద్దుచేసి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని నాగప్పలరాజు చెప్పారు. ఈ విధమైన గందరగోళం సృష్టించడం వల్ల వాస్తవంగా సాగుదారులు భయాందోళనలు చెందుతున్నారని బుధవారం ఆ మాజీ ప్రజాప్రతినిధి కొంతమంది మనుషులను పెట్టి తుప్పలు నరికించడం చేశారని, ఇదెక్కడి న్యాయమని గొలగాని బాబీ ్జ, గొర్ల రమణ, పెదరమణలు ప్రశ్నించగా, వారిపై దౌర్జన్యంగా వ్యవహరించారని తహాశీల్దార్‌కు వివరించారు. గ్రామంలోని ఉన్న నిరుపేదలకు ఈభూములు తప్ప, వేరే ఆధారం లేదని, పశుపోషణ చేస్తూ వారి కుటుంబాల పోషణ జరుపుకుంటున్నారని, అటువంటి వారిపై దౌర్జన్యం చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారని, పూర్తి స్థాయిలో విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన తహాశీల్దార్ విచారణ చేస్తారని గ్రామస్థులకు తెలిపారు. తహాశీల్దార్‌ను కలసిన వారిలో గొర్ల అప్పలస్వామి, ఎం.సురేష్, ఎం.రత్నం, రామునాయుడు, సీతయ్యతోపాటు పలువురు రైతులు ఉన్నారు.

# విశాఖపై కాలకూట విషం చిమ్ముతున్నారు

7వపేజీ తరువాయి

అన్నారు. అలా ఒక అబద్ధం నిజమౌతుందని అనుకోవడం ఒక భ్రమ అని అన్నారు. ఆ భ్రమలో బతికిన వారికి ఏమైందో చరిత్ర చెబుతోందని అన్నారు. అసలు చరిత్రనే నిషేదిద్దామని అనుకునే వారికి ఒక అర్థం కాదు అంటూ జర్మన్ హిట్లర్, జోసెఫ్ గ్లోబల్స్ ఫోటోల పక్కన చంద్రబాబు ఆయన అనుకుల మీడియా ఫోటోలను పోస్టు చేశారు.

**అవినీతి పరుల గుండెల్లో 14400...**

అనినీతిపై సులభంగా ఫిర్యాదు చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన 14400 మొబైల్ యాప్ విజయవంతమైందని చెప్పారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఏసీబీ అధికారులు నిర్ణీత వ్యవధిలో పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ యాప్ ద్వారా 88శాతం ఫిర్యాదులను ఏసీబీ పరిష్కరించిందని తెలిపారు. అలాగే కాల్ సెంటర్ ద్వారా 94శాతం ఫిర్యాదులను పరిష్కరించిందని పేర్కొన్నారు.

# ఎండిఓ దెందుకూరి పల్లెల్లో పరిశీలన

నక్కపల్లి, అక్టోబర్12, ప్రభాతవార్త



మండలంలోని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఈఓ పిఆర్‌డి వెంకట నారాయణతో కలసి మండలంలోని కాగిత, చినదొడ్డిగల్లు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆ సమయంలో రైతుభరోసా కేంద్రాలను తనిఖీచేసి ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ.కె.వై.సి నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ మేరకు సచివాలయ సేవలు సక్రమంగా ప్రజలకు అందేటట్లు చూడాలని, ఏ ఒక్కరూ నిర్లక్ష్యం ఉంటే క్షమించేది లేదని హెచ్చరించారు. జిల్లా అధికారులు నిరంతర పర్యవేక్షణలో ప్రతీ కార్యక్రమం జరుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని, గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నం అవకుండా, సమస్య తెలిసిన వెంటనే ఆసమస్య పరిష్కారానికి కృషిచేసేటట్లు ఉండాలని సూచించారు. అనంతరం కాగితలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ చేసే కేంద్రాన్ని పరిశీలించి, సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ తీసుకుంటున్న మంచి చొరవపట్ల అభినందించారు. సర్పంచ్‌లు ఈవిధంగా సహకరించడం సచివాలయ సిబ్బందికి ఎంతో ధైర్యమన్నారు. ఆయనతో పాటు కార్యదర్శులు పి.వి.పి.రాజశేఖర్, నర్సింహరావుతోపాటు పలువురు ఉన్నారు.




# వికేంద్రీకరణతోనే ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి

7వపేజీ తరువాయి

వివరించారు. తాత్కాలికమంటూ ఐదేళ్లు కూడా టీడీపీ కాలాయాపన చేసిందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాధ్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాస్, అనకాపల్లి ఎంపీ సత్యవతి, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఇమెరిస్ ప్రాంతీయ పరిశోధన అభివృద్ధి కేంద్రం

7వపేజీ తరువాయి

రూపొందించడంపై దృష్టి సారించడంలో భాగంగా ఇమెరిస్ సంస్థ స్థానికంగా తయారు చేసిన ఉత్పత్తి కాల్షియం అల్యూమినేట్ బైండర్ల ద్వారా మార్కెట్ కోసం తమ ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయమైన సెకార్ శ్రేణి ఉత్పత్తులను విస్తరించిందన్నారు. విశాఖలో పెట్టుబడులు ఉత్పత్తిని ఇమెరిస్ పెంచుతుందన్నారు. రూ. 350కోట్ల కర్మాగారంలో ఉత్పత్తిని 2030నాటికి 50వేల టన్నులకు పెంచే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజలు బాబుకు ఉపయోగపడ్డారు

7వపేజీ తరువాయి

ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్లను హేళన చేయొద్దని చంద్రబాబుకి మంత్రి అమర్నాధ్ హితవు పలికారు. విశాఖ రజధానిగా చేసే అంశంపై మా వాదనలు వినిపిస్తున్నాం మీ వాదనలు కూడా వినిడానికి సిద్ధంగా ఉన్నామని అమర్నాధ్ చంద్రబాబును ఉద్దేశించి అన్నారు.

## డిసెంబరు 21న 1.50 లక్షల టిడ్కో గృహాలు పంపిణీ

7వపేజీ తరువాయి

యుద్ధప్రాతికపదిపై ఏర్పాటు చేస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బయో ఫెన్సింగ్ విధానంలో డిట్కోగృహ సముదాయాల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయమై యూసిడి డిపార్ట్మెంట్, టిడ్కో అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. టిడ్కో గృహాలకు సంబంధించి జీవిఎంసీ కమిషనర్‌తో చర్చించారు. కార్యక్రమంలో టిడ్కో సూపరింటిండెంట్ ఇంజనీర్ నరసింహమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. సుధాకర్, సిఎల్‌టిసి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మేయర్ గొలగాని

7వపేజీ తరువాయి

యువర్ మేయర్', 'స్పందన'ల్లో జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, వార్డు సచివాలయాల స్థాయిలోని సమస్యలు ప్రధాన కార్యాలయం వరకు రాకూడదన్నారు. ప్రధాన సమస్యలైన త్రాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం తదితర మౌళిక వసతులు సచివాలయ స్థాయిలో ఫిర్యాదులు స్వీకరించి, వాటిని 24 గంటల్లో పరిష్కరించాలన్నారు. సచివాలయాల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలపై అధికారులకు సకాలంలో పంపించి, అవి పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 'స్పందన'లో ఫిర్యాదులు అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని కార్యదర్శులను హెచ్చరించారు. కార్యదర్శులు ఫీల్డ్ విజిట్ చేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆమె ఆదేశించారు.

## ఆహార పంపిణీలో ప్రమాణాలు పాటించాలి

7వపేజీ తరువాయి

విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల సంబంధిత శాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార కమిషనర్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా పోషక విలువలు కలిగిన ఆహారం అందిస్తున్నామన్నారు. పేదలు, విద్యార్థులు, గర్భిణిలకు ఆహార భద్రత కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిర్ధేశించిన ప్రమాణాల మేరకు అందాలని అన్నారు. ఈ విషయమై రెండు రోజులుగా విశాఖపట న్నం, అనకాపల్లి జిల్లాలో పృటించి అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ గోదాములు తనిఖీ చేశామన్నారు. పిల్లల జ్ఞాపకశక్తి, ఆరోగ్యాన్ని మరింత పెంపొందించేందుకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఫోర్టిఫైడ్ రైస్ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో ఈ బియ్యాన్ని అందిస్తున్నామని, త్వరలోనే రాష్ట్రమంతా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కును అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. మొబైల్ రేషన్ వాహనాల ద్వారా అందిస్తున్న బియ్యంకు బదులుగా డబ్బు పంపిణీ వంటి అవకతవకలకు పాల్పడినట్టయితే సంబంధిత రేషన్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీ కేంద్రాలను ఎప్పటికపు ్పడు తనిఖీలు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ ఆహారభద్రత చట్టం 2013 అమలుకు అధికారులు కృషి చేయాలని, కమిషన్ చైర్మన్ క్షేత్రస్థాయి తనిఖీలలో గుర్తించిన లోటుపాట్లను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే సరిచేసుకోవాలన్నారు. సమావేశంలో ఆహార కమిషన్ మెంబర్ కాంతారావు, స్టేట్ ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పి. సురేష్, విశాఖపట్నం డిఎస్ఓ సూర్యప్రకాష్‌రావు, అనకాపల్లి జిల్లా డిఎస్ఓ కెవిఎల్ ఎన్ ప్రసాద్, విశాఖ డీఈవో చంద్రకళ, అనకాపల్లి డీఈవో రామలింగేశ్వరరావు, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, పౌరసరఫరాల శాఖ డిఎం.,విశాఖపట్నం ఐ. రాజేశ్వరి, డిఎం అనకాపల్లి శ్రీలత, ఈడీ బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, ఎంఈఓ లు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రక్తహీనత గల పిల్లలు, గర్భిణులకు గుర్తించాలి

7వపేజీ తరువాయి

హీనతపై వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులతో బుధవారం జిల్లాజాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్‌తో కలిసి సమీక్ష జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల వారీగా పాఠశాలలు, అంగన్వాడీ స్కూలు, ఇంటింటి సర్వే చేసి రక్త హీనత గల పిల్లలు, గర్భిణులను గుర్తించి వారికి ఇంజక్షన్లు, మాత్రల పంపిణీకి చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. సంపూర్ణ పోషణ తీసుకుంటున్నారా లేదా తెలుసుకొని తీసుకోకపోతే సంపూర్ణ పోషణ తీసుకునే విధంగా దృష్టి సారించాలన్నారు. బాల్య వివాహాలు, ఎనీమియా, చేతులు శుభ్రం, న్యూట్రీషియన్‌లపై ప్రతీ వారం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలన్నారు. 4,6 వారాల తర్వాత హిమోగ్లోబిన్ పెరిగిందీ లేనిదీ చూడాలన్నారు. డీ వార్మింగ్ శతశాతం చేయాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు స్కూలు పిల్లలందరికీ డీ వార్మింగ్ శతశాతం చేయాలన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ స్కూల్ పిల్లలందరికీ డీ వార్మింగ్ చేయాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. ఈ సమావేశం జిల్లా వైద్య అధికారి విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల ఇన్ చార్జ్ ఆఫీసర్ అండ్ డిఎల్ డిఓ పూర్ణిమాదేవి, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డి. వెంకటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణపై వినూత్న ప్రచారం

7వపేజీ తరువాయి

హోర్డింగ్లను ఏర్పాటు చేశారు. బుధవారం నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఒక పాన్ షాప్ యజమాని ఎల్లేటి సత్యనారాయణ మాజీ సర్పంచ్ తుమ్మకల్పనల ఆధ్వర్యలో ఈ హోర్డింగులను ఏర్పాటు చేశారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా ప్రజల మద్దతు పలికేటట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీ సం రామకృష్ణ మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రజలు ఈ రాజధాని ఏర్పాట్లు వల్ల ప్రధానంగా ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం ఉం డడం వల్ల ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న ఈ గొప్ప నిర్ణయానికి ప్రజలు ముందుండి స్వాగతించాలని కోరారు. అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని వలసల నివారణ అవు తాయని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని రామకృష్ణ అన్నారు. ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ఒక రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు అనే నినాదంతో ముఖ్యమంత్రి వేసే అడుగులకు మన అడుగులుకూడా కలిపి విశాఖ రాజధాని సాధించుకుందామని కోరారు.

## రూరల్ ప్రోగ్రాం కమిటీలో దాసరి, దయ

మాడుగుల అక్టోబర్ 12 ప్రభాతవార్త



జనసేన పార్టీ నియమిస్తున్న అర్బన్ రూరల్ ప్రోగ్రాం కమిటీల నియమకంలో భాగంగా విశాఖ రూరల్ ప్రోగ్రాం కమిటీలో మాడుగుల నియోజవర్గం నుంచి దాసరీ అచ్యుతరావుకు, ఎం సత్తిబాబు యాదవ్‌కు స్థానం కల్పించారు. మొత్తం 22 మంది సభ్యులు గల ఈ కమిటీలు మాడుగులకు స్థానం కల్పించడం పట్ల జనసేన నాయకులు హర్షం చేస్తున్నారు. అధ్యకులు పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్‌కి కల్యాణం శివ శ్రీనివాస్‌రావుకి స్థానిక జనసేన నాయకులు అచ్యుతరావు, దయా యాదవ్ రోబ్బ మహేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## వికేంద్రీకరణకు మద్దతు ఇచ్చిన రౌండ్ టేబుల్ సమావేశం

### జేపీసీ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేయాలని పిలుపు

### -విశాఖ కేంద్రంగా ఏకైక రాజధాని ఉండాలన్నది పలువురీ అభిప్రాయం

చోడవరం అక్టోబర్ 12 ప్రభాతవార్త



రాష్ట్రం అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలంటే వికేంద్రీ కరణ ఏకైక మార్గమని బుధవారం చోడవరంలో జరిగిన జేఏసీ రౌండ్ టేబుల్ సమా వేశం అభిప్రాయపడింది. ఈ మేరకు జేఏసీ ఆధ్వర్యంలో వికేంద్రీకరణ ఉద్యమం ఉధృ తం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. మరికొందరు వక్తలైతే ఏకంగా విశాఖపట్నం రాజధానిగా ఉండాలని తమ అభిప్రాయంగా చెప్పుకొచ్చారు. చోడవరం మాధవ ఫంక్షన్ హాల్‌లో న్యాయవాది డేవిడ్ అధ్యక్షతన ఈ రౌండ్ సమావేశం నిర్వ హించారు. స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్యఅతిథిగా హాజరై వికేంద్రీ కరణ ఆవశ్యకతపై మాట్లాడారు. ఆనాటి స్వతంత్ర ఉద్యమ కాలం నుంచి నెలకొన్న పరిస్థితులు తదుపరి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో అప్పటి నాయకులు, పాలకులు రాష్ట్రానికి చేసిన అన్యా యం, అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం, తదుపరి ఆంధ్ర రాష్ట్రం అవతరించిన తర్వాత నాటి నుంచి విభజన జరిగే వరకు పాలించిన పాలకులంతా హైదరాబాదు కేంద్రంగానే చేసిన అభివృద్ధి ఫలితంగా తెలంగాణ ఉద్యమం ప్రారంభం మరలా రాష్ట్రం విడిపోవడం వంటి అనే విషయాలపై వక్తలు సుదీర్ఘ ప్రసంగాలు చేశారు. ఆనాడు పాలకులందరూ హైదరాబాదునే అభివృద్ధి చేయడం వల్ల మిగిలిన రాష్ట్రమంతా అభివృద్ధికి దూరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లా నేడు అదే పరిస్థితి రాకుండా మరో విభజన జరగకుండా ఉండాలంటే మూడు ప్రాంతాల అభివృద్ధికి వికేంద్రీ కరణ ఎంతో అవసరమని సభ్యులు కొనియాడారు. ముఖ్యంగా విశాఖ పాలన రాజధాని అయితే విశాఖపట్నంతో పాటు వెనుకబడ్డ ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందగలదని అభిప్రాయపడ్డారు. ఉత్తరాంధ్రలో ఎన్నో వనరులు ఉన్నాయని, ముఖ్యంగా పారిశ్రామిక ప్రగతి పర్యాటక ప్రగతి, ధార్మిక ప్రగతి సాధించవచ్చని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సాగర్ తీరం, తూర్పు కనుమలు, దట్టమైన అడవులు, ఎత్తైన కొండలు, గిరిజన సంస్కృతి వంటి ఎన్నో ప్రాంతాలు ఉన్నాయన్నారు. అలాగే రాజధాని నిర్మాణం కోసం అమరావతిలో అప్పటి ప్రభుత్వం సేకరించిన వేలాది ఎకరాలను తిరిగి రైతులకు అప్పగించాలని మరికొందరు సూచించారు. వికేంద్రీకరణతో పాటు ముందుగా రహదారులన్నీ మెరుగుపరచాలని కోరారు. రాజధాని పేరు పాదయాత్ర చేస్తున్న రైతులకు ఆ హక్కు లేదన్నారు. అమరావతి ఒకటే అభివృద్ధి చెందితే సరిపోతుందా అంటూ ప్రశించారు. పాదయాత్ర చేస్తున్న రైతులు తమ సమస్యల కోసం తమ పరిహారం కోసం పోరాటం చేయాలి తప్ప, రియల్ ఎస్టేట్ వ్యాపారం కాదని మండిపడ్డారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ వికేంద్రీకరణకు మద్దతుగా ప్రతి నియోజకవర్గంలోనూ రౌండ్ సమావేశాలు బైక్ ర్యాలీలు జరుగుతున్నాయన్నారు. వికేంద్రీకరణ ఆవశ్యకత గురించి ఆయన మాట్లాడుతూ అనాదిగా ఉత్తరాంధ్ర వెనుకబడి ఉందని ముఖ్యంగా విశాఖ జిల్లా మరింత వెనుకబడి ఉందని ఎప్పుడు అభివృద్ధి అవుతుందని ప్రశ్నించారు. అందుకే వికేంద్రీకరణ ఎంత అవసరమని అన్నారు అలా అని అమరావతిని కాదనలేదని అమరావతి కూడా ఒక రాజధానిగా ఉంటుందని కర్నూలు న్యాయ రాజధాని ఉంటారని అలాంటప్పుడు ప్రతిపక్షాలకు ఎందుకు ఈ పోరాటమని ప్రశ్నించారు. నిజం చెప్పాలంటే 1980 తర్వాతే ఉత్తరాంధ్ర ప్రజలు పట్టిన అన్నం తింటున్నారని అప్పటివరకు పస్తులుతో ఉండేవారిని అన్నారు. ఎన్టీ రామారావు రాజశేఖర్ రెడ్డి వంటి మహనీయులు మూలంగా ఈ రాష్ట్రానికి కాస్త మేలు జరిగిందని చెప్పారు. ఆనాడు రాష్ట్ర విభజన ద్వారా ఎంతో ఆదాయాన్ని కోల్పోయామని నేడు రాష్ట్ర పాలన సాగాలంటే అభివృద్ధి జరగాలంటే ఏడాదికి మూడు లక్షల కోట్లు అవసరం ఉంటదని ఈ నేపథ్యంలో వికేంద్రీకరణ ద్వారా ఇది సాధ్యపడగలదని చెప్పారు. ఆనాడు ఐటి రంగాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయడం వల్ల నేడు తెలంగాణ రాష్ట్రానికి ఏడాదికి ఐటీ మూలంగా 96 వేల కోట్లు ఆదాయం లభిస్తుందని చెప్పారు. అదే మన రాష్ట్రానికి అయితే కేవలం 800 కోట్లు మాత్రమే ఆదాయం లభిస్తుందని చెప్పారు. ఈనెల విశాఖలో ఐటి రంగాన్ని అభివృద్ధి చేస్తే పెద్ద కంపెనీ సైతం ఇక్కడికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని తద్వారా రాష్ట్రానికి ఆదాయం సమకూరగలదని అన్నారు. వికేంద్రీకరణ కోసం తాను రాజీనామా చేస్తే డ్రామాలు అంటున్న ప్రతిపక్షాలకు దమ్ముంటే అమరావతి కోసం రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. కాబట్టి ప్రతి ఒక్కరు వికేంద్రీ కరణకు మద్దతు ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఆసక్తిగల ప్రతి ఒక్కరూ జేసీసీలో చేరి వికేంద్రీ కరణపై ఉద్యమించాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో న్యాయవాదులు ఉపాధ్యాయులు డాక్టర్లు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు జర్నలిస్టులు, విద్యార్థులు తదితర విభాగాల చెందిన ప్రతినిధులైన న్యాయవాది డేవిడ్, పిరి రమణ డాక్టర్ బండారు సత్యనారాయణ, డాక్టర్ నీలం శరద, న్యాయవాది వెంకటరావు టి పెద్ది నాయుడు డాక్టర్ సంతోష్ కుమార్ పి తిరుపతి రావు వేంపల్లి ఆనంద్ డిఎస్ ప్రసాద్ ఎన్ దేముడు, డివిరావు నాయుడు, కోటిల శ్రీను, కే భాస్కర్ రావు హరిక రామకృష్ణ అప్పారావు యాదవ్ స్వామి నాయుడు, కార్మిక సంఘం నాయకుడు కే భాస్కర్ రావు తదితర ప్రతినిధులు ఈ సమావేశంలో మాట్లాడారు.

## ఘనంగా సత్య సాయి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

మాడుగుల, అక్టోబర్ 12 ప్రభాతవార్త



మాడుగుల మోదమాంబ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ సత్య సాయి బాబా మందిరం 7వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున ఐదు గంటలకు సుప్రభాత సేవ అనంతరం నగర్ సంకీర్తన తదుపరి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మందిరం లో నామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్సవాలను ముగించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## రంగురాళ్ల తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవు



జి.మాడుగుల, అక్టోబర్ 12 ప్రభాతవార్త

గడుతురు పంచాయితీ కాటికొండలలో రంగురాళ్ల తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాసరావు, తహశీల్దార్ అప్పలస్వామి హెచ్చరించారు. కుటికొండలు రంగు రాళ్ళ క్వారీ తవ్వుతున్న సమాచారంతో క్వారీ చుట్టుపక్కల 7 గ్రామాల్లో సుమారు 37 మందికి బైండోవర్ కేసులు నమోదు చేశారు. వీరిని తహశీల్దార్ ఎదుట హాజరుపర్చి, ఇకపై రంగురాలు తవ్వకాలు చేపడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ అదుపుతప్పి లోయలోకి బోల్తా



జి.మాడుగుల, అక్టోబర్ 12 ప్రభాతవార్త

జి.మాడుగుల నుంచి మిల్లర్, లిఫ్ట్ బోయి తిలికి సచివాలయ నిర్మాణ పనులు నిమిత్తం తీసుకువెళ్తున్న ట్రాక్టర్ వులుసుమామిడి ఘాట్ మలుపు వద్ద అదుపుతప్పి లోయలోకి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరికి కాళ్ళు విరిగి, తీవ్రంగా గాయపడ్డారు. మరో ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిని జి.మాడుగుల ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు.

## మూడు రాజధానులలంటూ మభ్యపెడుతున్న వైసిపి ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

జి.మాడుగుల, అక్టోబర్ 12 ప్రభాతవార్త



జి.మాడుగుల మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ అతిధి గృహంలో బుధవారం టిడిపి మండల అధ్యక్షులు కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరెంట్ బిల్లులు అధికంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. 50 యూనిట్లు దాటకుండానే వేలకొలది బిల్లులు వస్తున్నాయని, వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఇదేనని మండిపడ్డారు. మూడు రాజధానులంటూ ప్రజలను మభ్యపెట్టి అభివృద్ధిని గాలికి వదిలేసి ఎన్నికల హామీలు గాలలో కలిపి ప్రజలను తీవ్ర ఇబ్బం దులు పెడుతున్నారని అన్నారు. జగన్ గెలిస్తే ఉచిత కరెంట్ అని మాయ మాటలు చెప్పి ప్రజలను రోడ్డును నెట్టే విధానంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. మూడు రాజధానులంటూ ప్రాంతీయ వైశ్యామ్యాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారని ఆమె అన్నారు. వేలకొలది కరెంట్ బిల్లులు వచ్చిన తర్వాత బిల్లు కట్టకపోతే బెదిరింపులకు దిగుతున్నారని ఆమె తెలిపారు. అనంతరం స్థానిక ఎంపీపీ కోర్ర పద్మ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా వ్యవసాయం తీవ్రంగా దెబ్బతిన్నదని దీనిపై ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీ చేస్తున్న పాలనపై 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ సోమేలి చిట్టి బాబు, కార్యదర్శి కళ్యాణ్, పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## లంపి వ్యాధి... నివారణ చర్యలు

ఆనందపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త



ఈ వ్యాధి చొకిన ఆవులకు కాళ్ల నుండి చీము వచ్చినట్లయితే మూడు రోజులు పాటు పెన్సిలిన్ ఇంజక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఆయుష్ డిపార్ట్మెంట్ వారు సలహా మేరకు ఇంటిలోనే దొరికే మిరియాలు తమలపాక గల్లుప్పును నూరి గంట గంటకు పశువులకు పట్టాలన్నారు. వ్యాక్సిలవేసిన పది రోజుల్లో నయమవుతుందన్నారు. లక్షణా లున్న పశువులను వెంటనే గుర్తించి వ్యాక్సిన్ అందించడానికి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**పశువులకు సంక్రమించే ముద్ద చర్మవ్యాధి (లంపివ్యాధి)పై అప్రమత్తంగా ఉండాలి : పశు వైద్యాధికారి లీలారాణి**



పశువులకు సంక్రమించే ముద్ద చర్మవ్యాధి (లంపివ్యాధి)పై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్.లీలారాణి పేర్కొన్నారు. పశువులను భయపెడుతున్న వ్యాధుల్లో లంపీ వ్యాధి ఒకటి, గ్రామీణ ప్రాంతాలలో అమ్మవారు సోకిన వ్యాధిగా పిలుస్తారు. ఇది చిన్న చిన్న బొబ్బుల రూపంలో వచ్చి పశువులను తీవ్ర ఇబ్బందులు పెడుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులు చర్మంపై బొబ్బర్లు, కాళ్ల వాపులు వచ్చి పశువులు నీరసించిపోతాయన్నారు. ఇతర రాష్ట్రాలైన పంజాబ్, గుజరాత్ హర్యానా రాష్ట్రాలలో ఈ వ్యాధి సోకి సుమారు 50వేలు వరకు పశువులు మరణించినట్లు సమాచారం ఉందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో కూడా ఈ వ్యాధితో ముఖ్యంగా ఆవులకు వ్యాపించిందన్నారు. వ్యాధి సోకిన ఆవులకు చర్మమంతా బొబ్బర్లు, కాళ్లు, చీము పట్టడం, విపరీతమైన జ్వరం రావడం వంటి లక్షణాలు కలుగుతాయన్నారు. వీటి నివారణ కొరకు మండలంలో 90 శాతం సుమారు 7000 ఆవులకు వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందన్నారు. గోట్ ఫాక్స్‌కు సంబంధించిన వ్యాక్సిన్ ఈ వ్యాధికి ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యాధి సోకిన ఆవులను మిగిలిన ఆవులకు దూరంగా ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వ్యాధి నివారణకు ప్రస్తుతం శ్రీకాకుళం విజయనగరం ఇతర జిల్లాలలో చెక్‌పోస్టుల వద్ద ఆవులు రవాణాలను నిలుపుదల చేయడం అయిందన్నారు. గ్రామాలలో నిర్వహించే సంతలను కూడా ఆపు చేయడమైనది అన్నారు. వీటిపై రైతు భరోసా కేంద్రాలలో ప్రచారం చేపట్టి పశువులకు వ్యాధి సంక్రమిస్తే వెంటనే స్థానిక పశు వైద్య కేంద్రానికి సమాచారం అందించాలన్నారు.

**నివారణ చర్యలు**

ఈ వ్యాధి చొకిన ఆవులకు కాళ్ల నుండి చీము వచ్చినట్లయితే మూడు రోజులు పాటు పెన్సిలిన్ ఇంజక్షను ఇవ్వవలెనని అన్నారు.

## 5రోజులు అధ్యాపకుల శిక్షణ శిబిరం



అల్లిపురం అక్టోబర్ 12, ప్రభాతవార్త

సిసిఈ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ హుమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్) ఏపిహెచ్ఆర్‌డిఐ విశాఖలో 4జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులతు ఏనాలటికల్ స్కిల్స్ పై శిక్షణా తరగతులు బుధవారం నుంచి ప్రారంభమైనాయి. ఈ శిక్షణ శిభిరం ఈనెల 12 నుంచి 16వరకు ఉదయం 6.30 నుంచి సాయంత్రం 5.15 వరకు వివిధ అంశాలలో శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమం ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ పద్ధతిలో జరుగుతాయి ప్రారంభ క్యార్యక్రమం ఆన్‌లైన్ ద్వారా సిసిఈ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ముఖ్య అతిధిగా విచ్చేసి శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశ్యంను వివరించారు. ఎకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ తులసి, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యుటీ డాక్టర్ ఆనిల్‌కుమార్ హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమమునకు డాక్టర్ విఎస్ కృష్ణ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు సందర్శించారు. ఉత్తమ శిక్షణ ఎలా పొందాలో తెలియజేశారు. ఈ శిక్షణ శిభిరంనకు కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ రవిబాబు వ్యవహరించారు. ఆచార్య ఎన్ రామకృష్ణ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు.

## కంబాల కొండ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం.. ప్రకృతి వరం...

విశాఖపట్నం, ప్రభాతవార్త



కంబాల కొండ విశాఖపట్నం సమీపంలో ఉన్న ఒక వన్యప్రాణి సంరక్షణ కేంద్రం. ఇది ప్రకృతి ప్రేమికులకు నిలయం... 1970 నుంచి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో నడుస్తుంది. అంతకు మునుపు ఇది విజయనగరం రాజుల ఆధీనంలో ఉండేది. ఇక్కడ చిరుత పులులు ఎక్కువగా కనిపిస్తాయి. ప్రకృతి ప్రేమికులు ఎక్కువగా ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి వస్తూఉంటారు. దీని భౌగోళికం విశాఖపట్నానికి ఉత్తర దిక్కు 17.34 డిగ్రీల నుంచి 17.47 ఉత్తర అక్షాంశాల మధ్యన, 93.04 నుంచి 83.20 తూర్పు రేఖాంశాల మధ్యన, ఐదవ జాతీయ రహదారికి పడమర వైపున నెలకొని ఉన్నది. విశాఖపట్నానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ ప్రాంతం ఎక్కువగా ఉష్ణమండల సతత హరితారణ్యాలు, పచ్చికబయళ్లు, కొండలు, లోయలతో కూడుకుని ఉంటుంది. ఈ ప్రాంతంలో ఉన్న పచ్చికబయళ్లు, చుక్కల జింకలు, అడవి, ప్రతిబింబాలు, నెమళ్లు, ఎర్రటిపండ్లు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఎంతోమందిని ఆకర్షిస్తోంది. ప్రకృతి తల్లి ఒడిలో సేద తీరాలనుకునే ప్రతీ ఒక్కరూ కంబాల కొండ అందాలకు ముగ్ధులవుతూనే ఉంటున్నారు.

## ఓబిటిబి సెంటర్ ద్వారా మరింత సులభతరం

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్‌లో మరింత విస్తరించేందుకు వినియోగదారులకు దగ్గరయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని విన్నూతమైన ఉత్పత్తులతో వినియోగదారులకు దగ్గరైన ఓరియంటల్ బెల్ టైల్స్ నగరంలో మరో బొటిక్ స్టోర్‌ని ఏర్పాటు చేసింది. ఓబిటిబి సెంటర్ (విజయ్ టైల్స్ ఏజన్సీస్) ద్వారా ఆఫీస్‌కు, వాణిజ్య అవసరాలకు కావలిసిన అన్ని టైల్స్ ని ఇక్కడ అందుబాటులోకి తీసుకురానున్నామని. ఓబిటిబిల ఏర్పాటుతో వినయోగదారులకు సులభమైన అనుకూలమైన మార్గాలను అన్వేషిస్తుందని ఏవి రామకృష్ణారావు తెలిపారు.

## అవంతి కళాశాలలో జిన్నా సినిమా బృందం హల్‌చల్

అల్లిపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

స్థానిక తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాల లో జిన్నా సినిమా బృందం కి అవంతి విద్యా సంస్థలు సాదర స్వాగతం పలికారు. సినిమా హీరో మంచు విష్ణు హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్ సినిమా అన్ని వయసుల వారిని ఆకట్టుకకునేలా ఉంటుందని మాటలతో డాన్సులతో స్టెప్పులు వేసి ఆకట్టుకున్నారు. జబర్దస్త్ కమెడీయన్ లు కామేడీ తో హల్‌చల్ చేశారు. విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యేముత్తంశెట్టి శ్రీనివాసరావు సినిమా బృందం ఇ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హీరో విష్ణు సినిమా విజయవంతం కావాలని విష్ణు మా అధ్యక్షుడు గా విద్యాసంస్థలు అధినేత గా అన్ని రంగాలలో ఆయన తండ్రి మోహన్‌బాబు మంచి క్రమశిక్షణతో పనిచేసే వ్యక్తి అని ఆయన కుటుంబతో నాకు మంచి స్నేహబంధాలు ఉన్నాయని విశాఖ జిల్లా కూడా సినిమా రంగానికి అనుగుణంగా ఉండే ప్రాంతం అని మరిన్ని సినిమాలు షూటింగ్‌లకు అనుగుణంగా ఇక్కడి స్టూడియో నిర్మించే విషయంలో దృష్టి పెట్టాలని మాట్లాడారు డైరెక్టర్ కోన వెంకట్ మాట్లాడుతూ సినిమా విజయోత్సవానికి కూడా అవంతి కళాశాల లోనే నిర్వహిస్తామని చెప్పారు. మా జిన్నా చిత్రం బృందని స్వాగతం పలికి ఘనంగా నిర్వహించినందుకు అవంతి విద్యాసంస్థలు యాజమాన్యం కిఅధ్యాపక బృందం కిధన్యవాదాలు తెలిపారు.

## గంగవరం పోర్టులో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

అల్లిపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

గంగవరం పోర్టు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల గంగవరం గ్రామంలో 120మంది విద్యార్థినులతో అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంది ఈ సంవత్సరం ఆడపిల్లల దినోత్సవం థీమ్ డిజిటల్ జనరేషన్ కర్యక్రమంలో భాగంగా జీపీఎల్ పాఠశాలలో డిజిటల్ జనరేషన్ అనే అంశంపై 7వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులతో చర్చించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆడపిల్లల విద్యను మెరుగుపరచడానికి మరియు వారికి సురక్షితమైన మరియు వాహక వాతావరణాన్ని అందించడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఆడపిల్లల దినోత్సవం అనేది ప్రధానంగా ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొనే సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడింది అవి విద్యకు అందుబాటులో లేకపోవడం సరపడా పోషకాహారం బలవంతంగా బాల్య వివాహాలు మరియు బాలికలకు చట్టపరమైన హక్కులు లేకపోవడం గంగవరం పోర్టు మేనేజ్‌మెంట్ ప్రకారం, ఆడపిల్లల విద్యలో వారికి తోడ్పాటు అందించడం మరియు నైపుణ్యం అభివృద్ధికి సహాయం చేయడం మా ప్రయత్నం మహిళలు సాధికారత సాధించడం మరియు సానుకూల జీవితాన్ని గడపడం చాలా ముఖ్యం పటిష్టమైన సమాజాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలకు మద్దతునిస్తూనే ఉంటాం ఈకార్యక్రమంలో బిజి గాంధీ, సిఇఓ గంగవరం పోర్టు సాంబశివరావు, మాధవి గణపతి కౌన్సిలర్ దిశా పోలీస్ స్టేషన్ విశాఖ స్వప్న ప్రియా రెడ్డి హెచ్ఎం జెడ్‌పిహెచ్ఎస్ గంగవరంతో పాటు పోర్టు అధికారులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవిత కోసం ఉద్యమిద్దాం..విశాఖ కోసం గర్జిద్దాం

అల్లిపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ఇప్పటి వరకు మనం అనేక ఉద్యమాలు చేశాం వీటన్నిటికన్నా మించింది విశాఖ గర్జన అని ఇది మనం పుట్టిన ప్రాంతం కోసం చేస్తున్నాం అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు 15న జరిగే విశాఖ గర్జన సభకు విశాఖ తూర్పు నియోజకవర్గం ప్రాంత ప్రజలను సమాయత్తం చేసేందుకు ఉడా చిల్డ్రన్ థియేటర్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉద్యమం భావితరాల కోసం చేస్తున్నదిగా అన్ని వార్గలవారు గుర్తించాలని మన ప్రాంతానికి మంచి జరగాలన్న ఉద్దేశంతో చేస్తున్న ఈ పోరాటానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు గత ప్రభుత్వాలు ఉత్తరాంధ్రను వెనుకబాటుతనంలోకి నెట్టేశాయని అన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం గురించి శ్రీకృష్ణకమిటీ స్పష్టం చేసినా చంద్రబాబునాయుడు అమరావతిని రాజధానిగా ప్రకటించారని ఆయన అన్నారు. తెలంగాణ పోరాటం రాష్ట్రం కోసం కాదని హైదరాబాద్ కోసమని ఇప్పటికీ తెలంగాణలో హైదరాబాద్ తప్ప మిగతతా ఏ ప్రాంతం అభివృద్ధి చెందలేదని అమర్నాథ్ అన్నారు. విభజన సమయంలో మనం చాలా నష్టపోయామని మూడేళ్ల అయిందనీ దీనికి ప్రతిపక్షాలు అనేక అడ్డంకులు కల్పిస్తున్నాయని అన్నారు. విశాఖను రాజధాని కానిచ్చేదిలేదని దండయాత్ర చేస్తున్న వారిపై విశాఖ ప్రజలు గర్జించాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు విశాఖను రాజధానిగా చేయడం వెనుక ఉన్న ఆవశ్యకత ను ప్రజలకు వివరించి ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సిన అవసరం మనపై ఉందని ప్రజాప్రతినిధులకు మంత్రి అమర్నాథ్ పిలుపునిచ్చారు భిన్న సంస్కృతులకు ఆలవాలమైన విశాఖ నగరం రాజధానిగా ఎందుకు కాకూడదు అని అమర్నాథ్ ప్రశ్నించారు. మాజీ మంత్రి పార్టీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రయూనివర్సిటీ స్టీల్ ప్లాంట్ ను పోరాడి సాదించుకున్నామని ఇప్పుడు విశాఖ రాజధాని కాకుండా చేస్తున్న వారితో పోరాడి రాజధానిని తెచ్చుకోవాలని, పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసే మంచి పనులను చంద్రబాబునాయుడు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. అందరూ బాగండాలని కోరుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అడక్కుండానే విశాఖ ను పరిపాలన రాజధానిగి చేసే అపూర్వ అవకాశం మనకు ఇచ్చారని అన్నారు. విశాఖలో వైసీపీ నాయకులు భూకబ్జా చేశారో పాల్పడుతున్నారంటూ టీడీపీ పార్టీ నాయకులు మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆయన అన్నారు. ఇలా విమర్శిస్తున్న వారు భూములు ఎవరు కబ్జా చేశారో తన వద్దకు వచ్చి చెప్పాలని ముత్తంశెట్టి కోరారు. బాబు నీచ రాజకీయాలకు బలి కావద్దని పవన్‌కళ్యాణ్‌కు హితవు పలికారు. తూర్పు నియోజకవర్గం నుంచి భారీ ఎతుత్న జనం గర్జనకు తరలిరావాలిని ఆయన కోరారు. ఈసమావేశంలో మేయర్ గోలగాని హరివెంకటకుమారి వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల , పలువురు కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వీరు చిల్డ్రన్ థియేటర్ నుంచి సిరిపురం జంక్షన్ వరకు పాదయాత్రగా వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించారు.

## జన విశ్వాసం ద్వారా కొలువుదీరిన ప్రభుత్వం మాది

అనకాపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాల అతీతంగా పరిపాలన అందించడమే సీఎం జగన్ ఆశయమని మంత్రి బూడి ముత్యాలనాయుడు దేవరాపల్లి మండలం రైవాడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిద్తున్న గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు పాల్గొని ప్రజలకు అందుతున్న పధకాలను గ్రామా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడు పనుల ప్రారంభోత్సవం మొదటి దశలో భాగంగా బేతపూడిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాయలానికి 4823లక్షల రూపాయలు నిధులతో అదనపు తరగతి గదులు భవనానికి భూమిపూజ చేశారు. పనుల విషయం లో ఎటువంటి రాజీ పడకూడదని సీఎం జగన్ మార్క్ కనిపించేలా నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో 23.50లక్షల రూపాయలతో నిర్మించిన మండలపరిషత్ ప్రాథమికోన్న పాఠశాల భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో మంత్రి సరదాగా గడిపి విద్యార్థినులు జగన్‌పై పడిన పాటను ఆస్వాదించారు ఈకార్యక్రమంలో మండల జెడ్పీటీసీ కర్రి సత్యం మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఉర్రోకుల గంగాభవాని అప్పారావు చింతల బుల్లి లక్ష్మి వెంకటరమణ, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, ఎమ్మార్వో ఎంపిడిఓ గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని విశాఖలో బలోపేతం చేస్తాం

అల్లిపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

అతి త్వరలో విశాఖ జిల్లా వ్యాప్తంగా అన్ని వార్డుల అధ్యక్షులని అలాగే ప్రతి నియోజకవర్గానికి ఒక అధ్యక్షుడునీ మహిళా యువజన, విద్యార్ధి విభాగాన్ని నియమకాలు చేపట్టి వాళ్ళ అందరి సహకారంతో విశాఖజిల్లాలో ప్రతి బీసీ గడపకు జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని తీసుకువెళ్లి వారి యొక్క సమస్యలను తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి అండదండిగా ఉంటామని బీసీలకు ఏ కష్టం వచ్చినా నిరంతరం అందుబాటులో ఉంటూ బీసీ ల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని సమావేశంలో జిల్లా అధ్యక్షులు తెలియజేశారు. అదేవిధంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రాంతంలో గల బీసీ గ్రాడ్యుట్స్ ఓటు హక్కుపై అవగాహన కల్పించి వారిని ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రాంతంలో గల బీసీ గ్రాడ్యుట్స్ ఓటు హక్కుపై అవగాహన కల్పించి వారిని ఎమ్మెల్సీ ఓటర్ లిస్టులో రిజిస్టర్ చేయిస్తామని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర లో ఉన్న 70శాతం బీసీలు సత్తా చాటుతామని ఈ విధంగా తెలియజేశారు. అలాగే ఈ మధ్యకాలంలో కొన్ని అతీగతీ లేని బీసీ సంఘాలు పుటుటకు వస్తున్నాయి వాటికి మా జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలోని నడిచే జాతీయ బీసీ సంక్షేమ సంఘానికి ఎటువంటి సంబంధం లేదని విశాఖ జిల్లాలో ఉన్నటువంటి మేదావులు ప్రజలుగ్రహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖజిల్లా అధ్యక్షుడు డబ్బేరు కుమార్‌స్వామి కోరడం జరిగింది. అలాగే బుధవారం ముఖ్యంగా విశాఖ జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉత్తరాంధ్ర రాష్ట్ర సమితిఅధ్యక్షులు ఒడిసెల రాజుగౌడ్ ని నియమించడం జరిగింది. త్వరలోనే మాజాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా వీరికి నియామక ప్రతం ఇవ్వడం జరుగుతుంది. ఈ సమావేశంలో మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నక్కా పద్మ, రాష్ట్ర కార్యదర్శి వారణాసి అన్నాజీ రావు, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడు నోరు అదుపులో పెట్టుకోవాలి

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు నోరు అదుపులో పెట్టుకోవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. ఇటీవల మూడు రాజధానులకు మద్ధతుగా జరిగిన ర్యాలీలో జరిగిన ప్రమాదంలో తనకు కాలు విరిగిందని, కాలు విరిగిన ఘటనపై అయ్యన్నపాత్రుడు శాడిస్టులా సంతోషపడుతున్నారన్నారు. నీలాంటి వ్యక్తులకు దేవుడే బుద్ధి చెబుతారన్నారు. గత టీడీపీ హయాంలో దోచుకున్న దోపిడీ దొంగ అయ్యన్నపాత్రుడు అని విమర్శించారు. ఎంతో ధైర్యవంతుడు అని చెప్పుకునే అయ్యన్నపాత్రుడుకు దమ్ముంటే ఈ నెల 15న జరిగే గర్జన కార్యక్రమానికి రావాలని, అక్కడకు వస్తే అయ్యన్నపాత్రుడును అక్కడే పాతేస్తారన్నారు. రాజకీయాలతో సంబంధంలేని ముఖ్య మంత్రి సతీమణి భారతిని విమర్శించడం సరైంది కాదన్నారు. ఇంట్లో ఉండే ఆడవారిపై అయ్యన్నపాత్రుడు విమర్శించడం సిగ్గుచేటన్నారు. అయ్యన్నపాత్రుడు వంటి శాడిస్టులకు దేవుడే సరైన శిక్ష విధిస్తారని, ఇటువంటి ఉత్తరా ంధ్ర ద్రోహులను తరమికొట్టాలని ఎమ్మెల్యే అన్నారు.

## తుది శ్వాస విడిచిన హెల్త్ అసిస్టెంట్

**చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 12 ప్రభాతవార్త**



మండలంలోని లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సహాయకుడిగా పనిచేస్తున్న (హెల్త్ అసిస్టెంట్) రాపర్తి వరప్రసాద్ గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ బుధవారం తెల్లవారు జామున నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. కాంట్రాక్ట్ పద్ధతిలో 20 ఏళ్ల నుంచి లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం గొడిచర్ల గ్రామానికి చెందిన వరప్రసాద్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆయన స్వగ్రామంలో కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్య క్రియలు నిర్వహించనున్నారు. వరప్రసాద్ మృతితో ఆ శాఖ ఉద్యోగులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఆ శాఖ ఉద్యోగస్తులు కోరుతున్నారు.

## నాటు సారా ధ్వంసం

**చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 12 ప్రభాతవార్త**



అక్రమంగా నిల్వ ఉంచిన నాటు సారా, బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశామని స్థానిక ఎస్ఈబి స్టేషన్ ఎస్ఐ ఎండి ఇబ్రహీం అన్నారు. బుధవారం ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని లమ్మసింగి గ్రామంలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన 85 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని 1300 లీటర్లు పులిసిన బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. అనుమానితుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించి, గ్రామస్తులకు నాటు సారా వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఏఇఎస్ డివిజి రాజు, డిటిఎఫ్ సిఐ జె కూర్మారావు, స్థానిక ఎస్ఈబి ఎస్ఐ సిహెచ్ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైస్తవ సమాధుల స్థలానికి ప్రహరీ, బోరు బావి మంజూరు చేయండి

### యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్

**చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబర్ 12 ప్రభాతవార్త**



క్రైస్తవ సమాధుల స్థలానికి ప్రహరీ, బోరుబావి మంజూరు చేయాలని యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ సభ్యులు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలతకు బుధవారం వినతి పత్రం అందజేశారు. గడచిన కొన్నేళ్ల క్రిందట మండల కేంద్రంలోని సాడిపేట సమీపంలో ముస్లింలు, క్రైస్తవులకు స్మశాన స్థలం కేటాయించడం జరిగిందని ఈ స్మశాన స్థలాలు అప్పటి జనాభా ప్రాతిపదికన కేటాయించడం జరిగిందని ప్రస్తుతం చింతపల్లి మండల కేంద్రంలో 17 క్రిస్టియన్ సంఘాలు ఉన్నాయని, జనాభా పెరిగినందువలన, మృతి చెందిన క్రైస్తవులతో ఇప్పటికే స్మశాన వాటిక నిండుకుందని కావున పంచాయితీ వారు సమస్యను దృష్టిలో ఉంచుకుని క్రైస్తవులకు ప్రత్యేకంగా కేటాయించిన స్థలానికి ప్రహరీ నిర్మాణానికి, అదే క్రమంలో బోరు బావి ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, పాస్టర్లు జ్యోతి రాజు, రాజు, జాన్ విక్టర్, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం: ఎమ్మెల్యే

**కోటవురట్ల(నర్సీపట్నం), అక్టోబర్12, ప్రభాతవార్త**



కోటవురట్ల మండలంలో కొత్త తంగేడులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి వైకాపా ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి ముందుకు ప్రభుత్వాన్ని, కంటి ముందుకు పాలనను తీసుకువచ్చిందన్నారు. సచివాలయ సిబ్బంది అంకిత భావంతో పనిచేసి, అర్హులైన వాందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దత్తుడుబాబు, మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణరాజు, సర్పంచ్ శివ, సిద్దాబత్తుల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 24వ మహాసభలు జయప్రదం చేయండి

**యలమంచిలి, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



ఈ నెల 14 నుండి 18వ తేదీ వరకు విజయవాడల్లో జరుగనున్న సిపిఐ 24వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గనిశెట్టి ఏసుదాస్ పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సంబంధించి బుధవారం స్థానిక ముఠా కలాసీలతో కలిసి ఏసుదాస్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం రాకముందు ఏర్పడిన సీపీఐ పార్టీ, దేశంలో జరిగిన ఎన్ని కార్మిక, ఉద్యోగ, భూపోరాటాలకు కేంద్ర బిందువుగా వస్తున్నదని భవిష్యత్‌లో భారత ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, పేదలు అన్ని రంగాల వారు తీవ్ర సంక్షోభంలోకి పోయే పరిస్థితి ఉందని వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై దేశ వ్యాప్తంగా హాజరయ్యే ప్రతినిధులు చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభల నేపథ్యంలో ప్రత్యేక రైళ్లను కూడా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఠాసంఘం నాయకులు జి. రమణ, నాగేశ్వరరావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మీదే భవన నిర్మాణ సామగ్రి... ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**యలమంచిలి, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణంలో భవన నిర్మాణదారులు రోడ్డు మీదే భవన నిర్మాణ సామాగ్రి వేసి పాదాచార్లకు, వాహనదారులకు ఇబ్బందులు గురిచేస్తున్నారు. యలమంచిలి పట్టణంలో ప్రధానంగా కోర్టు పేట, రైల్వే స్టేషన్ రోడ్డు సమీపంలో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇక్కడ రోడ్డు పక్కనే భవనానికి సంబంధించిన నిర్మాణ సామాగ్రిని ఉంచడం వల్ల వాహనాలు రాకపోకలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు పట్టించుకునే పాపానికి పోలేదు. వాహనదారులు అటువైపు వెళ్ళాలంటే చాలా ఇబ్బందులు పరిస్థితి నెలకొంది. ప్రత్యేకంగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు భవన నిర్మాణాలు చేపట్టేటప్పుడు భవన యజమానులకు రోడ్డును ఆక్రమించకుండా నిర్మాణ సామాగ్రిని నిర్మాణం చేసే స్థలంలోనే ఉంచుకోవాలి కానీ భవన నిర్మాణదారులు ఎవరు ఆ దిశగా పట్టించుకోవడం లేదు. మున్సిపాలిటీ అధికారులు భవన నిర్మాణదారులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. యలమంచిలి పట్టణంలో ప్రధానంగా కోర్టు పేట భాష్యం స్కూల్ పక్కన బహుళ అంతస్తు భవన నిర్మాణం జరుగుతుంది. పక్కనే స్కూలు ఉన్న ఆ భవన నిర్మాణదారులు కనీసం జాగ్రత్తలు కూడా పాటించట్లేదు. వారు పాటించట్లేదు సరే మున్సిపల్ అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. భారీ భవన నిర్మాణం జరుగుతున్నప్పుడు పక్కనే స్కూలు భాష్యం స్కూలు నిర్వహిస్తున్నారు. అక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అనేది ప్రధాన సమస్య. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి భవన నిర్మాణదారులకు హెచ్చరికలు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు. యలమంచిలి పట్టణంలోకి సర్వీస్ రోడ్లోకి భారీ వాహనాలను ఉదయం 8 దాటితే అనుమతి లేదు కానీ ఈ నిబంధనలను ఎవరు పాటించట్లేదు. ముఖ్యంగా భవనం భవన నిర్మాణదారులు వారికి సామాగ్రిని ఉదయం 11 గంటలకు 12 గంటల మధ్యలో సర్వీస్ రోడ్‌లో భారీ వాహనాలను రావడం వల్ల ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## 18న విజయవాడలో మెగా జాబ్ మేళా

**భీమునిపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు విజయవాడలోని ఎస్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఈ నెల 18 మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారని స్థానిక ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మంజుల బుధవారం తెలిపారు. పేరొందిన 10 కంపెనీలలో నియామకాల కోసలాజిస్టిక్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ అండ్ లాజిస్టిక్ ఎల్ఎస్‌సి వారి ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తయిన విద్యార్థుల కోసం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. 2020-21, 2021-22 విద్యా సంవత్సరాలలో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ రెస్యూమ్‌ను, ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు, జెరాక్స్ కాపీ, ఆధార్ కార్డు, ఫోటోలతో హాజరు కావచ్చు అని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి కళా విద్యార్థులు క్రింద ఇచ్చిన గూగుల్ ఫామ్‌లో తమ పేరును ముందుగానే రిజిస్టర్ చేసుకొనవచ్చునని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## తెదేపా బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలి : ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

**భీమునిపట్నం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సూచనలు మేరకు బుధవారం భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రాజుబాబు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రాజుబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల కార్యచరణ, ఓటర్ లీస్ట్ వెర్ఫికేషన్, సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అయినటువంటి గాడు చిన్ని కుమారి లక్ష్మిని బలపరుస్తూ నియోజకవర్గ నాయకులు అందరితో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల్లో నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం గెలుచుకోవాలంటే పట్టబద్రులందరితో ఓట్లు చేర్పించి ఓటు వేయించాలని ప్రభుత్వం చేస్తున్నటువంటి అన్యాయాన్ని నిరుద్యోగులకు తెలియజేసి ప్రభుత్వంపై వ్యతిరేకతను తెలియజేసేలా అమూల్యమైన ఓటును తెలుగుదేశంపై వేయించి భారీ మెజార్టీతో అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని మీ అందరి సహాయ సహకారాలు ఆమెకు అందించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయినటువంటి చిన్ని కుమారి లక్ష్మిని గెలిపించమని కోరిన భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు. అలాగే ఓటర్ లీస్ట్ వెర్ఫికేషన్, సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, భీమిలి మండలం అధ్యక్షులు డి.ఎ.ఎన్.రాజు, పద్మనాభం మండలం అధ్యక్షులు కోరాడ రమణ, ఆనందపురం మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనువాస్, భీమిలి మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు సరగడ అప్పారావు, పద్మనాభం మండలం మాజీ జడ్పీటీసీ సభ్యులు కసిరెడ్డి దామోదర్, ఆనందపురం జడ్పీటీసీ అభ్యర్థి తాత్రాజు అప్పలరాజు, 1,2,4,6 డివిజన్ అధ్యక్షులు సూరిబాబు, బడిగింటి నీలకంతం, పాసి నరసింగరావు, దాసరి శ్రీను, రాష్ట్ర బి.సి సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి అనందబాబు, 7వ వార్డు ప్రధాన కార్యదర్శి కానూరు అచ్యుతరావు, రాష్ట్ర బి.సిసెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షులు గోడి అరుణ, భీమిలి నియోజకవర్గ ఆధ్యక్షురాలు బోయి రమాదేవి, బోయి శ్రీను సీనియర్ నాయకులు, విశాఖ పార్లమెంటు కార్యదర్శి సోడిపిల్లి నారాయణరావు, 4వ వార్డు ప్రధాన కార్యదర్శి చీపిల్లి శ్రీను, భీమిలి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు మరుపిళ్ళ రాజేంద్రప్రసాద్, 5వ వార్డు వైస్ ప్రెసిడెంట్ ఇయ్యపు నాయుడు, మండల పంచాయితీ తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైన ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్‌పైన రివ్యూ నిర్వహించడం జరిగింది. అనంతరం గాడు అప్పలనాయుడు, చిన్ని కుమారి లక్ష్మి దంపతులను సన్మానించారు.

## 10,11న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల నమోదు

**ఆనందపురం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల నమోదు కార్యక్రమం అక్టోబర్ 10,11 తేదీల్లో బిజెపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో ఆనందపురం మండలం భీమిలి నియోజకవర్గం వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆన్ లైన్ ప్రక్రియలో పట్టభద్రులు ఓటు హక్కు నమోదుకు అంగీకరించారు. వెల్లంకి, వేములవలస, గ్రామాల్లో గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయించడం జరిగింది. ఆనందపురం మండలంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల గ్రాడ్యుయేట్స్ సంబంధించిన ఓటర్ నమోదులో గ్రాడ్యుయేట్ అభ్యర్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మాతృ మరణాలపై సమీక్ష

**పిఎం పాలెం, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో బుధవారం డా.కె. విజయ లక్ష్మి అధ్యక్షతన సబ్ డిస్ట్రిక్ట్ మాతృ మరణాల సమీక్ష జరిగింది. 6 మాతృ మరణాలు, (పట్టణ ఆరోగ్య కేంద్రాలు అయిన 1.ప్రియాగార్డెన్స్-1, కప్పరాడ-1, పాత వెంకోజిపాలెం-1, పురుషోత్తపురం-1, జబ్బరితోటా-2పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డా.ఎన్.జీవనరాణి, నోడల్ అధికారి, వి.సెల్విగా, ఈఓ ఐసీడిఎస్ పెందుర్తి, డా.జి.ఎస్.ఎన్.మూర్తి, జనరల్ మెడిసిన్, డా.శ్రీలక్ష్మి, ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ అఫ్ ఎనస్తీషియా, డా.విద్యారమ, అసోసియేట్ ప్రొఫెసర్, గైనకాలజీ, డా.వి. ప్రమీల, మెడికల్ ఆఫీసర్, పెందుర్తి, డా.సి.బి.నాయుడు, బ్లడ్ బ్యాంకు, బి.జ్యోతి, డిపిహెచ్ఎన్ఓ, వి.వి.త్రినాధరావు, 108 డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో పతకాలు సాధించాలి

**ఎస్.రాయవరం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించిన స్ఫూర్తితో జాతీయస్థాయిలో సత్తా చాటి పతకాలు సాధించాలని పాయ కరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చిన్నారులను ఆశీర్వదించారు. బుధవారం ఉదయం కొరుప్రోలులోని తన క్యాంపు కార్యాలయంలో తైక్వాండో రాష్ట్ర స్థాయి విజేతలకు ఆయన మెడల్స్‌ను అందించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం అడ్డురోడ్డు పరిసర గ్రామాలలోని విద్యార్థులు ఈనెల 7 8 9, తేదీలలో గుంటూరు జిల్లా రేపల్లెలో నిర్వహించిన ఫస్ట్ ఏపీ స్టేట్ తైక్వాండో కొరిగి ఛాంపియన్షిప్ 2022 నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో అడ్డరోడ్ టైక్వాండో క్లబ్‌కు చెందిన తిమ్మాపురం గ్రామ క్రీడాకారులు 22మంది పాల్గొన్నారని అనకాపల్లి జిల్లా తైక్వాండో ఇన్‌చార్జి రెడ్డి రామ్ చరణ్ ఎమ్మెల్యే బాబూరావుకు తెలియజేశారు. వారిలో 4 బంగారు పత కాలు, 4 రజిత పతకాలు, 10 కాంస్య పతకాలు సాధించారన్నారు, వీరిలో జూనియర్ విభాగంలో రాకేష్, సాయి భాస్కర్, మనోజ్‌కుమార్ బంగారు పతకాలు, మోహన్ గణేష్, పద్మావతి దేవి రజిత పతకాలు యామిని, పార్థసారథి కాంస్య పతకాలు సాధించగా, సీనియర్ విభాగంలో బి.కుసుమ బంగారు పతకం సాధించింది. సబ్ జూనియర్ విభాగంలో గ్రేసీ రజిత పతకం, హర్ష, పుష్కళ్, మౌనిక కాంస్య పతకం సాధించారు. కాడెట్ విభాగంలో నిఖిల్, గౌతమ్, పవన్ కుమార్, రుసాంత్, ప్రేవీనా, చంద్రకళ కాంస్య పతకాలు సాధించారు. వీరందరినీ విశాఖపట్నం జిల్లా టైక్వాండో ఇన్‌చార్జి జగదీష్ అభినందించారు. వీరందరూ వచ్చే నెలలో జరగబోయే జాతీయస్థాయి టోర్నమెంట్లో పాల్గొంటారని తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో 22 మందికి గాను 18 మంది పథకాలు సాధించడం ఆనందంగా ఉందని కోచ్ డి.హేమంత్ కుమార్‌ని అభి నందించారు. క్రీడాకారులందరూ జాతీయ స్థాయిలో కూడా పథకాలు సాధించాలని తెలియ జేశారు. అయితే ఈ ప్రాంత కోచ్ ఎం.చిరంజీవి కుమార్ బదిలీ కావడంతో సీనియర్ విద్యార్థులే బాధ్యతలు వహిస్తున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. వీలైనంత త్వరగా కోచ్ వచ్చేలా చర్యలు చేపడితే జాతీయ స్థాయిలో అద్భుత ఫలితాలు రాబట్టగలుగుతామని తెలిపారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు మందగుడుల రమణ, కోశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

## కార్తీకమాసం ఉత్సవాలను విజయవంతం చేయాలి

**నక్కపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక శివాలయంలో ఈ ఏడాది కార్తీక మాసం ఉత్సవాలను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని, ఇందుకు నక్కపల్లి, ఉపమాక పరిసర గ్రామాల దాతలు, పెద్దల సహకారంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ వీసం రామకృష్ణ సూచించారు. బుధవారం ఉపమాక శివాలయంలో చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన కార్తీ కమాసం ఏర్పాట్లపై పెద్దలు, స్థానిక నాయకులు సమీక్ష జరిపారు. ఆలయంలో క్లీనింగ్ పనులు చేపట్టాలని, కూలడానికి సిద్ధంగా వున్న వృక్షాలను తొలగించి, ప్లాంటేషన్ చేపట్టాలని పెద్దలు నిర్ణయించారు. ఆలయ ప్రధాన గోపురం, ప్రహారీకి వైట్వాష్ చేసి, భక్తుల దర్శనాలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆలయ అర్చకుడు మహేశ్కుక సూచించారు. భక్తుల రద్దీని దృ ష్టిలో వుంచుకుని శివాలయం నుంచి పక్కనే వున్న కామాక్షి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని, బయటకు వెళ్లేలా తాత్కాలికమైన మార్గం ఏర్పాటు చేస్తే బాగుంటుందని నిర్ణయించారు. కార్తీకమాసంలో వచ్చే సోమవారాల్లో భక్తుల కోసం ఉచిత, అన్నదానం ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఇందులో నండూరి రాజ గోపాలాచార్యులు, జెడ్పీ-కో ఆప్షన్ మాజీ సభ్యుడు కొప్పిశెట్టి కొండబాబు, గోరింట సత్యవతి, సిద్ధాబత్తుల కృష్ణ, కొప్పిశెట్టి వెంకట రమణ, గరగ సూర్యనారాయణ,కొప్పిశెట్టి హరిబాబు, టి.రవి, లోవరాజు, గురుభవానీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**ఎస్.రాయవరం, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలంలో ఆర్.టి.ఐ దినో త్సవంను పురస్కరించుకుని ఉమ్మడి విశాఖ జిల్లా కో కన్వీనర్ ఆధ్వర్యంలో ఆర్.టి.ఐ దినోత్సవం సందర్భంగా ఎస్.రాయవరం తహశీల్దార్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు ప్లె కార్డ్స్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్, ఎం.పి.డి.ఓ కార్యాలయాలతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లలో వినతిపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ రాజానా బుజ్జిబాబు మాట్లాడుతూ ఆర్.టి.ఐ చట్టంను అధికారులు సక్రమంగా అమలు చేయాలన్నారు. అలాగే ప్రతీ నెలా 3వ శుక్రవారం ఆర్.టి.ఐ డే అమలు చేసి ఆర్.టి.ఐ కార్యకర్తల దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. దరఖాస్తు దారుడు ఫిర్యాదు చేసిన వెంటనే ఆ దాడులు చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. యూ.ఎఫ్.ఆర్.టి ఐ ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ రాజాన బుజ్జి, కో కన్వీనర్ బి.వి.వి సత్యనారాయణ, జిల్లా ముఖ్య సలహాదారు దండు గణపతి రాజు, జిల్లా కమిటి మెంబర్ కోడ బంగార్రాజు, ఎస్.రాయవరం మండల కన్వీనర్ సోమిరెడ్డి రాజు, నక్కపల్లి మండల కన్వీనర్ పి.వీరబాబు, సభ్యులు సేనాపతి లోవరాజు, కిరణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్.టీ.ఐ దినోత్సవం సందర్భంగా వినతిపత్రం

**నక్కపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త**



నక్కపల్లి మండలంలో ఆర్.టీ.ఐ దినోత్సవం పురస్కరించుకుని ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ బీ.వి.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆర్.టీ.ఐ దినోత్సవం సందర్భంగా నక్కపల్లి తహశీల్దార్, ఎంపీడీఓ, కార్యాలయం నుండి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ జిల్లా ఉమ్మడి కన్వీనర్ బివి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్.టీ.ఐ చట్టంను అధికారులు సక్రమంగా అమలు చెయ్యాలని అలాగే ప్రతి నెల 3వ శుక్రవారం ఆర్.టీ.ఐ డేగా అమలు చేసి ఆర్.టీఐ కార్యకర్తల దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. దరఖాస్తు దారుడు ఫిర్యాదు చేసిన వెంటనే ఆ దాడులు చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యూ.ఎఫ్.ఆర్.టీ.ఐ జిల్లా ముఖ్య సలహాదారు దండు గణపతి రాజు జిల్లా కమిటీ సభ్యులు కొడ బంగారాజు ఎస్.రాయవరం కన్వీనర్ సోమిరెడ్డి రాజు నక్కపల్లి మండల కన్వీనర్ పొలినాటి వీరబాబు సభ్యులు సేనాపతి లోవరాజు జి.కిరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల సంఘంలో సకలకు చోటు



**నక్కపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త**

మండలంలోని రమణయ్యపేటకు చెందిన విద్యావంతుడు సకల నాగేశ్వరరావుకు జాతీయ మానవ హక్కుల సంఘంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఢిల్లీలో జరిగిన సంఘ సమావేశంలో జాతీయ సంఘ అధ్యక్షులు సంపత్ తనని ఎంపిక చేస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. ఎన్నికైన సకల నాగేశ్వరరావు పాత్రికేయులతో మాట్లాడుతూ అవినీతి నిర్మూలనకు పనిచేస్తానని పేదవాళ్లకు అండగా ఉంటారని చెప్పారు. ఆయన నియామకం పట్ల గ్రామస్తులు హర్షం ప్రకటించారు.

## వికేంద్రీకరణకు మద్దతుగా వడ్డాదిలో బైక్ ర్యాలీ

**మాడుగుల అక్టోబర్ 12 ప్రభాతవార్త**



వికేంద్రీకరణకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైసిపి అధ్యక్షులు, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు వడ్డాది జంక్షన్ నుంచి బుచ్చయ్యపేట వరకు బుధవారం వైసీపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టి వికేంద్రీకరణకు మద్దతుగా నినాదాలు చేస్తూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి, ముఖ్యంగా విశాఖ అభివృద్ధికి వికేంద్రీకరణ ఎంతో అవసరమని చెబుతూ ప్రజల సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బుచ్చయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు కొలిమాల అచ్చం నాయుడు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ ఎంపీపీ దాకవరపు నాగేశ్వరావుదేవి నాగరాజు, సీనియర్ నాయకులు కోవెల జనార్దన్ రావు, వైస్ ఎంపీపీ దొండా నారాయణమూర్తి, వైస్ ఎంపీపీ గొంప చినబాబు ఎంపీటీసీలు ఫారం అధ్యక్షులు దేవర అప్పారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నమ్మి అప్పలరాజు యాదవ్, మండలంలో ఉన్న సర్పంచ్లందరూ ఎంపీటీసీలు అందరూ కోపరేటివ్ అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## చౌదరి అప్పారావు 85వ జన్మదిన వేడుకలు

**మాధవధార, అక్టోబర్ 12 ప్రభాతవార్త**

హార్బర్ అండ్ పోర్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, సంఘ సేవకులు చౌదరి అప్పారావు 85వ జన్మదిన వేడుకలు మాధవధార లో గల ఆర్ఆర్ లిమిటెడ్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుని కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు సనపల బంగారు రాజు, మాధవ స్వామి దేవాలయం అర్చకులు సనపల శ్రీనివాసం, కెవిఆర్ మూర్తి, పప్పల గౌరీ శంకర్ రావు, సనపల మాధవరావు, దుర్యోధనరావు పాల్గొన్నారు.



## చెడు వ్యసనాలకు బానిస కావొద్దు:ఎస్సై శివప్రసాద్

పాలకొండ,ప్రభాతవార్త అక్టోబర్ 12ః



విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసకావొద్దని డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని పాలకొండ స్టేషన్ హౌస్ అధికారి బి శివప్రసాద్ విద్యార్థులకు హితవు పలికారు. బుధవారం స్థానిక తమ్మినాయుడు కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం చేసుకొవొద్దని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తును బంగారుబాట చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలకు రూ.50వేలు విరాళాలు

పాలకొండ, అక్టోబర్ 12ప్రభాతవార్త



సీపిఐ జాతీయ మహాసభలు జయప్రదానికి రూ50వేలు విరాళాలు సేకరించినట్లు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలిపారు. బుధవారం పట్టణం లోని మండల కార్యదర్శులతో కలిసి సేకరించిన నిధులను పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కూరింగి మన్మథరావుకు అందించారు. ఈ నెల 14నుండి 18వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ మహాసభలకు లక్ష మంది పార్టీ శ్రేణులతో భారీ బహిరంగ సభ విజయవాడలో జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు ద్వారపూడి అప్పల నాయుడు, జనార్ధనరావు, త్రినాధ, జగదీష్ తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయంలో గ్రూప్స్ పుస్తకాలు

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 12ః



స్థానిక గ్రంథాలయంలో విద్యార్థుల కోసం గ్రూప్స్‌కు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు జిల్లా గ్రందజాలయ సంస్థ కార్యదర్శి బి కుమారరాజు తెలిపారు. బుధవారం స్థానిక గ్రందజాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రందజాలయంలో ఉన్న పుస్తకాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కేంద్రానికి కొత్తగా 18 గ్రూప్స్‌కు సంబంధించిన పుస్తకాలు వచ్చాయన్నారు. గ్రందజాలయంలో రిజిస్టర్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. గ్రందజాలయ పరిసరాల్లో మట్టి, గేట్‌లు వేసేందుకు నాడు-నేడులో పెట్టడం జరిగిందన్నారు. గ్రందజాలయానికి పాఠకులు వచ్చేందుకు దారి లేదని, పాఠకులు వచ్చేందుకు దారి ఏర్పాటు చేయాలని ఆయన పై అధికారులను కోరారు. ఈ పరిశీలనలో గ్రందజాలయాధికారి బి గణేష్‌బాబు, సహాయకుడు రామక్రిష్ణ ఉన్నారు.

## కరోనా నుంచి విముక్తి కోరుతూ భారతదేశం అంతటా పాదయాత్ర

ఇచ్ఛాపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త



బెంగుళూరునకు చెందిన రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ ఎన్. చంద్రశేఖర్ కరోనా నుంచి దేశాన్ని విముక్తి చేయాలని కోరుతూ భారతదేశం అంతటా పాదయాత్ర చేపడుతున్నారు. గత ఏడాది డిసెంబర్ 1న ఆయన బెంగుళూరులో పాదయాత్ర ప్రారంభించారు. ఇప్పటి వరకు 12వేల కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేశారు. కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కన్యాకుమారి, కేరళ, నేపాల్, బీహార్, వెస్ట్‌బెంగాల్, ఒరిస్సా మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోకి అడుగు పెట్టారు. స్థానిక చెక్‌పోస్టు వద్ద ఇచ్ఛాపురం సబ్‌పోస్టాఫీసు సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఇప్పటి వరకు 11 జ్యోతిర్లింగాలు, శారధాం యాత్ర, పుణ్యక్షేత్రాలు పాదయాత్రలో పూర్తి చేసినట్లు చెప్పారు. మరో నాలుగు నెలల్లో శ్రీశైలం, తిరుపతి, రామేశ్వరం మీదుగా కర్ణాటక చేరుకుని పాదయాత్ర ముగిస్తామని చెప్పారు. ఇంకా నాలుగువేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్‌పోస్ట్‌మాస్టర్ డి.హరిశ్చంద్రరావు, భానుప్రకాష్, శుభం యాదవ్, కిషోర్, ఫంకజ్, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## రేషన్ వాహనం కేటాయించండి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త



తమ వార్డుకు రేషన్ సరఫరా చేసే వాహనాన్ని కేటాయించాలని 6వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పరపటి కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. నాలుగు నెలలుగా రేషన్ సరఫరా చేసే వాహనం రాకపోవడంతో కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కౌన్సిల్ సమావేశంలో కూడా ఈ విషయమై చర్చించినట్లు తెలిపారు. దీనిపై సిఎస్‌డిటి స్పందించి వెంటనే వాహనం కేటాయిస్తామని చెప్పారు.

## ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం గతంలో గుర్తుకు రాలేదా

ఇచ్ఛాపురం, అక్టోబర్ 12 ప్రభాతవార్త



గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం గురించి గుర్తుకురాలేదా అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ చెప్పారు. శ్రీకాకుళం జిల్లాకు రాజధాని కావాలనే కోరే తెలుగుదేశం నాయకులు గతంలో ఎందుకు ఏర్పాటు చేయలేదని అన్నారు. పార్టీ ఉనికి కోసం నకిలీ పాదయాత్రలు చేస్తున్నారని, రియల్ ఎస్టేట్ వెంచర్లు నిర్వహిస్తున్న పాదయాత్ర అని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. అనంతరం కీర్తిపురం పాయింటులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోరపుష్ప, జెడ్పీటిసి ఉప్పాడనారాయణమ్మ, పైల దేవదాసురెడ్డి, కృష్ణచౌదరి, దాట్ల తులసీదాసరెడ్డి, దువ్వు వివేకానంద, ఉప్పాడ రాజారెడ్డి, లలితకుమార్ నాయక్, వలపల రమణ, నర్తు ప్రసాద్, చిట్టిబాబు, సంతోష్ మండల్, దండు మహాపాత్రో, ఆశి పురుషోత్తం, బీన ఢిల్లీరావు, భయ్యా బైజ్యా, దీనబంధు తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపిన డిసిఎంఎస్ చైర్‌పర్సన్

శ్రీకాకుళం, అక్టోబర్ 12 ప్రభాతవార్త



నరసన్నపేటలో వికేంద్రీకరణకు మద్దతుగా మాజీమంత్రి ధర్మాన కృష్ణదాసు గత ఐదు రోజులుగా చేపడుతున్న రిలేనిరాహారదీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. డిసిఎంఎస్ చైర్‌పర్సన్ పల్ల సుగుణ, చల్ల దేవరాజు, ఎంఎస్ఎం దువ్వాడ శ్రీనివాస్ తదితరులు సంఘీభావం తెలిపారు. ధర్మాన కృష్ణదాసు, రాంమ మోహన నాయుడులకు సంఘీభావం తెలిపారు.

## జగనన్న తోడు రుణాలు కోసం జల్లెడ పడుతున్న సిబ్బంది

ఆమదాలవలస, అక్టోబర్ 12 ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా వీధి వ్యాపారస్తులు, చిల్ల వర్తకులు, తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు, కాఫీ, ఫలహారాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలకు వడ్డీ లేకుండా పెట్టుబడి సహాయానికి మైక్రో ఫైనాన్స్ సంస్థల్లో ఆధారపడకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో గత నాలుగు విడతల్లో మండలంలో 680 మంది లబ్ధిదారులకు ఈ పథకాన్ని వర్తింపజేసినట్లు ఎపిఎం ఫైడి కూర్మారావు వివరించారు. ఇంకా ఎవరైనా అర్హత గల లబ్దిదారులు గ్రామాల్లో మిగిలిపోయి ఉంటే ఐదవ విడతలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని దృష్టిలో పెట్టుకుని తమ సిబ్బంది గ్రామాలలో మహిళలతో గ్రామ సభలు నిర్వహించి అర్హుల కోసం జల్లెడ పడుతున్నట్లు తెలిపారు. అర్హత గల వారు ఏ ఒక్కరూ నవరత్నాల్లో సంక్షేమ పథకాలను దూరం కాకూడదు అన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని దృష్టిలో ఉంచుకుని అర్హులు ఏ ఒక్కరైనా గ్రామాల్లోమిగిలిపోయి ఉంటే గ్రామ సభ దృష్టికి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. బుధవారం వంజంగి గ్రామంలో గ్రామసంఘం ప్రెసిడెంట్ పైడి సుజాత అధ్యక్షతన మహిళలందరికీ అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి స్వయంశక్తి సంఘాల ప్రతినిధులతో పాటు గ్రామ సంఘం కార్యదర్శి సువ్వారి లక్ష్మి, కోశాధికారి పూజారి ఉష, క్లస్టర్ కోఆర్డినేటర్లు ఇ.వి.రమణ, చంద్రరావు, వి.ఎ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మిరపలో బ్లాక్ త్రిప్స్ నివారణపై అవగాహన తప్పనిసరి

అరసవిల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మిరప పంటలో బ్లాక్ త్రిప్స్ ఒక తీవ్రమైన సమస్య అని, నష్టాల నివారణకు దీనిపై అవగాహన తప్పనిసరి అని లాం కిసాన్ క్యాపిటల్ కె.శిరీష తెలిపారు. మిరప పంటలో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తన అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌సెక్టిసైడ్స్ (ఇండియా) లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ వీకే గార్గ్ మాట్లాడుతూ ఇన్సెక్టిసైడ్స్ (ఇండియా) లిమిటెడ్, సీఎస్ఆర్ విభాగం ఐఐఎల్ ఫౌండేషన్ ద్వారా రైతుల విద్యా ప్రాజెక్టులో భాగంగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రసాయనాల న్యాయబద్ధమైన ఉపయోగాన్ని అవగాహన కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో సెమినార్లు, సమావేశాలు నిర్వహించామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఈ ప్రాంతంలో మిరప ప్రధాన పంటలలో ఒకటన్నారు. పంటను సురక్షితంగా ఉంచుకోవడానికి సకాలంలో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఐఐఎల్ ఫౌండేషన్ రైతులు, డీలర్ల అవగాహన కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. తద్వారా సరైన సమయంలో సరైన పరిష్కారం అందించవచ్చునన్నారు. ఇన్‌పుట్ డీలర్లు, రైతులు పూర్తి ఉత్సాహంతో హాజరై, అన్ని సెషన్‌లలో ఆసక్తి చూపడంతో కార్యక్రమం విజయవంతమైందన్నారు. దాదాపు 200 మంది ఇన్‌పుట్ డీలర్లు, రైతులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్సెక్టిసైడ్స్ (ఇండియా) లిమిటెడ్ జోనల్ మేనేజర్ బి.జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం కంటిపరీక్షలు నిర్వహించారు. జాతీయ అంధత్వ దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో 545 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థి దశలో తప్పనిసరిగా కంటి పరీక్ష చేసుకోవాలని దాని వలన కంటి లోపం ఉన్నట్లయితే ముందుగా గుర్తించడం వల్ల శాశ్వత అంధత్వానికి గురికాకుండా ఉంటారని, విద్యార్థులంతా జీవితాంతం కళ్లను గాయాల నుంచి కాపాడుకుంటూ, అవసరమైన మేరకు సెల్‌ఫోన్‌లు ఉపయోగించాలని, చదివేటప్పుడు, రాసేటప్పుడు సరైన వెలుతురు ఉండాలని ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్‌కె దాస్ అన్నారు. ఈ కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న 57 మంది విద్యార్థులను గుర్తించి 51 మందికి ఉచిత కళ్లద్దాలకు సిఫార్సు చేశారు. ఆరుగురు విద్యార్థులను ప్రత్యేక కంటిపరీక్షలకు జిల్లా ఆసుపత్రి టెక్కలికి రిఫర్ చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం సంరక్షణపై అగాహన కల్పించారు. స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గురుమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.కామరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు కె.రామిరెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి కె.శ్రీనివాసరావు, ఎంపిహెచ్ఎస్ ఎం.భాగ్యవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెటర్ కె.ఎల్.రాహుల్‌తో మెన్ ఆఫ్ ప్లాటినం ఎంఓయు

బలగ, అక్టోబర్ 12 ప్రభాతవార్త

దేశం అభిమానించే క్రికెట్ సీజన్ ప్రారంభమవుతున్న వేళ, ప్లాటినమ్ గిల్డ్ ఇండియా యొక్క మెన్ ఆఫ్ ప్లాటినమ్ ఇప్పుడు బాడ్మింటన్ స్టార్ కె.ఎల్.రాహుల్‌తో భాగస్వామ్యం చేసుకుని తమ నూతన ప్రచారం క్యారెక్టర్ ఇన్‌స్పైర్స్ ఆల్ (మంచి లక్షణం అందరికీ స్ఫూర్తి కలిగిస్తుంది)ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ప్లాటినమ్ గిల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా కన్స్యూమర్ మార్కెటింగ్ డైరెక్టర్ సుజల మార్డిస్ అన్నారు. మెన్ ఆఫ్ ప్లాటినమ్ కలెక్షన్ ధరించి వీటిలో అత్యంత ఆకర్షణీయంగా రాహుల్ కనిపిస్తాడన్నారు. అత్యంత అరుదైన లోహం ప్లాటినమ్‌ను నిర్వచించే అసాధారణ లక్షణాలను వివరించారు. బలం, స్థిరత్వం, స్వచ్ఛత, ధృడత్వంకు ప్రతీకగా ప్లాటినమ్ నిలుస్తుందన్నారు. విలువలు కలిగి ఉండడంతో పాటుగా ఇతరులకు స్ఫూర్తి కలిగించే చూపిస్తున్నామని ఫామస్ ఇన్నోవేషన్స్ క్రియేటివ్ డైరెక్టర్ టెన్జిన్ వాంగ్డీ అన్నారు.

## ఈకేవైసీతోనే పంటల బీమాకి అర్హత

సంతకవిటి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



ఇప్పటి వరకు ఖరీఫ్ 2022 లో 20869 ఎకరాల్లో 16216 మంది రైతులు పంటలు సాగు చేయడం జరిగింది. ఇప్పటి వరకు విఎఎ మరియు విఆర్‌ఓలు కలిపి 100 శాతం ఈక్రాప్‌ను ధృవీకరించడం జరిగింది. రైతు సోదరులు పంటల బీమా, పంట కొనుగోలు మొదలగు పథకాలకు అర్హత పొందాలంటే ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి తెలిపారు. ఇప్పటి వరకు 9927 మంది రైతులు 14727 ఎకరాలకు ఇకెవైసి చేయడం జరిగిందని తెలిపారు.. మిగతా రైతులు మీ రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి మీ ఈక్రాప్ వివరాలను సరి చూసుకుని ఈ నెల 14వ తేదీ లోగా ఈకెవైసి వేయాలని అన్నారు. ఇకెవైసి రైతుల జాబితాను మాత్రమే ఈ నెల 17వ తేదీ నుంచిసామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రాలలో ఉంచడం జరుగుతుందని అన్నారు. పంటల బీమా, ఎస్ఎంఎస్ మరియు పంట వివరాలతో ఉన్న ధృవీకరణపత్రం పొందాలన్నా ఇకెవైసి తప్పనిసరని చెప్పారు. కావున రైతులు మీ రైతు భరోసా కేంద్రంలో ఉండే సిబ్బందిని సంప్రదించి మీ ఈక్రాప్ వివరాలను సరి చూసుకుని ఈ నెల 14వ తేదీలోగా ఇకెవైసి చేయించుకోవాలని కోరారు.

## ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలి : తహశీల్దార్

వీరఘట్టం, అక్టోబర్ 12 ప్రభాతవార్త



గ్రామాల్లో ఓటు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలని తహశీల్దార్ జె.మాధవి బిఎల్‌ఓలకు ఆదేశించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లా డారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేందుకు గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఓటుకార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకునే విధంగా ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ వై.సూర్యారావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు జి.ప్రసాదరావు, కె.కృష్ణారావు, విఆర్‌ఓలు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

వీరఘట్టం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

వీరఘట్టం గ్రామం నుంచి బూరుగ గ్రామం వరకు రహదారికి ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆ గ్రామానికి చెందిన పలువురు అధికారులను కోరుతున్నారు. వీరఘట్టం నుంచి తమ గ్రామానికి వెళ్లే వరకు కారు చీకటి ఉండడం వలన రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నట్లు ఆరోపిస్తున్నారు. రహదారికి ఇరువైపులా పంట పొలాలతో పాటు చెరువు ఉండుట వలన భయంకరమైన విషసర్పాలు సంచరిస్తున్నాయని, వీటి కారణంగా ఎటువంటి ప్రమాదం వార్త వినాల్సి వస్తుందోనని తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నట్లు ఆరోపించారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని గతంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడం కూడా జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని బూరుగు గ్రామస్తులు కోరుతున్నారు.

## బావిలో పడి బాలిక మృతి



కోటబొమ్మాళి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలం లకందిడ్డి గ్రామంలో బావిలో జారిపడి గౌతు తేజేశ్వరి (15) బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. కొత్తూరు మండలం ఆకులకంపర గ్రామానికి చెందిన తేజేశ్వరి లకందిడ్డిలో గల తాతగారైన గంగిట్ల ఆనందరావు ఇంటిలో ఉంటూ జలుమూరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతోంది. దసరా సెలవులకు తాతగారింటికి వచ్చి బుధవారం తిరిగి పాఠశాలకు వెళ్లేందుకు బయలుదేరుతూ ఊరి చివరి బావికి నీళ్లకు అని వెళ్లి బావిలో జారి పడిపోయింది. నీళ్ల కోసం వెళ్లిన తేజేశ్వరి ఎంతకి రాకపోవడంతో చూసి చూసి వెతకడానికి వెళ్లిన కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు తేజేశ్వరి బావిలో తేలి ఉండడం కనిపించడంతో వెంటనే బయటకు తీసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై షేక్ ఖాదర్‌భాషా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నిరాహారదీక్షలో పాల్గొన్న పూజారి

కోటబొమ్మాళి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



ఈ మధ్యకాలంలో ప్రభుత్వం పేరు మార్చిన ఎన్‌టిఆర్ విశ్వవిద్యాలయానికి మరల ఎన్‌టిఆర్ పేరునే కొనసాగించాలని టెక్కలి అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన నిరాహారదీక్షలో మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ టెక్కలి నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ పాల్గొన్నారు. ఈమెతో పాటు కోటబొమ్మాళి మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, వాన లక్ష్మి, నాలుగు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

## రెచ్చిపోయిన చెయిన్ స్నాచర్‌లు

కంచిలి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



ఎప్పుడు ప్రశాంతంగా ఉండే కంచిలిలో చెయిన్ స్నాచర్ రెచ్చిపోయి మహిళ మెడలో గొలుసు తెంపుకుని పరారయ్యారు. దీంతో ఒక్కసారిగా కంచిలి ఉలిక్కి పడింది. కంచిలి ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం కంచిలి మల్లా కృష్ణ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న సాహుకారి వనిత తన పిల్లలను స్థానిక జెఎంజె స్కూల్‌లో విడిచిపెట్టి తిరిగి వస్తుండగా రాధాకృష్ణ మందిరం వద్ద పల్సర్ బైక్‌పై గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు నడుచుకుని వెళ్తున్న సాహుకారి వనిత మెడలో సుమారు లక్ష రూపాయల విలువ గల తులం ముప్పావు బంగారు పుస్తెలతాడు తెంపుకుని కంచిలి మెయిన్ రోడ్డు మీదుగా రైల్వే స్టేషన్ వైపు వెళ్లిపోయినట్లు తెలిపారు. వనిత ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఇంటికి మంచినీరు

కంచిలి, అక్టోబర్12 ప్రభాతవార్త



ప్రతి ఇంటికి మంచినీరు పంపిణీ చేస్తున్నట్లు జలజీవన్ మిషన్ టీం లీడర్ జె.వెంకటరమణ తెలిపారు. బుధవారం కంచిలి మండలం కత్తివరం గ్రామంలో సర్పంచ్ దుర్గాశి శివ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ కమిటీలో పంచాయతీ సర్పంచ్ చైర్మన్‌గా, సెక్రటరీగా క్యాషియర్‌గా వ్యవహరిస్తారని, అలాగే ఐదుగురు మహిళలతో పారిశుధ్యం మరియు మంచినీరు శుభ్రంగా ఉండేలా చూసేందుకు సబ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో 2024 సంవత్సరం సరికి భారతదేశంలో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా మంచినీరు అందివ్వాలని లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వినోద్‌కుమార్, ఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామపెద్దలు, మహిళలు, జెజెఎం సిబ్బంది, హారిక, భూదేవి పాల్గొన్నట్లు తెలిపారు.

శ్రీకాకుళం వార్త

## అధ్వాన్నంగా సున్నాపల్లి తీరం రహదారి

సంతబొమ్మాళి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం ఎం.సున్నాపల్లి గ్రామానికి వెళ్లే రహదారి అధ్వాన్నంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. ఐదేళ్లుగా రోడ్లను బాగు చేయాలని అధికారులు దృష్టికి తీసుకెళ్లినా చెవిటివాని ముందు శంఖం ఊదిన చందాన మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

## కొత్తూరు ఎడిఎ కార్యాలయంలో లింగాకర్షక బుట్టలు పంపిణీ

కొత్తూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త



కొత్తూరు ఎడిఎ కార్యాలయంలో లింగాకర్షక బుట్టలను ఎడిఎ రాజగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేసినట్లు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో కాండం తొలిచే పురుగు ఉధృతిని తెలుసుకునేందుకు ఈ లింగాకర్షక బుట్టలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కొత్తూరు డివిజన్ పరిధిలో కొత్తూరు, హిరమండలం, సరుబుజ్జిలి మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అందజేసినట్లు తెలిపారు. లింగాకర్షక బుట్టలను తమ తమ పరిధిలో ఉన్న రైతులకు పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే రానున్న రబీ కాలంలో మినుములు, పెసలు, జొన్నలు, రాగులు, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను చేసుకునేలా ప్రణాళికలు తయారు చేసుకునేలా సిబ్బందికి సూచనలు అందించారు. కార్యక్రమంలో ఎస్‌డిఎ బాబాజీ, ఎంటి సూర్యనారాయణ, పిఆర్‌పి నాగేంద్రతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కలమట

కొత్తూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఎన్ని రామన్నపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ తమ్మినేని పాపారావు సతీమణి లక్ష్మి ఇటీవల మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ మేరకు తమ్మినేని పాపారావు కుటుంబానికి తన ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో కలమట వెంట మండల తెలుగుదేశం క్యాడర్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో దీక్షగా పని చేయాలి

పాతపట్నం, అక్టోబర్ 12 ప్రభాతవార్త



రానున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఓట్లు నమోదు కార్యక్రమంలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఒక దీక్షలా పని చేసి నమోదు చేయించే బాధ్యత అందరిపై ఉందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బుధవారం పాతపట్నంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై నియోజకవర్గస్థాయి అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఒక ఉన్నతమైన వ్యక్తికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రతిపాదన చేశారని, అందరం మన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్‌ని పాతపట్నం నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు వేయించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పేరు ప్రఖ్యాతలు పెంచుతామని అన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం ఎంతో శాంతియుతమైన ప్రశాంతమైన నియోజకవర్గమని, ఇక్కడ ఎక్కువ శాతం మంది పట్టభద్రులు ఉన్నట్లు తెలిసిందని అన్నారు. ఈ నమోదు కార్యక్రమం బాధ్యతను అందరూ పాలు పంచుకుని 25 రోజుల్లో పూర్తిస్థాయిలో కష్టపడి నమోదు చేయించాలని కోరారు. ఐదు మండలాల నుంచి వచ్చిన పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో పోలింగ్ వరకు అభ్యర్థి ముఖం చూసేవాళ్లం కాదని, అటువంటి పరిస్థితి జగన్మోహన్‌రెడ్డి కాలములో లేదని ప్రస్తుతం నమోదుకు ముందే అభ్యర్థి ముఖం చూడగలుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు సంఘ చైర్మన్‌మామిడి శ్రీకాంత్, పాతపట్నం పిఎసిఎస్ అధ్యక్షులు మిరియాబిల్లి శ్యామసుందరరావు, ఎఎంసి చైర్మన్ కొండల అర్జునరావు, పాతపట్నం మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, మెళియాపుట్టి వైసిపి నాయకులు బాలరాజుతో పాటు నియోజకవర్గ నలుమూలల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

రేగిడి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



శ్రీకాకుళం పట్టణంలో గల గురజాడ ఎడ్యుకేషనల్ సొసైటీలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెహ్రూ యువజన కేంద్రం జిల్లా యువజన అధికారి కె.వెంకట ఉజ్వల్ ఆధ్వర్యంలో యువతకు ఆరు రకాలతో కూడిన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంను జిల్లా యువజన అధ్యక్షుడు మినిస్టర్ ధర్మాన ప్రసాదరావు తనయుడు ధర్మాన రాం మనోహర్‌నాయుడు, జిల్లా ఎస్‌పి జి.ఆర్.రాధికలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ యువజన జిల్లా కేంద్రం యువజన అధికారి వెంకట ఉజ్వల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యువతను ప్రోత్సహించేందుకు కూచిపూడి నృత్యం, భరతనాట్యం, వ్యాసరచన, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన మినిస్టర్ తనయుడు జిల్లా యువజన అధ్యక్షుడు రామ్ మనోహర్‌నాయుడు జిల్లా ఎస్‌పి జిఆర్ రాధికలు మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అమోఘమైనదని అన్నారు. ఎస్‌పి రాధిక మాట్లాడుతూ ఎవరిలో ఎంతటి శక్తి ఉందో తెలియదని ప్రతి ఒక్కరిలో ఖచ్చితంగా తెలియని శక్తి ఉంటుందని విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా ముందుకు సాగాలని తల్లిదండ్రులకు, గురువులకు పేరు తెచ్చి దేశానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. గురజాడ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ సంయుక్త ప్రిన్సిపాల్ పులకండం శ్రీనివాసరావులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తమ కళాశాలలో కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశపౌరులుగా దేశం పేరు ప్రఖ్యాతలు ప్రపంచవ్యాప్తంగా తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ పోటీలలో శ్రీకాకుళం ఆదిత్య నృత్య కళాక్షేత్ర విద్యార్థులు, శివశ్రీ నృత్యనికేతన్ విద్యార్థులు, పరిమళ నృత్య బృందం, నైరా అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థులు, ఐతమ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. శివశ్రీ నృత్యనితకేతన్ శ్రీకాంత్ టీం ప్రథమస్థానం సాధించిందని వీరు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడ్డారని నెహ్రూ యువజన కేంద్రం జిల్లా యువజన అధికారి ఉజ్వల్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు జిల్లా ఎస్‌పి జిఆర్ రాధిక, ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి జి.శ్రీనివాసరావు, సిఇఓ సెట్‌శ్రీ బివి ప్రసాదరావు, తదితరులు చేతులు మీదుగా పారితోషికం, మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్‌పి జి.ఆర్.రాధిక తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, నీరజా సుబ్రమణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఎంఎవై కాలనీ ఇళ్ల ప్రగతిపై పర్యవేక్షించిన పీడీ

సారవకోట, అక్టోబర్ 12 ప్రభాతవార్త



పిఎంఎవై గ్రామీణ పథకం 2021-22 ఆర్థిక సంవత్సరంనకు జిల్లా మొత్తంపై 3054 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కాగా సారవకోట మండలంకు 177 మంజూరైనట్లు, వీటి ప్రగతిపై బుధవారం నౌతల, పెద్దలంబ గ్రామాల్లో హౌసింగ్ శాఖ పీడీ ఎన్‌గణపతి రావు పర్యవేక్షించారు. ఒక ఇంటికి రూ.1,80,000లు ప్రభుత్వం చెల్లిస్తుందని, ఇందులో ఎన్ఆర్ఇజిఎస్ గ్రాంటు 30వేలు వాటా ఇస్తున్నారని తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు జిల్లాలో 77,550 మందికి రాగా 35694 ఇళ్లు నిర్మాణాలు అవుతున్నాయని, 12158 ప్రారంభించాల్సి ఉందని, సామూహిక గృహ ప్రవేశం 28026 ఇళ్లు లక్ష్యం కాగా 11097 మంది పనులు ప్రారంభించారని తెలిపారు. ఈ పర్యవేక్షణలో డిఇఇ అప్పారావు, ఎఇఇ ప్రసాదరావు పాల్గొన్నారు. కలెక్టర్ వారానికి కనీసం 5వేలు ఇళ్లు పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

## కంచమ్మతల్లి హుండీ ఆదాయం రూ.34,000

కంచిలి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



కంచమ్మతల్లి హుండీ ఆదాయం 34వేల రూపాయలు వచ్చినట్లు కమిటీ చైర్మన్ మద్దిలి ఆనంద్ తెలిపారు. సెప్టెంబర్ నెలకు గాను ఈ ఆదాయం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో గుడియా దొయాస్వామి, రత్నాల భాస్కరరావు, సిహెచ్ బాబూరావు, కృష్ణమూర్తి, వంకల ఉమాపతి, పిట్ట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే 'కాంతారా'

హోంబలే ఫిల్మ్ సంస్థ తీస్తున్న సినిమాల్లో ఎక్కువగా పాన్‌ఇండియా రేంజ్ సినిమాలే ఉండటం గమనార్హం.. యశ్, ప్రశాంత్‌నీల్‌తో కేజీఎఫ్ సినిమా తీసి బ్లాక్ బస్టర్ హిట్‌ను సొంతం చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఎంతోపేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. హోంబలే ఫిల్మ్ సంస్థ ఆ తర్వాత కేజీఎఫ్2 కూడ సంచలన విజయం సాధించింది.. ప్రస్తుతం ఈసంస్థ రిషబ్ శెట్టి కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం కాంతారా.. రిషబ్‌శెట్టి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో కిశోర్ కుమార్, అచ్యుత్‌కుమార్, సప్తమి గౌడ, ప్రమోద్‌శెట్టి , ప్రకాష్ తదితరులు నటించారు. ఈచిత్రాన్ని విజయ్ కిరగందూర్ నిర్మించారు. ఈసినిమా నుంచి విడుదలైన టీజర్ ,ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. కన్నడలో సెప్టెంబర్ 30న



ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఈచిత్రంలో భారీ స్పందన రాబట్టింది.. తాజాగా ఇతర భాషల్లో కూడ డబ్‌చేసి రిలీజ్ చేస్తున్నారు.. తెలుగు రైట్స్‌ను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సొంతం చేసుకుని గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా రిలీజ్ చేయనున్నారు.. కాంతారా అంటే సంస్కృత భాషలోఏ అడవి ప్రేమ చూపిస్తే.. అంతకుమించిన ప్రేమను, విధ్వంసం సృష్టిస్తే అంతకంటే ఎక్కువ విధ్వంసాన్ని రిటర్న్ గిఫ్ట్‌ఆ ఇవ్వటం అడవి తల్లి నైజం.. ప్రేమ భావోద్వేగాలు, గ్రామీణ వాతావరణాన్నిఆహ్లాదంగా చూపించిన ఈచిత్రం ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. ఈచిత్రం ఈనెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. అల్లు అరవింద్ మాట్లాడుతూ, డిఫరెంట్ ఫిల్మ్ కావాలనుకునేవారికి కాంతారా కచ్చితంగా నచ్చుతుందన్నారు. రిషబ్‌శెట్టి డైరెక్టు చేయటమే కాకుండా అద్భుతంగా యాక్ట్‌చేశాడని అన్నారు.. హీరో, డైరెక్టర్ రిషబ్‌శెట్టి మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ భారత పరిశ్రమలో అగ్రస్థానంలో ఉందన్నారు. యూనివర్సల్ కథతో వస్తున్న ఈచిత్రం అందరికీ నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ సప్తమి గౌడ, లిరిసిస్ట్ రాంబాబు గోశాల తదితరులు మాట్లాడారు.

# 'ఓరి దేవుడా' నుంచి బ్యూటిఫుల్ సాంగ్

గుండెల్లోన గుండెల్లోన నిన్ను దాచేసి.. జాగ్రత్తగా చూసుకుంటాను.. అని తన ప్రేయసి బుజ్జమ్మకి చెబుతున్నాడు హీరో విశ్వక్‌సేన్. ఇంతకీ ఆ బుజ్జమ్మ ఎవరు,...ఆమెను విశ్వక్‌సేన్ ఎందుకు ప్రేమించాడు. అనే విషయాలు తెలియాలంటే ఓరి దేవుడా సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్. విశ్వక్‌సేన్ , మిథిలా పాల్కర్ , ఆశాభట్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ఓరి దేవుడా... ప్రముఖ నిర్మాణ సంస్థ పివిపి బ్యానర్స్ ప్రసాద్ వి.పొట్లూరి నిర్మాతగా అశ్వత్ మారి ముత్తు



ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. స్టార్ హీరో వెంకటేష్ ఇందులో దేవుడు పాత్రలో కన్పించబో తున్నారు. ఈసినిమాను దీపావళి కానుగా అక్టోబర్ 21న విడుదల చేస్తున్నారు. రీసెంట్‌గా ఈ రొమాంటిక్ కామెడీ నుంచి విడుదలైన ట్రైలర్‌నుచూసిన వారందరూ ఎక్స్‌ట్రార్డినరీ అంటూ అప్రీషి యేట్ చేస్తున్నారు. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈనేపథ్యంలో యూనిట్ ఈచిత్రం నుంచి గుండెల్లోన.. అనే బ్యూటిఫుల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. కోలీవుడ్ సంగీత దర్శకుడు అనిరుధ్ సంగీతం అందించారు.. అనిరుధ్ తనదైన వాయిస్‌తో ఈ పాటను పాడి దానికి మరింత అందాన్ని తీసుకొచ్చారు.. స్టార్ హీరో వెంకటేష్ ఈచిత్రంలో స్టైలిష్ దేవుడిగా కన్పించనున్నారు.. దీపావళి సందర్భంగా ఈచిత్రం అక్టోబర్ 21న విడుదల కానుంది.

# సాయితేజ్ చిత్రానికి అజనీష్ లోక్‌నాధ్ సంగీతం

సుప్రీమ్ హీరో సాయితేజ్ నటిస్తున్న నూతన చిత్రానికి పాన్‌ఇండియా సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల విక్రాంత్ రోణ , కాంతారా చిత్రాలకు సంగీతం అందించిన ఆయన ఇపుడు సాయితేజ్ చేస్తున్న మిస్టికల్ థ్రిల్లర్‌కు అద్భుతమైన స్వరాలు, నేపథ్య



సంగీతం అందించబోతున్నారు.. భారీ బడ్జెట్ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న శ్రీ వెంకటేశ్వర సినీచిత్రం ఎల్ఎల్‌పి వైవిధ్యమైన సినిమాలకు కేరాఫ్‌గా నిలిచే సుకు మార్ రైటింగ్ సంస్థల సంయుక్త నిర్మాణంలో ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్‌ఇండియా దర్శకుడు సుకుమార్ వద్ద రచన విభాగంలో పనిచేసిన కార్తిక్ దండు ఈచిత్రానికి దర్శకుడు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలోఉంది.. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# 'దోస్తాన్' ఫస్ట్‌లుక్ పోస్టర్

శ్రీసూర్య మూవీస్ క్రియేషన్స్ పతాకంపై సిద్ స్వరూప్, కార్తికేయరెడ్డి ఇందుప్రియ, ప్రియపల్లవి నటీనటులుగా సూర్యనారాయణ అక్కమ్మ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దోస్తాన్.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకుని సెన్సార్‌కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈసందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను తెలంగాణ మంత్రి హరీష్ రావు చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే మంచి కాన్సెప్ట్ ఉన్న కథను ఎంచుకుని చేసుకుని తీశారని అన్పిస్తోందన్నారు. మంచి కథను సెలక్ట్ చేసుకుని తెరకెక్కించిన దర్శక, నిర్మాత సూర్యనారాయణకు ఈసినిమా బిగ్‌హిట్ ఇవ్వాలన్నారు. అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శక, నిర్మాత సూర్యనారాయణ మాట్లాడుతూ, కథ నచ్చటంతో ఈసినిమా చేసినట్టు తెలిపారు. అందరి సహకారంతో సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తుందని, అందరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు. నటుడు సిద్ స్వరూప్ తదితరులు మాట్లాడారు.






# 'తగ్గేదే లే' జానపద గీతం

భద్ర ప్రొడక్షన్స్ బ్యానర్ నుంచి రూపొందిన న్యూఏజ్ క్రైమ్ థ్రిల్లర్ 'తగ్గేదే లే'.. యువ హీరో నవీన్ చంద్ర లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని శ్రీనివాస్ రాజు తెరకెక్కిస్తున్నారు... ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఇంట్రెస్టింగ్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇపుడు మేకర్స్ ఈసినిమా నుంచి తగ్గేదే లే.. అనే స్పెషల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటనుమరో యంగ్ హీరో రాజ్‌తరుణ్ విడుదల చేశారు.. ఈ మాసివ్ జానపద పాటలోమాస్ బీట్‌కు నైనా గంగూలీ ఆకట్టుకునే డ్యాన్స్ చూసిన ప్రతి ఒక్కరికీ ఓ ట్రాన్స్‌లోకి తీసుకెళ్తుంది.. ప్రోమోలో అద్భుతమైన డాన్స్ మూమెంట్స్ కన్పిస్తుండగా, లిరికల్ వీడియోలోఇంకా ఏదో కొత్త ఉంటుందనే ఓ అభిప్రాయం కల్గిస్తోంది.. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. మాసివ్ బీట్‌కు నైనా గంగూలీ చేసిన డాన్స్ అందరినీ మెప్పిస్తుంది.. దివ్యా పిళ్లై, అనన్య సేన్ గుప్తా హీరోయిన్లుగా నటిస్తున్నారు. త్వరలోనే ఈసినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# దేవిశ్రీ 'ఓ పరి' తెలుగు వెర్షన్‌లాంచ్

టీసిరీస్ అధినేత భూషణ్‌కుమార్, రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్‌ను సరి కొత్తగా చూపించేశారు. ఓ సరి అంటూ ప్రైవేట్ అల్బమ్‌ను హిందీ లో రిలీజ్ చేశారు. ఈపాటకు రణ్ వీర్ సింగ్ విడుదల చేయగా, ఆడి యెన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది.. ఇక ఇపుడు ఈ పాటను తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేశారు. తెలుగులో కింగ్ నాగార్జున ఈ పాటను విడుదల చేశారు. తమిళంలో కమల్‌హాసన్ రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ బిగ్‌బాస్ స్టేజ్ మీద దేవిశ్రీ ప్రసాద్ చేసిన ఈ పాటను



రిలీజ్ చేసి అభినందించారు. అనంతరం నాగార్జున మాట్లాడారు. దేవిశ్రీ రాసి, పాడి, కంపోజ్ చేసిన ఓ పరి పాట హిందీలో అద్భుతమైన విజయం సాధించిందన్నారు.. ఇపుడు ఈపాటను తెలుగులోనూ రిలీజ్ చేశారని, మన తెలుగువారికి కూడ ఈ పాట కచ్చితంగా నచ్చుతుంద న్నారు. దేవిశ్రీ ప్రతిభను చూస్తే నాకు ముచ్చటేస్తుందన్నారు. ఇంత మంచి పాటను కంపోజ్ చేసినందుకు దేవిశ్రీకి కంగ్రాట్స్ అని తెలిపారు. దేవిశ్రీప్రసాద్ మాట్లా డుతూ, నాగార్జున్, కమల్‌సార్‌లకు ధన్యవాదాలు అని తెలిపారు. నా ఈ కష్టంలో వారి సాయం ఎంతో విలువైందన్నారు. ఇంటర్నేషనల్ సాంగ్ చేయాలనే నా ఆలోచనను ముందు కమల్‌హాసన్ గారితోనే పంచుకున్నానని అన్నారు. ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలతోనే ఈపాటను పూర్తిచేయ గలిగానని అన్నారు. ఓ పరి పాటకు హిందీలో మంచి స్పందన వచ్చిందన్నారు.

# సెన్సేషనల్ హిట్ రీరిలీజ్



ప్రస్తుతం టాలీవుడ్‌లో మరో కొత్త ట్రెండ్ నడుస్తోందనే చెప్పాలి.. స్టార్‌హీరోలకు సంబంధించి అనేక సినిమాలు మళ్లీ విడుదలై ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తున్నాయి..తాజాగా మాస్ మహారాజా రవితేజ సెన్సేషనల్ హిట్ మూవీ విక్రమార్కుడు చిత్రం తన బర్త్‌డే కానుకగా 4కె వెర్షన్‌లో రిలీజ్ కానుందని తెలుస్తోంది.. వచ్చే ఏడాది జనవరి 26న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు మరోసారిరాబోతోందని సమాచారం. పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

**అభిరామ్ వర్మ, సాత్వికా రాజ్ హీరోహీరోయిన్లుగా డైరెక్టర్ బాలు శర్మ దర్శకత్వం వహించిన చిత్రం నీతో.. పృథ్వీ క్రియేషన్స్ మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది.. ఎవిఆర్ స్వామి, కీర్తన, స్నేహల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. అక్టోబర్ 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా సాత్వికా రాజ్ ఈచిత్రం గురించి మాట్లాడారు.**



## రెగ్యులర్ లవ్‌స్టోరీగా ఉండదు:

ఈచిత్రంలో నా పాత్ర. పెద్దగా ప్రాబ్లమ్స్ అంటూఏమీ లేని ఒక బిజినెస్ ఫ్యామిలీకి చెందిన అమ్మాయిగా కన్పిస్తాను. ఒక ఎంగేజ్మెంట్ అయిన అమ్మాయికి కొన్ని అనుకోని పరిస్థితుల వల్ల ఎటువంటి ప్రాబ్లమ్స్ వచ్చాయి.. వాటిని ఎలా ఫేస్ చేసింది అనేదే కథ.. పూర్తిగా చెప్పాలంటే ఇదొక లైట్ లవ్‌స్టోరీ జర్నీ.. కానీ రెగ్యులర్ లవ్‌స్టోరీగా కాకుండా డిఫరెంట్‌గా ఉంటుంది. వెడ్డింగ్ ఇన్స్యూరెన్స్ అనే థీమ్‌తో ఈసినిమా సాగుతుంది.. వివేక్‌సాగర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆయన తో అంతగా ఇంటరాక్షన్ లేదు..కానీ మా సినిమాకు మంచి మ్యూజిక్ ఇచ్చారు.. సాంగ్స్ అన్నీచాలా బాగుంటాయి.. కథకు ఏం కావాలి.. అది తన మ్యూజిక్ ద్వారా వివేక్ సాగర్ అందించారు.అభిరామ్ చక్కటి కోస్టార్.. ఆయనతో వర్క్‌చేయటం చాలా ఆనందంగా ఉంది.. అభిరామ్ మంచి సపోర్టివ్ యాక్టర్.. కొన్ని సీన్స్ తీసినపుడు కానీ షాట్స్‌లో రియాక్షన్స్ లో డైలాగులు విషయంలో చాలా మంచి హెల్ప్ చేశాడు.. ఈచిత్రం కచ్చితంగా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

# షూటింగ్ తుది దశలో కళ్యాణ్‌రామ్ మూవీ

వైవిధ్యమైన పాత్రలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న నంద మూరి కథానాయకుడు, డైనమిక్ స్టార్ నందమూరి కళ్యాణ్‌రామ్, రీసెంట్‌గా విడుదలైన బింబిసారతో సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ సాధించిన ఆయన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొం దుతున్న సంగతి తెలిసిందే.. నందమూరి కళ్యాణ్‌రామ్ 19వ చిత్రమిది.. రాజేంద్రరెడ్డి



దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మిస్తున్నారు.. కళ్యాణ్‌రామ్‌సరసన ఆషిక రంగనాధ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. రీసెంట్‌గా జరిగిన గోవా షెడ్యూల్‌తో దాదాపు సినిమా పూర్తయ్యింది. చివరి షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కానుంది. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.. త్వరలో ఈసినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# టొవినో థామస్ త్రిపాత్రిభినయం

స్టార్ హీరో టొవినో థామస్ తన కెరీర్‌లో తొలిసారిగా త్రిపాత్రాభినయం చేస్తున్న పాన్ ఇండియా చిత్రం 'అజయంతే రందం మోషణం'. ఈచిత్రానికి నూతన దర్శకుడు జితిన్‌లాల్ దర్శకత్వం వహిస్తున్నారు. మూడు యుగాల కథాంశంతో తెరకెక్కుతున్న ఈచిత్రంలో టొవినో మూడు పాత్రల్లో కన్పించనున్నారు.. టైటిల్ క్యారెక్టర్స్ మణియన్, అజయన్, కుంజికే పాత్రలు పోషించ



నున్నారు.. సుజిత్ నంబియార్ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. తాజాగా ఈచిత్రం పూజాకార్యక్రమాలు ఘనంగా జరిగాయి.. అజయంతే రందం మోషణం పాన్ ఇండియన్ చిత్రంగా రూపొందుతోంది. ఈచిత్రం 3డిలో విడుదల కానుంది.. కృతిశెట్టి,. ఐశ్వర్యరాజేష్, సురభి లక్ష్మి కథానాయికలుగా నటిస్తున్నారు.. సౌత్‌ఇండియన్ సెన్సేషన్ కృతిశెట్టికి ఇది తొలి మలయాళ చిత్రం.. యూజిఎం ప్రొడక్షన్స్ సంస్థ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. మేజిక్ ఫ్రేమ్స్ కూడ నిర్మాణంలో పాల్పంచుకోనుంది.. ఈసినిమా కథలో కేరళలోని కలరి అనే మార్షల్ ఆర్ట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఉంది.. ఈచిత్రానికి తమిళ హిట్ మ్యూజిక్ డైరెక్టర్ దీపు నైనాన్ థామస్ సంగీతం అందిస్తున్నారు. యాక్షన్ సీన్స్ ఉన్నందున టొవినో ఇటీవల కలరి విద్యలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.

**మంచి స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటూ, విభిన్న సినిమాలు రూపొందించే నిర్మాత కెకె రాధామోహన్. హీరో ఆది సాయికుమార్ హీరోగా శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌లో ఫణికృష్ణ సిరికి దర్శకత్వంలో ఆయన నిర్మించిన యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ క్రేజీ ఫెలో.. దిగంగన సూర్యవంశీ, మిర్నా మీనన్ హీరోయిన్లు.. అక్టోబర్ 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత కెకె రాధామోహన్ మీడియాతో మాట్లాడారు.**



**ఈచిత్రం దసరా, దీపావళికి మధ్యలో విడుదల అవుతోంది కదా.. ఇది ఎలాంటి సమయం అనుకుంటున్నారు?**

కోవిడ్ కారణంగా ఆగిన చిత్రాలు గత మూడు నెలలుగా వరుసగా రిలీజ్ అవుతున్నాయి.. సెప్టెంబర్‌లో విడుదల చేద్దామని అనుకున్నాం. కానీ చాలా సినిమాలు వరుసలోఉన్నాయి. ఇలాంటి

## అందరూ ఎంజాయ్ చేసే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్:

పరిస్థితుల్లో అక్టోబర్ 14న మంచి డేట్ అన్పించింది.. నవంబర్, డిసెంబర్‌లో కూడ వరుసగా సినిమాలు ఉన్నాయి.. అయితే ప్రస్తుతం ఆడియెన్స్‌ను థియేటర్స్‌కు రప్పించటం పెద్ద సవాల్.. క్రేజీ ఫెలో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. ట్రైలర్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు వైవిధ్యమైన ప్రమోషన్స్ చేస్తున్నాం.. రెండు వెహికిల్స్ తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతున్నాయి.. ప్రతి చోటా ట్రైలర్, సాంగ్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేశాం.. దీంతోపాటు టివి కమర్షియల్, పోస్టరన్స్, గూగుల్ యాడ్స్, అన్నిరకాలుగా కూడ జోరుగా ప్రచారం చేస్తున్నాం.. క్రేజీఫెలో మంచి వినోదం ఉన్న చిత్రం.. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తారనే నమ్మకం ఉంది..

**కథలో మీకు నచ్చిన అంశాలు?**

క్రేజీ ఫెలో కథ చాలా బాగుంటుంది.. నేను కథనే బలంగా నమ్ముతాను.. బలమైన కథ ఇది.. నూతన దర్శకుడు ఫణికృష్ణ చెప్పినట్టే చక్కగా తీశారు.. అదికి సరిపడే కథ ఇది. ఆది లుక్ డిఫరెంట్‌గా ఫ్రెష్‌గా ఉంటుంది. ఆది క్యారెక్టర్ చాలా క్రేజీగా కొత్తగా ఉంటుంది.. కథలో చాలా క్యూరియాసిటీ ఉంటుంది. చాలా క్లీన్ సినిమా... యూత్, ఫ్యామిలీ, ఇలా అన్నివర్గాల ప్రేక్షకులు చూసి రెండున్నర గంటపాలు హాయిగా ఎంజాయ్ చేసే సినిమా క్రేజీఫెలో..

**మీ నిర్మాణంలో తృప్తినిచ్చిన చిత్రాలు?**

కథ పరంగా అధినేత నాకు చాలా తృప్తినిఇచ్చింది.. ఏమైయింది ఈ వేళ ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. మారుతి లాంటి దర్శకులు ఆ సినిమాతోనే స్ఫూర్తి పొంది సినిమాలు చేశామని చెబుతుంటారు. పంతం సినిమాలో ఇచ్చిన సందేశం కూడ నచ్చుతుంది.. కమర్షియల్‌గా మంచి గుర్తింపు తెచ్చిన చిత్రం. రవితేజ బెంగాల్ టైగర్, బెంగాల్ టైగర్ నిర్మాత అనే గుర్తింపు తెచ్చింది..

**సంగీతం గురించి?**

ఆర్ఆర్ ధ్రువన్ అప్ కమింగ్ మ్యూజిక్ డైరెక్టర్. చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. 5 పాటలు డిఫరెంట్ వేరియేషన్స్‌లో చేశాడు.. ఆర్ఆర్‌ని కూడ చాలా బ్రిలియంట్‌గా చేశాడు.. మ్యూజిక్ విషయంలో తృప్తిగా ఉంది.

**కొత్తగా చేయబోయే చిత్రాలు?**

ప్రస్తుతం ఆయుష్ శర్మతో ఒక హిందీ ప్రాజెక్టు చేస్తున్నాను. ఇంకో రెండు ప్రాజెక్టులు ఫైనల్ చేశాం.. త్వరలోనే వివరాలు తెలియజేస్తాం.

# భర్తకు బుద్ధిచెప్పటానికి చేసిన పోరాటం



సింహా కీలకపాత్రలోనటించిన తాజా చిత్రం 'అమ్ము'.. ఐశ్వర్యలక్ష్మి, నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటించారు.. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటిటిలో ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ట్రైలర్‌ను విడుదల చేశారు.. మంచి భర్త దొరకాలని, అతనితో సంతోకరమైన జీవితాన్ని గడపాలని కలలు గనే మధ్యతరగతి అమ్మాయి అమ్ము... పోలీసు ఆఫీసర్ అయిన రవి (నవీన్ చంద్ర)ను వివాహం చేసుకుంది.. వివాహం అనేది ఒక అద్భుత కత అని నమ్మిన అమ్ము లైఫ్‌లో ఏదీ సరిగ్గా జరగటం లేదు. కొన్నాళ్లపాటు అన్యోన్యంగా కాపురం చేసినప్పటికీ కోపిష్టి పోలీసైన రవికారణంగా గొడవలు స్టార్ట్ అవుతాయి. తన భర్తకు గుణపాఠం చెప్పఆనికి పోలీసు శాఖను ఉపయోగిస్తుంది అమ్ము. అక్టోబర్ 19న అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

గరుగుబిల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా జరిగింది. స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు మండల సర్వసభ్య సమావేశానికి అనివార్య కారాణాల వలన హాజరు కాకపోవడంతో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు బత్తుల లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్యసమావేశం నిర్వహించారు. రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో భవన నిర్మాణ పనులు ప్రారంభించి దాదావు మూడు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ఎందుకు పూర్తి చేయలేదని ఎంపిటిసి సభ్యులు కోట భరత్‌కుమార్ ప్రశ్నించారు. భవన నిర్మాణపు పనులు పూర్తి చేయనప్పుడు ఎందుకు నిర్మాణ పనులు ప్రారంభించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుభరోసా కేంద్రాలు గ్రామ సచివాలయ భవనాలు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు అంటున్నారని అయితే భవనాలు పూర్తయిన వాటికి బిల్లులు సకాలంలో చెల్లించగలరా అని నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ ప్రశ్నించారు. అదేవిధంగా భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసిన వారికి బిల్లులు సకాలంలో చెల్లించనున్నామని భరోసా ఇవ్వగలరా అని ఇంజనీరింగ్ అధికారిని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు మండల ఇంజనీరింగ్ అధికారి సరైన సమాధానం చెప్పలేక తడబడ్డారు. వల్లరిగుడబ గ్రామం చినగుడబ గ్రామ సచివాలయ పరిధిలో ఉన్నప్పటికీ తమ గ్రామంలో రైతుభరోసా కేంద్రం వెల్నెస్ సెంటర్‌నైనా నిర్మించాలని వైస్ ఎంపిపి భత్తల లక్ష్మి సర్పంచ్ రౌతు గోవిందనాయుడు అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళనున్నామని ఎంపిడిఒ జి.పైడితల్లి సమాదానమిచ్చారు. ఈ సమావేశంలో వైస ఎంపిపి నేరడుబిల్లి లక్ష్మి, ఎంఇఒ నగిరెడ్డి నాగభూషణరావు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ గౌరీశంకరరావు, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.సురేష్‌కుమార్, ఎ.ఒ రేగిడి విజయభారతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎస్.సురేఖ, ఆర్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14లోపు ఇకెవైసి నమోదు చేయాలి

కొత్తవలస, అక్టోబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని రైతులందరూ ఈ నెల 14వ తేదీ లోపు ఇకెవైసి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి బి.చంద్రకళ తెలిపారు. బుధవారం కొత్తవలస మండలం రైతుభరోసా కేంద్రంలో రైతులకు ఇకెవైసి నమోదు చేసే కార్యక్రమం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌లో 2022లో 6540 ఎకరాలలో పంటల సాగు చేయడం జరిందని రైతు సోదరులు పంటలు బీమా, పంటల కొనుగోలు మంజూరు పథకాలకు అర్హత పొందాలంటే ఇకెవైసి తప్పనిసరి అని కాబట్టి రైతు సోదరులు, మీ రైతు భరోసా కేంద్రాలకు వెళ్ళి మీ ఇ క్రాప్ వివరాలు సరి చూసుకుని ఈ నెల 14వ తేదీలోగా నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం రైతుల జాబితాను మాత్రం ఈ నెల 17 నుంచి సామాజిక తనిఖీ కోసం రైతుభరోసా కేంద్రాలలో ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విఎఎలు, విఆర్ఒ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టపాసులు పేలి ఇద్దరికి గాయాలు



బొండపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని గొల్లుపాలెం గ్రామంలో బుధవారం చింపు బుడ్డీలు తయారు చేస్తున్న సమయంలో అవి పేలడంతో అదే గ్రామానికి చెందిన రొంగలి గురప్పు, రొంగలి అసిరమ్మలకు తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని 108 వాహనంలో విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్.ఐ ఎస్.రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపడాలి

బాడంగి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



సాంకేతిక పరిజ్ఞానం మెుగుపడాలని ఎ.డి. ఆర్.డాక్టర్ పి.ఇ.కె.జగన్నాథరావు అన్నారు. స్థానిక ఎత్తుకానా సమీపన గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో బుధవారం ఆయన సందర్శించిన సమయంలో దీక్షా నిర్వహిస్తున్న ఎఫ్.పి.ఒలు పనితీరును పరిశీలించి వారికి సాంకేతిక సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రైతుల వద్ద తీసుకునన పలు పంటలను గ్రేడింగ్ చేసి అమ్మేటపుడు వాటిలో ఎలాంటి లోపాలు ఉండకూడదని ఆయన సిబ్బందికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వస్తువులు ప్యాకింగ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని వాటిని వినియోగదారులకు అందే వరకు ఎటువంటి లోపాలు కనబడకూడదని ఆయన సూచనలు చేశారు. ప్యాకింగ్ చేసే సమయంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి వాటిని జాగ్రత్తగా ప్యాక్ చేయాలని సాంకేతిక సలహాలు ఇవ్వడం జరిగింది. దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న పలు ఎఫ్ఇఒలు రైతులు పండించిన పంటలను తీసుకుని మార్కెటింగ్ చేసినప్పుడు కూడా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎడిఆర్ డాక్టర్ జగన్నాథరావు అన్నారు. ఆయన దీక్ష వమిళా వెల్పేరు సొసైటీ వారు చేస్తున్న కార్యక్రమాలపై సిఇఒ శాంతిని అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు శాస్త్రవేత్తలు ఎ.ఆర .ఎస్. తేజేశ్వరరావు, స్వాతి పలువురు శాస్త్రవేత్తలు అధికారులు ఉన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు భాగస్వాములు కావాలి : కమిషన్ రాష్ట్ర చైర్మన్ కేసలి అప్పారావు



నెల్లిమర్ల, అక్టోబరు 12 ప్రభాతవార్త

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. మండలంలోని పారసాం ఉన్నత పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. ఉపాధ్యాయులతోనూ, విద్యార్దులతోనూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు తమకు రాజ్యాంగ పరంగా ఉన్న హక్కుల గురించి అవగాహన చేసుకోవాలని అన్నారు.హక్కుల ఉల్లంఘన జరిగినా, వేధింపులకు గురయినా 1098కు ఫోన్ చేయవచ్చని ఆయన సూచించారు. విద్యార్దులు తమ వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల దృష్టి పెట్టాలని అన్నారు. ప్రధానంగా బాలికలు ఇతరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సేఫ్టీ టచ్, అన్‌సేఫ్టీ టచ్ గురించి తెలుసుకోవాలని అప్పారావు వివరించారు.బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఒకవేళ అలాంటి ప్రయత్నాలు జరిగితే పోలీసులను ఆశ్రయించవచ్చని అన్నారు. విద్యార్ధినీ విద్యార్దులు విద్యపై దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకం వంటలను, భోజన పదార్ధాలను ఆయన పరిశీలించారు. రుచి కరమైన ఆహార పదార్దాలను అందించే విధంగా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మూడురాజధానులపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై చూపాలి

బొబ్బిలి, అక్టోబర్ 12 ప్రభాతవార్త



మూడురాజధానులపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధిపై చూపాలని బొబ్బిలి తెలుగు దేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌వి ఎస్‌కెకె రంగారావు (బేబినాయన) అన్నారు.బుదవారం స్థానిక ధర్బార్ మహల్లో పార్టీ పెద్దలతో విలేకర్ల సమావేశం పెట్టారు .ఈసమావేశంలో ఆయన మూడురాజధానుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు. అబివృద్ధి ఎక్కడ చేస్తున్నారని ప్రశ్నించారు. మూడు రాజధానులు పేరుతో విశాఖకు ఎన్ని పరిశ్రమలు తెచ్చారని అన్నారు. ఉత్తరాద్రాలో సాగునీరు ప్రోజెక్టులు ఎక్కడ తెచ్చారని అన్నారు. అమరావతి రైతులుపాధయాత్రలకు అడ్డుపడపడడానికి సిద్దం అవుతున్నారంటే వీరు ప్రజల పట్ల ఎలా ప్రవర్తించడం ఎలాఅని అన్నారు. మూడురాజధాలకు చట్టబద్ధత లేదని సర్వోన్నత న్యాయ స్థానం ఎన్ని సార్లు చెప్పినా వినికడ లేకపోవడం చూస్తే వీరియొక్క పరిపాలన అర్థం అవుతుందని అన్నారు. కనీసం నాణ్యతలేని మద్యం తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కూడా కేంద్రప్రభుత్వం ప్రేవేటు పరం చేస్తే మీరు ఏమి చేస్తున్నారని అన్నారు. విశాఖ లో ఉన్న అన్ని ప్రభుత్వ ఈఫీసులు అన్నితాకట్టు పెట్టి పరిపాలన చేస్తున్నారని అన్నారు. విశాఖకు వచ్చిన అని ్కంపెనీలు వెనక్కివెల్లు చున్నాయి అదిమీకుతెలుసుకాదాని అన్నారు. ఉత్తరాంధ్రాప్రజలకు అన్ని గ్రహిస్తూన్నారని అన్నారు. బోగాపురం ఎయిర్ ఫోర్టుదగ్గర మీబినామీలు భూములు సంపాదించిన విషయం తెలియదా అని అన్నారు. మూడు రాజధానులు పై వస్తున్న అమరావతి రైతులను అడ్డుకొవడం మంచిది కాదని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఎన్ని ప్రోజెక్టులు తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడ బాస్కరరావు, సత్యనారాయణ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

# కుళ్ళిపోయిన పత్తికాయలు



పాచిపెంట, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి, మొక్కజొన్న రైతులు పూర్తిస్థాయిలో నష్టాలు చవిచూసిన రైతున్న లకి డిప్యూటీ సిఎం రాజన్నదొర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఏడాది పత్తి గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించిందని ఆశతో పంట పండించిన రైతులకు ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతులు దిగులు చెందుతున్నారు. పాచిపెంట మండలంలో వేలాది ఎకరాలు పండించిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలనలో వెల్లడైంది. పాచిపెంట, కొటికి పెంట, కేసలి, కర్రివలస, పద్మాపురం, కోనవలస, మాతుమూరు, పాంచాలి తదితర పంచాయతీ గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న పంటలు భారీ వర్షాలకు నీటి మునిగి నేలపాలు అయ్యాయి. పత్తి పొలాల్లో కాయలు కుల్లిపోయి నష్టం వాటిల్లింది. రైతులు పుడమి తల్లిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న రైతులకు ఏడాది అప్పులు మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను నమ్ముకుని ఉన్న వారంతా కుల్లి పోయిన కాయలను ఇంటికి తీసుకొచ్చి వలచి అం దులో పతిత తీసి ఎండబెడుతున్నారు. అదికారులు ప్రభుత్వం కనికరిస్తే కనీసం దరకైనా విక్రయించ వచ్చని ఆశతో ఉన్నారు. ఇంటిల్లపాది కష్టపడి పంట పండించినా చివరకు రైతులకు మదుపులు కూడా రాకపోవడంతో కంట కన్నీరుకు బదులు రక్తం కారుస్తున్నారు. అన్ని రంగాల్లో అంతమంది అభివృద్ధి చెందుతున్నప్పటికీ వ్యవసాయ రంగంలో రైతులు అభివృద్ధి చెందక పోవడం మన కళ్లెదుటే కనిపిస్తోంది. ఇటీవల 15 రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని కనీసం మదుములకు కూడా చేతిలో చిల్లి గవ్వ లేకపోవడం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నాడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి కర్రివలస వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరకు రైతులు వారి కష్టాలు వినిపించారు. రెక్కాడితే గాని డొక్కాడని మా బతుకులు నష్టపోయిన పంటలకు పరిహారం మంజూరు చేయించాలని రైతులు కోరారు. బాదిత రైతులకు మాటలకు ఆయన వెంటనే స్పందించి మార్క్‌ఫెడ్ జిల్లా అధికారులకు చరవాణిలో మాట్లాడారు. పంట నష్టపోయిన రైతులను మనం ఆదుకోవాలని, రంగు మారి మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు మీరంతా సిద్ధం కావాలని ఆదేశించారు. మాకు పై అధికారుల నుంచి ఎటువంటి సమాచారం లేదని మార్క్‌ఫెడ్ అదికారులు డిప్యూటీ సిఎంకు తెలియజేయగా తాను మీ కమిషనర్‌తో మాట్లాడుతానని ముందు మీరు చేయాల్సిన పంట నష్టాలను గుర్తించి నివేదిక అంద జేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పత్తి మొక్కజొన్న పంటలను తాను పరిశీలించానని, పంటలు దెబ్బతిన్నాయని వాటి నష్టాన్ని పరిశీలించమని సంబందిత వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేవానని, బుధవారం నుంచి వారంతా క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు. రైతుల పొలాల దగ్గర ఉంటే సంబందించిన అధికారు లు వచ్చి పంట నష్టాన్ని గుర్తిస్తారని, వారు తయారు చేసే ఇచ్చిన నివేదికను తాను జిల్లా కలెక్టర్ కలిసి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. మొక్కజొన్న గింజలు మొలకలు ఎత్తాయని, పత్తి కుళ్లిపోయిందని రైతులు వాటిని శుభ్రం చేసే పనిలో తలమునకలై కష్టాలు పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాను స్వయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చూశానని బాదితులను ప్రభుత్వం తప్పనిసరిగా ఆదుకుంటుందని ఆయన విలేకర్ల వద్ద స్పష్టం చేశారు. ఆయన వెంట ఎంపిడిఒ లక్ష్మీకాంత్, సర్పంచ్ ప్రతినిధి ఉమామహేశ్వరరావు, కొటికి పెంట సర్పంచ్ అప్పలనాయుడు, కర్రివలస గ్రామానికి చెందిన దండి కొండలరావు, అధికారులు, రాజకీయ ప్రముఖులు తదితరులు హాజరయ్యారు.

# రెండు రోజులు భారీ వర్షాలు

## అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ ఆదేశం -రెవెన్యూ డివిజన్లలో కంట్రోల్ రూములు ఏర్పాటు

విజయనగరం (ప్రభాతవార్త)



భారీ వర్షాల పట్ల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఎ.సూర్య కుమారి ఆదేశించారు. ఉత్తర తమిళనాడు ప్రాంతం వద్ద కేంద్రీ కృతమైన తుఫాన్ కారణంగా రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవ కాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వజయనగరంతో పాటు చీపురుపల్లి, బొబ్బిలి రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో వెంటనే కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆదేశించారు. విద్యుత్, పోలీసు, రెవెన్యూ, వ్యవసాయం, ఆర్ అండ్ బి, వైద్యారోగ్య శాఖ, అగ్నిమాపక, నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా, పౌర సరఫరాలు, ఆర్‌టిసి, వివిధ ప్రాజెక్టు ఇంజనీర్లు, మున్సిపాలిటీలు, ఎంపిడిఓలు, తమశీల్దార్లును అప్రమత్తం చేశారు. మండలాల్లో ఎంపిడిఓలు, తహాశీల్దార్లు తమ క్రింది స్థాయి యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. వర్షాలతో పాటు భారీ ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి అవసరమైన పక్షంలో సురక్షిత చోటికి తరలించాలన్నారు. చెరువులను పరిశీలించి గండి పడే అవకాశం ఉన్న చోట ముందే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. రిజ ర్వాయర్లు, నదులు, చెరువుల్లోని నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకొని తగిన చర్యలు తీసుకొనేం దుకు అనుగుణంగా సచివాలయ సిబ్బందికి పర్యవేక్షణ పెట్టాలని ఎంపిడిఓలను ఆదేశించారు. మత్స్య కారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఎలాంటి విపత్తు ఎదురైనా తగిన చర్యలు తీసుకొనేందుకు వీలుగా రక్షణ బృందాలను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఎల్ఐసీ ఏజెంట్ల వ్యవస్థను నిర్వీర్యం చేసే నిర్ణయాలను విరమించుకోవాలి



విజయనగరం (ప్రభాత వార్త)

ఎల్ఐసి ఏజెంట్ల వ్యవస్థను నిర్వీర్యం చేసే నిర్ణయాలను అమలు చేసే ఆలోచనను ఐఆర్‌డిఎ విరమించుకోవా లని ఎల్ఐసీ ఏజెంట్ల అసోసియేషన్ విజయనగరం ఎల్ఐసి బ్రాంచ్ అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ అన్నారు. ఏజెంట్ల హక్కుల పరిరక్షణకు ఆలిం డియా జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు నో బిఓసి పేరిట బుధవారం ఎల్ఐసీ విజయనగరం బ్రాంచ్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల కమిషన్ తగ్గించడం, ఇన్స్యూరెన్స్ పోర్టబిలిటీ వంటి నిబంధనలను అమలు చేసేందుకు ఐఆర్‌డిఎ చేస్తున్న ప్రయ త్నాలను విరమించుకోవాలని ఏజెంట్లు డిమాండ్ చేశారు. యూనియన్ విశాఖ డివిజన్ ఉపాధ్యక్షుడు బద్దుకొండ వెంకటరమణ మాట్లాడుతూ ఎల్ఐసీ ప్రీమియంపై జీఎస్టీ రద్దు చేయాలని, పాలసీలపై బోనస్ పెంచాలని, ఎల్ఐసీ ఏజెంట్లకు గ్రాట్యూటీ పెంచాలని డిమాండ్ చేశారు. ఐఆర్‌డిఎ ప్రతిపాది స్తున్న ఏజెంట్ పోర్టబిలిటీను, భీమా సుగమంను విరమించుకోవాలని కోరారు. ఏజెంట్లు సంఘం నాయకులు ఇల్లాపు కృష్ణ, సబ్బవరపు సూరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి హుండీల లెక్కింపు

విజయనగరం ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మ వారి సిరిమాను జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. అమ్మవారి పండగ చాటింపు వేసిన రోజు నుండి సిరిమాను జాతర వరకు పెద్ద సంఖ్యలో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అమ్మ వారికి మొక్కులను కానుకల రూపంలో భక్తులు చెల్లించారు. గత రెండేళ్లుగా కరోనా కారణంగా భక్తులు సంఖ్య తక్కువగా ఉంది. ప్రధానంగా సిరిమాను ఉత్స వాల సందర్భంలో సామాన్య భక్తులకు అనుమతులు పెద్ద సంఖ్యలో ఇచ్చే పరిస్థితులు లేవు. అయితే ఈ ఏడాది సిరిమనోత్స వానికి ఎటువంటి ఆటంకాలు లేకపోవడంతో సామాన్య భక్తులు పెద్ద సంఖ్యలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చి దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడులను బుధవారం ఆలయ అధికారులు హుండీలు తెరచి లెక్కింపు ప్రారంభించారు.

# రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ టీచర్ మృతి

కురుపాం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

జియ్యమ్మవలస మంలం బొమ్మిక గ్రామానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు చిలకల పల్లి సీతా రామస్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం బొమ్మిక నుంచి కురుపాం కారుపై వస్తున్నారు. మార్గమద్యంలో దాసరపేట మలుపు వద్ద కారు బోల్తాపడింది. దీంతో ఆయన తలకు తీవ్రమైన గాయమైంది. వెంటనే చినమేరంగి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యంలో మృతి చెందారు. సీనియర్ ఎపిటిఎఫ్ సంఘ నాయకులుగా ఉపాధ్యాయులకు ఎన్నో సేవలు మాజీ మంత్రి ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజుకు అతి సన్నిహితులలో ఒకరు సీతారామస్వామి మృతి ఉపాధ్యాయులకు తీరని లోటన్నారు. ఉపాధ్యాయ ఉద్యమాలకు ఊపిరి పోసి ఎపిటిఎఫ్ నేతగా ఉపాధ్యాయ రంగానికి తీరని లోటు అని ఎపిటిఎఫ్ కురుపాం మండల శాఖ అద్యక్షుడు అకుల జగదీశ్వరరావు, ప్రదాన కార్యదర్శి గుదారి వెంకటరమణ విచారం వ్యక్తం చేశారు. పదవీ విరమణ అనంతరం కూడా ఉపాధ్యాయులకు తన సేవలందించిన గొప్ప ఉద్యమ నేత సీతారామ స్వామిని ఉపాధ్యాయులు ఎన్నటికీ మరిచిపోలేరని సంతాపం వ్యక్తం చేశారు.

# ఆంద్ర చంపావతి నదిపై బ్రిడ్జి వేయాలి

మెంటాడ, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని జగన్నాథపురం పంచాయతీ ఆనుకుని ఉన్న చంపావతి నది గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆయా గ్రామాల ప్రజలు నిత్యావసరాలకు వెళ్ళలేని దుస్థితి ఏర్పడింది. ప్రజలు ఆసుపత్రికైనా స్కూల్‌కైనా కాలేజీకైనా ఎటువంటి కష్టసుఖాలకైన ఈ చంపావతి నది తీరం దాటి వెళ్లాలి అయితే మాజీ సర్పంచ్ పలికిల అచ్చునాయుడు ఎంపిపి జగన్నాథపురం పంచాయతీ ప్రజలు కష్టాలను వివరించారు. గత రెండు సంవత్సరాల క్రితం 1 గుడిసిదయ 2 జర్రి సింహచలం గర్భిణీలు అనారోగ్యంతో మృతి చెందారు. ఆ మృతదేహాలను గ్రామానికి తీసుకురావాలన్న ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొవల్సిన వస్తుంది. ఆ గ్రామ ప్రజలు ఆవేదన ముక్తకంఠంతో వెల్లడించారు. ఈ నది ప్రమాదక స్థాయిలో ప్రవహిస్తూ వస్తుననది ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది ఈ పంచాయతీకి ఆనుకుని ఉన్న గ్రామాలలో షాకిలస, పుల్లేటివలస, మూలపాడు, గజంగుడ్డువలస, తదితర గ్రామ ప్రజలు ఈ నది దాటి వెళ్ళాల్సి ఉంది. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ఈ పంచాయతీకి ఆనుకుని ఉన్న గ్రామాలలో షాకివలస పుల్లేటి వలస మూలపాడు, గజంగుడ్డువలస, తదితర గ్రామ ప్రజలు ఈ నది దాటి వెళ్ళాల్సి ఉంది. ఎంపిపి రెడ్డి సన్యాసి నాయకులకు తెలియజేశారు. తొందరలోనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతోందని చింత పడొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంకపల్లి ప్రసాద్, గ్రామ పెద్దలు ఉనానరు. ఈ గ్రామ ప్రజలందరూ ఈ ఒక్క సాయం చేసినట్లయితే అధికారులకు నాయకులకు రుణపడి ఉంటామని తమ కష్టాల నుంచి గటెక్కించే వారు కాగలరని గ్రామస్తులందరూ కోరుతున్నారు.

# రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యునిగా మలిచర్ల దుర్గారావు

విజయనగరం (ప్రభాతవార్త)



నగరానికి చెందిన మలిచర్ల దుర్గారావు (రజక) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యునిగా నియమింపబడ్డారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవిలో నియమించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడుకు, విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జునకు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజుకు, పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కిమిడి కళా వెంకటరావుకు, విజయనగరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి అదితి గజపతిరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు పదవి వచ్చినందుకు సహచరులు వారంశెట్టి నాగేశ్వరరావు, రెడ్డి దుర్గా ప్రసాద్, కర్రి సూర్యనారయాణ, కందివలస రాజారావు, వెలుదూరి శ్రీను, చందక రామ సూర్యనారాయణలు అభినందనలు తెలిపారు.

# ఆంధ్రుల ఏకైక రాజధాని అమరావతే

## భూముల తాకట్టు తప్ప.. అభివృద్ధి శూన్యం -గుంతలు పూడ్చలేని పాలకులు మూడు రాజధానులు కడతారా? -దోపిడీలను కప్పిపుచ్చుకునేందుకే రాజధానుల అంశం తెరపైకి తెచ్చారు : టీడీపీ



విజయనగరం (ప్రభాతవార్త)

వైసీపీ మూడేళ్ల పాలనలో మూడు రాజధానుల పల్లవి ఎత్తుకోవడం తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని, విశాఖలో భూదందా దోపిడీని కప్పిపుచ్చుకోవడానికై రాజధానుల పేరుతో దొంగనాటకానికి తెరలేపాని టీడీపీ ఉమ్మడి జిల్లా నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు తీవ్రంగా ధ్వజమెత్తారు. బుధవారం టీడీపీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయనగరం జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, అరకు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు, మాజీ మంత్రి కోండ్రు మురళిలు మాట్లాడుతూ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఉత్తరాంధ్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, అమర్‌నాథ్, రాష్ట్ర మంత్రి కొట్టు సత్యనారాయణ ఇతర మంత్రులు అమరావతి రైతుల పాదయాత్ర, మూడు రాజధానుల అంశంపై ఇటీవల చేస్తున్న ప్రకటనలను తీవ్రంగా ఖండించారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా మంత్రుల వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అసెంబ్లీలో అప్పటి ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమరావతి రాజధానికి అనుకూలంగా మాట్లాడి ఇప్పుడు మూడురాజధానుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో గుంతలు పూడ్చలేని ఈ ప్రభుత్వం మూడు రాజధానులు నిర్మిస్తుందంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఉత్తరాంధ్రలోని విలువైన భూములను తాకట్టుపెట్టి 25వేల కోట్లు అప్పు తెచ్చారని, మూడు రాజధానుల పేరు చెప్పి భూదందాకు తెరలేపారని, సుమారు 45వేల కోట్ల రూపాయల విలువైన భూములను వైసీపీ నేతలు దోచుకున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు ఆరోపించారు. విశాఖలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె భూములు కొన్న వ్యవహారంపై టీడీపీ నాయకులు మాట్లాడుతూ కూతురు పేరుమీద వందల ఎకరాలు కొన్నారని, బినామీల పేరుతో ఎన్ని వేల ఎకరాలు కొన్నారో అంటూ అనుమానం వ్యక్తం చేశారు. దసపల్లా భూముల వ్యవహారంపై గతంలో తీవ్ర ఆరోపణలు చేసిన వైసీపీ నేతలు ఇప్పుడు మాట మార్చారని, వారి తాపత్రయం, శ్రద్ధ అంతా భూములు దోచుకోవడంపైనేనని విమర్శించారు. కార్యనిర్వాహక రాజధాని ఎక్కడ వస్తుందో ఎంపీ విజయసాయిరెడ్డికి ముందే తెలుసునని, అందుకే విశాఖ పరిసర ప్రాంతంలో భూములు కొన్నారన్నారు. కూర.. కూరలో ముక్క ఒకటేనని, కూతురు కొంటే నా భూములు ఎందుకు అవుతాయని ఎంపీ విజయసాయిరెడ్డి అన్న మాటలు హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రాకి ఈ మూడున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిందేమిటని ప్రశ్నించారు. అభివృద్ధి వికేంద్రీకరణ-అధికార వికేంద్రీకరణా ఈ మూడేళ్లలో ఏం సాధించారన్నారు. రాజధాని అంశం కోర్టు పరిధిలో ఉందని, ఎవరిని మోసం చేద్దామని మంత్రులు మూడు రాజధానులు అంటూ కొత్త పల్లవి అందుకున్నారని ధ్వజమెత్తారు. కేంద్రం అనుమతి కావాలి, పార్లమెంట్ ఆమోదించాలి, రైతులకు లక్ష కోట్ల పైగా పరిహారం ఇవ్వాలి, సిఆర్‌డిఎ చట్ట ప్రకారం జరిగింది శాసనసభ సమావేశాల్లో ఎందుకు మూడు రాజధానుల బిల్లు ఈ ప్రభుత్వం పెట్టలేకపోయిందని ప్రశ్నించారు. ప్రజలను నమ్మించే మాటలు మాట్లాడవద్దని హితవుపలికారు. రాజధాని అంశంపై చర్చకు సిద్ధమన్నారు. సీనియర్ మంత్రులు ఉండి కూడా విశాఖలో జరుగుతున్న భూ దోపిడీని ఎందుకు ప్రశ్నించలేదన్నారు. ఉత్తరాంధ్ర సృజలశ్రవంతి ఏమైందని, రైల్వే జోన్ ఎక్కడుందని, మెట్రో రైల్ ఏదని, భోగాపురం ఎయిర్‌పోర్టు ఎందుకు ముందుకు సాగడం లేదని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉద్యమం వైపు మంత్రులు ఎందుకు చూడడం లేదని నిలదీశారు. రాజధాని ప్రాంత రైతులు ఎక్కడైనా పాదయాత్ర చేసుకోవచ్చని, పాదయాత్ర చేస్తున్న రైతులను ఉద్దేశించి రాష్ట్ర మంత్రులు ఇష్టారీతిన మాట్లాడడం తగదన్నారు. ఈ మంత్రులు, ఎమ్మెల్యేలే పెయిడ్ ఆర్టిస్టులంటూ విమర్శించారు. విశాఖలో కార్యానిర్వాహక రాజధాని వస్తే మిగిలిన ప్రాంతాల మాటేటన్నారు. ఉన్నత విద్య పూర్తి చేసిన నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరుకుతాయన్న నమ్మకం ఈ ప్రభుత్వం కల్పించలేకపోయిందన్నారు. ఇన్నాళ్లు నిద్రపోయి ఇప్పుడు కళ్లు తెరిచారని, అన్ని ప్రాంతాల అభివృద్ధి చేస్తే ఎవరూ అడ్డుకోరన్నారు. అమరావతిలో చిన్న, సన్నకారు రైతులు భూములు ఇస్తే ఒక కులానికి అంటగట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సలహాదారు సజ్జల చేస్తున్న దండయాత్రని తీవ్రంగా విమర్శించారు. నాన్‌పొలిటికల్ జేఏసీ అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ అడ్డగోలు వాదన చేస్తున్నారని, ఆ జేఏసీలో ఉన్నదంతా వైసీపీ నాయకులేనన్నారు. చీపురుపల్లిలో వెటర్నరి డిగ్రీ కళాశాల, పరిపాలన భవనం ఎందుకు పూర్తి చేయలేదన్నారు. తోటపల్లి కాలువ పూడికలు తీయలేక గడిగెడ్డ వరకు కాలువ పొడిగించలేకపోయిన మంత్రి చెబుతున్న కబుర్లు విడ్డూరంగా ఉన్నాయన్నారు. మంత్రులదంతా డైవర్షన్ రాజకీయమని విమర్శించారు. పరిపాలన చేతకాదు కానీ, పేర్లు మార్చడం వచ్చని విమర్శించారు. గిరిజన యూనివర్సిటీకి మూడేళ్లు గడుస్తున్నా స్థల సేకరణ చేయలేదని విమర్శించారు. ఆంధ్రుల ఏకైక రాజధాని అమరావతేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, కురుపాం ఇన్‌చార్జి తోయక రాజేశ్వరి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ, పార్టీ నాయకులు పతివాడ తమ్మినాయుడు, గొట్టాపు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కన్సిస్టెంట్ రిథం యాప్‌పై ఎంపిడిఒ ఆరా

వేపాడ, అక్టోబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని సచివాలయాల వారీగా కన్సిస్టెంట్ రిథం యాప్‌లో నమోదైన విద్యార్థుల వివరాలపై ఎంపిడిఒ కార్యాలయంలో సిఆర్పీలతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఒ పట్నాయక్ ఆరా తీశారు. ఈ మేరకు మండల విద్యాశాఖకు చెందిన సిఆర్పీలు రాంప్రసాద్, కోటి, వెంకటలక్ష్మి, సునంద ఎంపిడిఒతో మాట్లాడుతూ యాప్‌లో 54 మంది విద్యార్థులు నమోదు కాగా వారిలో 48 మంది విద్యార్థులు వివిధ పాఠశాలలో చేరడం జరిగిందన్నారు. మిగిలిన వారిలో ముగ్గురు విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోగా ముగ్గురు విద్యార్థులు అనారోగ్య సమస్యల వల్ల ఏపాఠశాలోనూ చేరలేనది ఎంపిడిఒకు వివరించారు.

# రోడ్ల అధ్వాన్న స్థితికి టిడిపియే కారణం



గజపతినగరం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో రోడ్ల అద్వాన్న స్థితికి తెలుగుదేశం పార్టీయే కారణమని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తమ ఐదేళ్ళ పాలనలో రోడ్లు మరమ్మ తులకు ఎటువంటి నిధులు కేటాయించకపోవడం వల్లే రోడ్లన్నీ అద్వాన్నంగా తయారయ్యాయన్నారు. తమ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి అద్వాన్నంగా ఉన్న రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకుంటుందన్నారు. అలాగే గొట్లాం -గజపతి నగరం జాతీయ రహదారిని సుందరంగా తయారు చేశామన్నారు. గతజపతినగరం -సాలూరు జాతీయ రహదారికి 150 కోట్లుతో పనులు జరుపుతున్నామనానరు. వర్షాలు కారణంగా రోడ్ల పాడవుతున్నాయని, దానిని రాజకీయ లబ్ధికోసం టిడిపి నాయకులు ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి నాయకులకు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఏ గ్రాంటు దేనికి ఉపయోగిస్తారో అన్న కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడటం హాస్యాసపదంగా ఉందనానరు. నియోజకవర్గలో 13 కోట్ల నిర్మాణాలకు 1286 కోట్లు మార్కెట్ కమిటీ నిధులు మంజూరు చేశామన్నారు. దెబ్బతిన్న 11 రోడ్ల మరమ్మతులకు 3.97 కోట్లు, అలాగే లోగిశ రహదారి మరమ్మతులకు 20 లక్షలు మంజూరు చేయించామన్నారు. టిడిపి నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. గజపతినగరం -పొరలి రహదారికి 40 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. విశాఖ పరిపాలన రాజదానికి ఉత్తరాంధ్ర టిడిపి నాయకులు అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గారతవుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాథరావు, సామంతుల పైడిరాజు పాల్గొన్నారు.

ఆట



## మన్కడింగ్ ఇకపై రనౌట్

# నిర్లక్ష్యంచూపిస్తే పెనాల్టీలు

## టి20 వరల్డ్‌కప్‌కు ఐసిసి రూల్స్

**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియాలో ఈనెల 16నుంచి టి20 ప్రపంచకప్ ప్రారంభం అవుతున్న తరుణంలో ఐసిసి అన్ని జట్లకూ హెచ్చరికలుజారీచేసింది. క్రికెట్‌ప్లేయింగ్ నిబంధనల్లో ఇటీవల మార్పులుజరిపినట్లు గుర్తుచేసింది. మ్యాచ్‌లు ఆడే సమయంలో జట్లు ఆ రూల్స్‌ను గుర్తుంచుకోవాలనిసూచించింది. భారత మహిళాక్రికెటర్ దీప్తిశర్మ చేసిన మన్కడింగ్ వివాదమే ఇందుకు కారణం. రూల్స్‌కు అనుగునంగానే ఇంగ్లండ్ బ్యాటర్‌ను దీప్తి మన్కడింగ్ చేసినా క్రికెటర్లు అసహనం వ్యక్తంచేసారు. దీప్తికి ఐసిసితోపాటు భారత క్రికెటర్లుకూడా అండగానిలిచారు. మన్కడింగ్‌లో బౌలర్ బంతిని విసరకముందే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని బ్యాటర్‌క్రీజును వదిలితే బ్యాటర్‌ను రనౌట్‌చేసేందుక బౌలర్‌కు అధికారం ఉంది. ఇదేమి రూల్స్ క్రీడాస్ఫూర్తికి విరుద్ధం కానేకాదని ఐసిసి స్పష్టంచేసింది. ఇప్పటివరకూ మన్కడింగ్‌గా పరిగణించిన ఈ ఔట్‌చేయడాన్ని ఇకపై రనౌట్‌గా పరిగణిస్తారు. బౌలింగ్‌టీమ్ కేటాయించిన సమయంలోపు నిర్ణీత ఓవర్లను పూర్తిచేయాలి. కానీ బౌలర్లతో చర్చలు, ఫీల్డింగ్ కూర్పుకోసం కెప్టెన్లు ఎక్కువసమయం తీసుకుంటున్నారు. దాంతో మ్యాచ్ టైమ్ వేస్ట్ అవుతోంది. ఈనేపథ్యంలో స్లో ఓవర్‌రేట్ తప్పిదాలకింద జరిమానాలు ఎక్కువయ్యాయి. కానీ జట్లు మారడంలేదు. దాంతోకొత్తరూల్ తెచ్చింది. మ్యాచ్‌ముగిసిన తర్వాత స్లోఓవర్‌రేట్ తప్పిదాన్ని గుర్తించి శిక్షవేసేవారు. ఇపుడు మ్యాచ్‌ని చివరి ఓవర్‌టైమ్‌కే టీమ్ స్లో ఓవర్‌రేట్ తప్పిదానికి పాల్పడినట్లు తేలితే 30 యార్డ్ సిర్కిల్ వెలుపల లాస్ట్ ఓవర్‌లో ఒక ఫీల్డర్‌ను తగ్గిస్తారు. ఇది ఫీల్డింగ్ టీమ్‌కి చివరిలో ఇబ్బంది అవుతుంది. మ్యాచ్ ఏసమయంలో అయినా ఏపరిస్థితుల్లో అయినా కొత్తగా క్రీజులోకి వచ్చే బ్యాటర్‌స్ట్రైక్ తీసుకోవాలి. ఫీల్డర్ క్యాచ్‌పట్టకముందే నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని బ్యాటర్ స్ట్రైక్ ఎండ్ బ్యాటర్‌ని పిచ్‌మధ్యలోక్రాస్‌చేసినా సరే కొత్తగా వచ్చే బ్యాటరే స్ట్రైక్‌తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఫీల్డర్ అసందర్భంగా కదిలితే జరిమానా వేస్తారు. బంతినివిసిరేందుకు రన్నప్‌తో వస్తే మైదానంలో ఏఫీల్డర్‌కూడా కదలకూడదు. అలా కదిలినట్లు తేలితే ఫీల్డింగ్ టీమ్‌కు ఐదు పరుగుల పెనాల్టీ విధించి ఆ పరుగులు బ్యాటింగ్ టీమ్ స్కోరుకు కలుపుతారు. బ్యాటర్ ఏవైపునైనా షాట్ ఆడేందుకు బంతిరాకముందే ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తే దానికి తగినట్లుగా ఫీల్డర్ కదలవచ్చు. స్పిన్నర్ బౌలింగ్‌లో బ్యాటర్ స్వీప్ ఆడేందుకు ఆఫ్‌స్టంప్‌లైన్‌పై వెళితే అప్పుడు ఫైన్‌లెగ్‌లోని ఫీల్డర్‌కదిలే వెసులుబాటు ఉంటుంది. అంతే తప్ప అసందర్భంగా కదిలితేమాత్రం పెనాల్టీతప్పదు.

# ఆస్ట్రేలియా టి20 వరల్డ్‌కప్‌కు ముగ్గురుపేసర్లు!

**ముంబయి:** టి20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇప్పటికే మేజర్ టోర్నీకి దూరం కాగా రిజర్వు బౌలర్ దీపక్ చాహర్‌సైతం పొట్టిఫార్మాట్‌లో జరగనున్న ప్రపంచకప్‌కు దూరం అయ్యాడు. భారత్ దక్షిణాఫ్రికా మధ్య వన్డేసిరీస్‌కు ముందు చాహర్ గాయపడ్డాడు. దీనితో ఆతడిస్థానంలో వన్డేసిరీస్‌కు వాషింగ్టన్ సుందర్‌ను ఎంపికచేసారు. చాహర్ గాయపడటంతో ఆతనిస్థానంలో శార్దూల్‌ఠాకూర్‌ను రిజర్వు ఆటగాడిగా ఎంపికచేసారు. బుమ్రాస్థానంలో మహ్మద్‌సిరాజ్, మహ్మద్ షమీల్లో ఒకరుచోటు దక్కించుకోవచ్చని భావిస్తుండగా ఠాకూర్‌తోపాటు వారిద్దరూ గురువారం ఆస్ట్రేలియా బయలుదేరి వెళుతున్నారు. బుమ్రా స్థానంలో షమీని ఎంపిక చేయడం దాదాపుగా ఖాయమైందనిభావించారు. కొవిడ్‌కారణంగా షమీ ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌కు దూరం కాగా దక్షిణాఫ్రికాతో వన్డేసిరీస్‌లో అద్భుత ప్రనదర్శనతో ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచిన హైదరాబాద్‌పేసర్ సిరాజ్ అనూహ్యంగా రేసులోకి వచ్చాడు. దీనితో వీరిద్దరిలో ఒకరిని టి20 ప్రపంచకప్‌కోసం ఎంపికచేయడం కష్టంగా మారింది. ఈనెల 23న పాకిస్థాన్‌తో పోటీపడటంద్వారా టీమిండియా తన టి20 ప్రపంచకప్ జర్నీని ప్రారంభిస్తోంది. అంతకుముందు వెస్ట్రన్ ఆస్ట్రేలియాతో మరోప్రాక్టీస్‌మ్యాచ్‌తోపాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో వామప్‌మ్యాచ్‌లు కూడా ఆడుతుంది.





# 11మందితో బౌలింగ్ చేయించిన జింబాబ్వే కెప్టెన్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌ముంగిట బుమ్రా గాయపడటంతో ఆతని స్థానంలో ఎవరిని ఆడించాలో భారత్ మల్లగుల్లాలుపడుతుంటే టి20 ప్రపంచకప్ కు ముందు జింబాబ్వే జట్టు 11 మంది ఆటగాళ్లతో బౌలింగ్‌చేయించి అందరినీ విస్తుపోయేలాచేసింది. మంగళవారం శ్రీలంకతోజరిగిన వార్మప్‌మ్యాచ్‌లో జింబాబ్వే కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లకు భిన్నంగా ప్రాక్టీస్ మ్యాచ్‌లు సాగుతాయి. వార్మప్ మ్యాచ్‌ల్లో అవసరమైతే బెంచ్‌మీదున్న ఆటగాళ్లుసైతం బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేయవచ్చు. ఈ వెసులుబాటును ఉపయోగించుకున్న ఇర్విన్ 11 మందితో బౌలింగ్‌చేయించాడు. శ్రీలంకతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో జింబాబ్వే కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్, వికెట్‌కీపర్ రెజిస్ చకబవ, టోనీ మున్యోగ, క్లైవ్ మదండే మాత్రమే బౌలింగ్‌చేయలేదు.

మరోవైపు శ్రీలంక జట్టుమాత్రం తమ అత్యుత్తమ ఆటగాళ్లను వార్మప్‌మ్యాచ్‌లో ఆడించింది. 11మందితో బౌలింగ్‌చేయించినా శ్రీలంక బ్యాట్స్‌మాన్‌ను కట్టడిచేయడానికి జింబాబ్వే కష్టపడింది. అంతర్జాతీయ టి20ల్లో అత్యధికమందితో బౌలింగ్‌చేయించిన రికార్డు పపువాన్యూగునియా పేరిట ఉంది. 2019లో బెర్ముడాతోజరిగిన మ్యాచ్‌లో ఆజట్టు 9 మందితో బౌలర్లను ఉపయోగించింది. మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లోజరిగిన ఈ వార్మప్‌మ్యాచ్‌లో శ్రీలంకజట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 188 పరుగులుచేసింది. ఆరుఫోర్లు, మూడు సిక్సులు బాదిన కుశాల్‌మెండిస్ 29 బంతుల్లోనే 54 పరుగులుచేయగా దసన్ షనక 16 నాటౌట్‌గా నిలిచింది. వనిందు హసరంగ 37 నాటౌట్‌గానిలిచాడు. జింబాబ్వేజట్టు గురువారం నమీబియాతోమరోప్రాక్టీస్‌మ్యాచ్ ఆడుతుంది. 17న ఐర్లాండ్‌తో తొలి క్వాలిఫయర్‌మ్యాచ్‌లో ఆఫ్రికన్‌జట్టు తలపడనుంది.

## వీసా సమస్యలతో ఇద్దరు పేసర్లు దూరం?



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాలోజరిగే టి20 ప్రపంచకప్‌కు టీమిండియాకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. గాయాలతో స్టార్‌పేసర్లు జస్ప్రీత్‌బుమ్రా, దీపక్‌చాహర్‌లు మెగా టోర్నీకి దూరం కాగా మహ్మద్‌షమీ రాణింపుపై సందేహాలున్నాయి. తాజాగా నెట్‌బౌలర్లుగా ఎంపికైన కశ్మీర్ డైనమైట్ ఉమ్రాన్ మాల్లిక్, కుల్దీప్‌సేన్‌కూడా జట్టుకు దూరం అయ్యారు. వీసా సమస్యలతో ఈ ఇద్దరు బౌలర్లు ఆస్ట్రేలియా విమానం మిస్సయ్యారు. అయితే వారు మళ్లీ వెళతారా లేదా అనేదానిపై స్పష్టతలేదు. ఇప్పటికే ముకేష్ చౌదరి, చేతన్ సకారియాలు నెట్‌బైలర్లుగా భారత జట్టుకు సేవలందిస్తున్నారు. దీపక్ చాహర్‌జట్టునుంచి వైదొలిగినట్లు బిసిసిఐ వెల్లడించింది. ఆతనిస్థానంలో స్పీడ్‌స్టర్ శార్దూల్‌ఠాకూర్‌ను ఎంపికచేసింది. శార్దూల్ త్వరలో విమానం ఎక్కుతాడు. ప్రస్తుతం పెర్త్‌లో ఉన్న జట్టును కలుస్తాడు. శార్దూల్‌తోపాటు వెటరన్‌సేస్‌బౌలర్ షమీకూడా ఆసీస్ వెళ్లడం ఖాయమే.

## ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ అదరహో.!



**పెర్త్:** ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌జట్లమధ్య జరిగిన రెండో టి20లో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ బౌండరీ లైన్‌వద్ద సూపర్‌మ్యాన్‌లా గాల్లోకి ఎగిరి తన జట్టుకు నాలుగు పరుగులు ఆదాచేసాడు. బెన్‌స్టోక్స్ విన్యాసం ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. సిక్సర్‌సేవ్‌చేయాలన్న స్టోక్స్ అంకితభావానికి నెటిజన్లు ఫిదాఅయ్యారు. వారెవా స్టోక్స్ అంటూ కితాబునిస్తున్నారు. స్టోక్స్‌పై ప్రశంసలతో సోషల్‌మీడియా హోరెత్తిపోతోంది. నేటితరం క్రికెటర్లలో అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా చెలామణి అవుతున్న బెన్‌స్టోక్స్ బ్యాటింగ్, బౌలింగ్‌లోనే కాకుండా పీల్డింగ్‌లోనూ తానే బెస్ట్ అని మరోసారి నిరూపించుకున్నాడు. ఈరోజు ఆసీస్‌తోజరిగిన మ్యాచ్‌లో బ్యాట్‌తోమెప్పించలేకపోయిన స్టోక్స్ 11 బంతుల్లో ఏడు పరుగులు, బౌలింగ్‌లో పది పరుగులకు 1 వికెట్ తీసి అదరగొట్టాడు. స్టోక్స్ ఫీల్డ్‌లో పాదరసంలా కదిలాడు. తానుచేసినపరుగులకంటే ఎక్కువగా సేవ్‌చేసాడు. శామ్‌కరన్‌వేసిన ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో మిచెల్‌మార్ష్‌భారీ షాట్ ఆడాడు. ఆ షాట్ తప్పక బౌండరీ ఆవల పడుతుందని బౌలర్‌తోపాటు అంతా ఫిక్స్ అయ్యారు. క్రీజులో ఉన్న బ్యాటర్లుసైతం ఇలాగే అనుకుని పరుగులుతీసారు. ఈలోపు బౌండరీలైన్‌వద్ద స్టోక్స్ పక్షిలా గాల్లోకి ఎగిరి రోప్‌బయటపడాల్సిన బంతిని లోపలికి నెట్టేసాడు. కళ్లుచెదిరే ఈ విన్యాసంచూసి గ్రౌండ్‌లోని వారంతా నోరెళ్లబెట్టారు.

## రక్తంచిందిన ఫుట్‌బాల్‌మ్యాచ్



**లండన్:** ఫుట్‌బాల్‌మ్యాచ్‌లో ఒక గోల్ ఆటగాడికి రక్తం కారేపరిస్థితి తీవ్రఉత్కంఠకు దారితీసింది. వార్సాలో జరుగుతున్న చాంపియన్‌లీగ్‌లో గ్రూప్ ఎఫ్‌లో రియల్‌మాడ్రిడ్, షాక్తర్ దొనేత్సక్‌లమధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. షాక్తర్‌జట్టు 1:0తో ఆధిక్యంలోనిలిచింది. మరో ఐదునిమిషాలు అదనపు టైమ్ ఇవ్వడంతో రియల్‌మాడ్రిడ్‌గోల్‌కొట్టడానికి ట్రైచేసింది. ఈక్రమంలో 95వ నిమిషంలో రియల్‌మాడ్రిడ్ డిఫెండర్ ఆంటోనియో రూడిగర్ హెడర్‌గోల్‌చేసాడు. అక్కడే ఊహించనిపరిణామం జరిగింది. బంతిని తలతో బలంగా కొట్టేక్రమంలో రూడిగర్ పైకి ఎగరగా అదేసమయంలో షాక్తర్ గోల్‌కీపర్ అనటోలీ ట్రూబిన్ అడ్డుకునే ప్రయత్నంచేసాడు. ఈ ప్రయత్నంలో ట్రూబిన్ తలబాగం రూడిగర్ నుదుటన గట్టిగా గుద్దుకుంది. అయితే అప్పటికే బంతి గోల్‌పోస్ట్‌లోకి వెళ్లిపోవడంతో రియల్‌మాడ్రిడ్ షాక్తర్ దొనేత్సక్‌మ్యాచ్‌డ్రాగాముగిసింది. క్వార్టర్స్‌కుచేరామన్న సంతోషంతో రియల్‌మాడ్రిడ్‌సంబరాల్లో ఉంటే జట్టు ఆటగాడు రూడిగర్ మాత్రం తలపగిలి రక్తం కళ్లచూసాడు. అలాగే ట్రూబిన్ తలకి కూడా బలంగానే తగిలింది. దీనితోగ్రౌండ్‌లోనే ఇద్దరూ కాసేపు పడుకున్నారు. తర్వాత రూడిగర్, ట్రూబిన్‌లను ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సచేసారు. ట్రూబిన్ తలచుట్టూ బ్యాండేజి వేసుకోగా రూడిగర్‌మొహానికి 20 కుట్లు పడే ప్రమాదం లేకపోలేదని వైద్యులుతెలిపారు.

# వాణిజ్యం

# డిసెంబర్‌లోనే ఐఫోన్ 5జి సాఫ్ట్‌వేర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** దేశీయ 5జి సేవలు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలనే ఒత్తిడి ఎక్కువైంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని గ్లోబల్ దిగ్గజం ఆపిల్ డిసెంబర్ నాటికి వినియోగదారులకు కావాల్సిన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను అందించనున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇటీవల విడుదలైన ఐఫోన్ 14తో పాటు ఇప్పటికే ఉన్న అన్ని 5జి ఆపిల్ స్మార్ట్‌ఫోన్‌లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అందించనున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రసుత్తం జరుగుతున్న 5జి సేవల నాణ్యత, పనితీరు ప్రయోగాలు పూర్తవగానే అప్‌డేట్ చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే బుధవారం ప్రభుత్వం టెలికం కంపెనీలతో పాటు మొబైల్ తయారీ కంపెనీలతో సమావేశం నిర్వహించింది. ఈసమావేశంలో 5జి సేవల కోసం అవసరమైన అప్‌డేట్‌లను వీలైనంత త్వరగా విడుదల చేయాలని



మొబైల్ తయారీ కంపెనీలను ప్రభుత్వం కోరింది. ఇప్పటి వరకు ఆపిల్‌కు చెందిన ఐఫోన్ 12, ఐఫోన్ 13, ఐఫోన్ 14 సిరీస్‌లు, ఐఫోన్ ఎస్‌ఇ ఫోన్‌లు 5జి సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఆపిల్ కంపెనీ ఈ ఫోన్‌లను ఎయిర్‌టెల్, జియో 5జి నెట్‌వర్క్ ద్వారా పరీక్షిస్తోంది. టెలికం కంపెనీలు 5జి సేవలను అధికారికంగా ప్రకటించినప్పటికీ, స్మార్ట్‌ఫోన్ తయారీదారులు దేశీయంగా అందుబాటులో ఉన్నటువంటి స్పెక్ట్రమ్ బ్యాండ్‌లలోని తమ పరికరాలు ఎలా పనిచేస్తున్నాయో పరీక్షించాల్సి ఉంటుంది. వినియోగదారులకు అందించే 5జి నెట్‌వర్క్ సేవల్లో ఎలాంటి అంతరాయాలు ఉండవని నిర్ధారించుకోవడానికి సాఫ్ట్‌వేర్‌లలో బగ్‌లను తనిఖీ చేయాల్సి ఉంటుంది. అనంతరం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లో పరిష్కారాలను అందించాలి.

# తగ్గిన ఫేస్‌బుక్ ఫాలోయర్లు

**వాషింగ్టన్, అక్టోబరు 12:** ప్రముఖ సామాజిక మాధ్యమం ఫేస్‌బుక్‌లో ఏం జరుగుతోందో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఎన్నడూ లేని విధంగా పలువురు యూజర్లు లక్షలాది మంది ఫాలోయర్లను కోల్పోతున్నారు. సాక్షాత్తు ఫేస్‌బుక్ సిఇఒ ఏకంగా 1.19 కోట్ల ఫాలోయర్లను కోల్పోయారు. ప్రస్తుతం ఆయన ఫాలోయర్ల సంఖ్య 10 వేల కంటే దిగువకు పడిపోయింది.

ప్రముఖ బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ కూడా ఇదే అంశంపై ఆశ్యర్యాన్ని వ్యక్తం చేసింది. ఫేక్‌బుక్ సృష్టించిన సునామీలో తనకు చెందిన దాదాపు 9 లక్షల మంది ఫాలోయర్లు కనుమరుగయ్యారని ఆమె అన్నారు. ఒడ్డున



కేవలం 9వేల మంది ఫాలోయర్లు మాత్రమే మిగిలి పోయారని వ్యాఖ్యానించారు. తనకు ఫేస్‌బుక్ కామోడీ అంటే ఇష్టమని అన్నారు. మరోవైపు ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా అధికార ప్రతినిధి దీనిపై స్పందిస్తూ, తమ ఫేస్‌బుక్ ప్రొఫైల్స్‌లో ఫాలోయర్లకు సంబంధించి కొందరు అస్థిరమైన కౌంట్‌ను చవిచూస్తున్నారని చెప్పారు. తాము ఈ సమస్యపై పని చేస్తున్నామని, త్వరలోనే పరిస్థితి సాధారణ స్థితికి వస్తుందని తెలిపారు. జరుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామని అన్నారు.

# ఇంటెల్‌లో ఉద్యోగాల కోత



**ముంబై, అక్టోబరు 12:** ప్రముఖ సెమీ కండక్టర్ తయారీ సంస్థ ఇంటెల్ ఊహించని నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా పర్సనల్ కంప్యూటర్ మార్కెట్ డిమాండ్ తగ్గడంతో ఆ సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది. బ్లూం బెర్గ్ విడుదల చేసిన జులై రిపోర్ట్‌లో ఇంటెల్ మొత్తం ఉద్యోగులు 1,13,700 మంది పనిచేస్తున్నారు. అయితే తాజాగా పిసి మార్కెట్లో నెలకొన్న ఒడుదుడుకుల కారణంగా ఇంటెల్ 20శాతం మంది ఉద్యోగుల్ని తొలగించనున్నట్లు, వారిలో సేల్స్, మార్కెటింగ్ బృంద సభ్యులున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఉద్యోగుల తొలగింపుపై ఇంటెల్ నుంచి ఎలాంటి ప్రకటన రాకున్నా, జులై నెలలో ఆ సంస్థ ప్రకటించిన సేల్స్ గణాంకాలే కారణమని మార్కెట్‌నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ దశాబ్ద కాలంలో ఎన్నడూలేని విధంగా ప్రపంచ దేశాల ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్న ద్రవ్యోల్బణం, దీనికితోడు కొనుగోలు సామర్థ్యం తగ్గిపోవడం, స్కూల్స్ ఓపెన్ కావడం, ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోం నుంచి కార్యాలయాల నుంచి విధులు నిర్వహించడం వంటి ఇతర కారణాల వల్ల పిసిల వినియోగం తగ్గిపోయింది.

# టెలికం రంగంలోకి అదానీ..

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** భారత కుబేరుడు గౌతమ్ అదానీ మరో రంగంలోకి అడుగు పెడుతున్నారు. దేశంలో పూర్తి స్థాయి టెలికం సర్వీసులు అందించేందుకు అదానీ గ్రూప్ లైసెన్స్ పొందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారంతో జియో, ఎయిర్‌టెల్ కంపెనీల్లో వణుకు పుట్టిస్తోంది. గౌతమ్ అదానీ గ్రూప్ ఇటీవల నిర్వహించిన 5జి స్పెక్ట్రమ్ వేలంలో పాల్గొంది. అదానీ డేటా నెట్‌వర్క్‌లకు యుఎల్ మంజూరు అయిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ సోమవారమే అనుమతి లభించినట్లు వెల్లడించాయి. అయితే జియో, ఎయిర్‌టెల్‌లకు పోటీగా తమ టెలికం నెట్‌వర్క్‌ను పరిచయం చేసే విషయంపై అదానీ గ్రూప్ ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటన చేయకపోవడం విశేషం. తాము రిటైల్ టెలికం సేవలను అందించాలని భావించడం లేదని, తమ ప్రైవేట్ 5జి నెట్‌వర్క్‌ను సెటప్ చేయడానికి స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసినట్లు ఇది వరకు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, ముంబై వంటి ఆరు సర్కిళ్లలో మాత్రమే అదానీ డేటా నెట్‌వర్క్స్, భారత టెలికమ్యూనికేషన్స్ శాఖ నుంచి లైసెన్స్‌ను పొందిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. దాని వల్ల అదానీ కంపెనీ తన నెట్‌వర్క్‌లో సుదూర కాల్స్ చేయడంతో పాటు, ఇంటర్నెట్ సేవలను కూడా అందించడానికి అర్హత పొందింది. అదానీ డేటా నెట్‌వర్క్‌లు యుఎల్ లైసెన్స్ పొందినట్లు టెలికం అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవలి 5జి స్పెక్ట్రమ్ వేలంలో ఎడిఎన్‌ఎల్ 20 యేళ్లకు గాను 400 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను రూ.212 కోట్లకు కొనుగోలు చేసింది. వీటిని కమర్షియల్ యాక్టివిటీస్ కోసం వాడుకుంటామని కంపెనీ అంటోంది. ఇదే సమయంలో రిలయన్స్ జియో 22 సర్కిల్‌ల కోసం 700 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసింది. ఎయిర్‌టెల్ 900 ఎంహెచ్‌జెడ్, 1800 ఎంహెచ్‌జెడ్, 2100 ఎంహెచ్‌జెడ్, 3300



ఎంహెచ్‌జెడ్, 26 జిహెచ్‌జెడ్ ఫ్రీక్వెన్సీలలో వేలంలో 19867.8 ఎంహెచ్‌జెడ్ స్పెక్ట్రమ్‌ను రూ.88,078 కోట్లకు కొనుగోలు చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై అక్టోబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మాంద్యం అంచనాలు బలపడుతున్న నేపథ్యంలో చమురుకు గిరాకీ తగ్గవచ్చన్న అంచనాలతో బ్రెంట్ బ్యారెల్ క్రూడాయిల్ ధర 94డాలర్లకు దిగివచ్చింది. సెన్సెక్స్ ఉదయం 57,312.49 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 478.59 పాయింట్లు లాభపడి 57,625.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 140.05 పాయింట్లు పెరిగి 17,123.60 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఏసియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డి ఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు పుంజుకున్నాయి. అపోలో మైక్రో సిస్టమ్స్ షేరు ధర ఇంట్రాడేలో 15శాతానికిపైగా పెరిగి 202.95 రూపాయల వద్ద యేడాది గరిష్టానికి చేరింది. భవిష్యత్తులో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలోనే ఈ స్టాక్ పుంజుకుంది. చివరకు 12.96శాతం పెరిగి రూ.200 వద్ద ముగిసింది. ఐడిఎఫ్‌సి లిమిటెడ్, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు షేర్లు ఇంట్రాడేలో ఐదుశాతానికి పైగాపుంజుకుంది. ఐడిఎఫ్‌సి రూ.76.35 వద్ద యేడాది గరిష్టానికి చేరింది. గత మూడు నెలల్లో ఈ స్టాక్ 45 శాతం పెరిగింది. మరోవైపు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు కూడా రూ.55.45 వద్ద యేడాది గరిష్టానికి చేరాయి.



# చైనా నుంచి తయారీ తరలింపుపై ఐఎంఎఫ్ హెచ్చరిక

**చైనా, అక్టోబరు 12:** చైనా నుంచి తయారీని ఇతర దేశాలకు కంపెనీలు తరలిస్తుండడాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) తప్పుబట్టింది. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో చైనా ముఖ్యమైన దేశమని గుర్తు చేసింది. ఇందుకు ఎన్నో సానుకూల కారణాలున్నట్లు తెలిపింది. చైనా సామర్థ్యం, ఉత్పాదకతను తగ్గించే ప్రయత్నాలు ఏవైనా, మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఐఎంఎఫ్‌లో ఆసియా, పసిఫిక్ విభాగం డైరెక్టర్‌గా ఉన్న కృష్ణ శ్రీనివాసన్ పేర్కొన్నారు. చైనాలోని తమ తయారీ వసతులను అమెరికా, యూరప్ దేశాలు ఇతర దేశాలకు తరలిస్తుండడంపై ఎదురైన ప్రశ్నకు శ్రీనివాసన్ ఇలా స్పందించారు. వృద్ధికి వాణిజ్యం అన్నది పెద్ద చోదకం కావచ్చు. కానీ కొంతమంది ప్రజలు వెనకబడి ఉన్నారు. కనుక ప్రజలకు సంబంధించి విధానాల్లో ప్రతి ఒక్కరికీ విజయం అందేలా చేయడం ఎలా? అని ఆలోచించాలి అని సూచించారు. చైనా అనుసరిస్తున్న జీరో కొవిడ్-19 విధానం ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించిందని శ్రీనివాసన్ చెప్పారు. ఈ విధానం నుంచి సురక్షితంగా బయటపడే మార్గాన్ని చైనా గుర్తించాల్సి



ఉంటుందన్నారు. అప్పుడే చైనా ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగాన్ని సంతరించుకుంటుందన్నారు. కరోనా వచ్చిన తర్వాత 2020 నుంచి చైనాలో కఠిన లాక్‌డౌన్‌లు అమలు చేస్తుండడం విదితమే.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 124 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 146 |
| విత్ స్కిన్ | (with skin) | 212 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 241 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.